

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 145 | శనివారం 24-05-2025 | పేజీలు : 12 | వెల - 3


## కరోనా అలెర్ట్



**జీజీహెచ్‌లో ఐసోలేషన్ వార్డు సిద్ధం**

**వైద్య సిబ్బంది కేటాయింపు**

**అందుబాటులోకి రాని ఆక్సిజన్ ప్లాంట్లు**

**ఇప్పటికైనా వినియోగంలోకి తెస్తే మేలు**

దేశవ్యాప్తంగా కరోనా కొత్త వేరియంట్ వ్యాప్తి చెందుతున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం అప్రమత్తమైంది. కొవిడ్ కేసులు పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్న రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు వైద్యారోగ్య శాఖ రంగంలోకి దిగింది. ఇందులో భాగంగానే జీజీహెచ్‌లో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఐసోలేషన్ వార్డులో బెడ్లను సిద్ధం చేశారు. గతంలో కొవిడ్ వ్యాప్తి చెందిన సమయంలో జీజీహెచ్‌లో చేసిన ఏర్పాట్లు ఎంతో ఉపయోగపడ్డాయి. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో జీజీహెచ్ అధికారులు మెరుగైన వైద్యసేవలు అందించేందుకు ఐసోలేషన్ వార్డులు ఏర్పాటు చేయడంతో పాటు సిబ్బందిని కేటాయిస్తున్నారు. తాజాగా కరోనా వ్యాప్తికి సంబంధించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల హెచ్చరికల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.




# 28 మంది శాస్త్రవేత్తలకు షాక్

ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా పదోన్నతులు పొందిన 28 మంది శాస్త్రవేత్తలకు ప్రభుత్వం షాక్ ఇచ్చింది. వారి పదోన్నతులు రద్దు చేయడంతోపాటు, తద్వారా పొందిన లబ్ధిని రికవరీ చేయాలని నిర?యించింది. గత ప్రభుత్వంలో సీనియారిటీని ముందుకు జరిపి, బోగస్ సర్టిఫికెట్లు పెట్టి, రాజకీయ, అధికార పలుకుబడిని ఉపయోగించి 2021-22 మధ్య 34మంది శాస్త్రవేత్తలు/ఆచార్యులు పదోన్నతులు పొందారు. దీనిపై పెద్ద ఎత్తున

**అక్రమ పదోన్నతులపై సర్కార్ కొరడా..**

**రంగా వర్సిటీలో 28మంది పదోన్నతులు రద్దు**

**యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయని నిర్ధారణ**

**గత పాలకుల సహకారంతో ఇష్టారాజ్యంగా పదోన్నతులు**



## ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం... ఆరుగురి దుర్మరణం

**కొమరోలు మండలం తాటిచెర్లమోటు వద్ద ఘోర రోడ్డు ప్రమాదం**

**వేగంగా వచ్చిన లారీ కారును ఢీకొనడంతో ఆరుగురు అక్కడికక్కడే మృతి**

**ప్రమాదంలో మరో ఇద్దరికి గాయాలు, ఒకరి పరిస్థితి ఆందోళనకరం**

**మృతులంతా బాపట్ల జిల్లా స్టువర్టుపురం వాసులుగా గుర్తింపు**

**మహానంది దర్శనం ముగించుకుని తిరిగి వస్తుండగా ఈ దుర్ఘటన**

## కేసీఆర్ దేవుడైతే.. దెయ్యం ఎవరు?



**బీఆర్ఎస్‌లో కోవర్టులెవరు.. కుట్రదారులెవరు?**

**కవితకు ప్రశ్నలు సంధించిన ఆది శ్రీనివాస్**



# బదిలీల జాతర


ఉమ్మడి క ృష్ణా జిల్లాలో 2,680 పాఠశాలల్లో 12,250 మంది టీచర్లు ఉన్నారు. వీరిలో ఐదేళ్లు పూర్తిచేసుకున్న ప్రధానోపాధ్యాయులు, ఎనిమిదేళ్లు పూర్తి చేసుకున్న సెకండరీ గ్రేడ్ టీచర్లు దరఖాస్తు చేసుకోవాలి. దీనిని అనుసరించి 4,315 మంది టీచర్లు బదిలీకి దరఖాస్తు చేసుకుంటున్నారు. 22 జీవో ప్రకారం, బదిలీ నియంత్రణ చట్టం-2025ను అనుసరించి ప్రభుత్వ, జిల్లా పరిషత, మండల పరిషత, మున్సిపల్, కార్పొరేషన్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీల కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. బాలికల ఉన్నత పాఠశాలల్లో 50 ఏళ్ల కంటే తక్కువ వయసున్న పురుష హెడ్‌మాస్టర్లు తప్పనిసరిగా బదిలీ అవుతున్నారు. ఒకే పాఠశాలలో రెండేళ్ల పాటు సర్వీసు పూర్తిచేసిన గ్రేడ్-2 హెడ్ మాస్టర్లు కూడా బదిలీ అవుతారు. ఇలా గ్రేడ్-2 ఉపాధ్యాయులు 142 మంది దరఖాస్తు చేసుకోగా, వారిలో బదిలీకి 40 మంది, రిక్వెస్టు బదిలీకి 102 మంది దరఖాస్తు చేసుకున్నారు. కాగా రెండేళ్లలోపు పదవీ విరమణ చేస్తున్న గ్రేడ్-2 ఉపాధ్యాయులకు సొంత అభ్యర్థనపై బదిలీ ఉండదు. బాలికలపై దుర్వినియోగం కేసుల్లో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఉపాధ్యాయులకు బాలికల ఉన్నత పాఠశాలలో పోస్టింగ్ ఇవ్వరు. వేరే ప్రాంతానికి బదిలీ చేస్తారు. వెబ్ కౌన్సెలింగ్ ద్వారా ఈ బదిలీ జరగనుంది.

**జిల్లాలో ఉపాధ్యాయుల బదిలీల హడావిడి**

**స్కూల్ అసిస్టెంట్ల దరఖాస్తుకు నేడే తుది గడువు**

**సాంకేతిక ఇబ్బందులతో సతమతం**

**స్కూల్ ఆప్షన్లకు ఇంకా ఖరారు కాని తేదీ**



## ఢిల్లీ పర్యటనపై చంద్రబాబు బ్రీఫింగ్..

**ఢిల్లీలో కేంద్రమంత్రులతో ఏపీ సీఎం చంద్రబాబు సమావేశాలు**

**మీడియాకు వివరాలు తెలిపిన చంద్రబాబు**

**ఏపీ సమగ్రాభివృద్ధిపై కేంద్రమంత్రులతో చర్చించినట్లు వెల్లడి**

## ఆస్ట్రేలియాలో వరద బీభత్సం... నలుగురి మృతి... జలదిగ్బంధంలో 50 వేల మంది



**ఆస్ట్రేలియా ఆగ్నేయ ప్రాంతంలో కుండపోత వర్షాలు, వరద ఉధృతి**

**వరదల్లో చిక్కుకున్న కారులో మరో మృతదేహం, మొత్తం నలుగురి మృతి**


**సుమారు 50,000 మంది బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోయిన వైనం**

**సిడ్నీలో రైళ్లు, విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం**

**ప్రధాని అల్బనీస్ పర్యటన తాత్కాలికంగా వాయిదా**

**వాతావరణ మార్పులే కారణమని నిపుణుల ఆందోళన**

## మూడేళ్ల చిన్నారిని చిదిమేశాడు..




**పెళ్లికి వచ్చిన పాపపై యువకుడి అత్యాచారం**

**ఆపై దారుణంగా కొట్టి హత్య..**

**ముళ్లపొదల్లో మృతదేహం**

**వైఎస్సార్ కడప జిల్లాలో దారుణం..**



## కడపలో కరోనా కలకలం.. రెండు కేసులు నమోదు!

ఏపీలో కరోనా కేసులు పెరుగుతున్నాయి. తాజాగా కడపలో రెండు కరోనా కేసులు నమోదు కావడం కలకలం రేపుతోంది. రిమ్స్ ఆస్పత్రిలో రెండు పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

# 28 మంది శాస్త్రవేత్తలకు షాక్

ఫిర్యాదులు రావడంతో ఈ వ్యవహారంపై వర్సిటీ నివేదిక సమర్పించింది. ఈ నివేదిక మేరకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 28మంది పదోన్నతులను రద్దు చేసి, దీనిపై విజిలెన్స్ విచారణ జరపాలని ఆదేశించింది. దీంతో రీసెర్చ్ అసోసియేట్(ఆర్ఏ)లో సర్వీస్ వ్యవధిని తగ్గించడం ద్వారా పదోన్నతులతో అదనంగా పొందిన వేతన సొమ్ము రికవరీకి వర్సిటీ ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. సాధారణంగా విశ్వవిద్యాలయాల్లో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరిన 12ఏళ్ల తర్వాత అసోసియేట్ ప్రొఫెసర్‌గా పదోన్నతి ఇస్తారు. కానీ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా చేరడానికి ముందు.. అడ్‌హాక్ ప్రాజెక్ట్‌లో చేసిన కాంట్రాక్ట్, టెంపరరీ సర్వీస్ కాలాన్ని కలిపి 34మందికి పదోన్నతి ఇవ్వడం వల్ల వీరి కంటే ముందు చేరినవారు జూనియర్లుగా మారారు.

**వైసీపీ పెద్దల అండతో అక్రమాలు** వర్సిటీలో కొంతమంది శాస్త్రవేత్తలు పదోన్నతి కోసం పూర్వపు కాంట్రాక్ట్, టెంపరరీ సేవలను పరిగణలోకి తీసుకోవాలని అభ్యర్థనలు సమర్పిస్తుంటారు. కానీ ఇవి యూజీసీ నిబంధనలకు విరుద్ధమైనందున వర్సిటీ అధికారులు తిరస్కరిస్తుంటారు. గత వైసీపీ పాలనలో 34 మంది శాస్త్రవేత్తలు సంబంధిత అధికారులను ప్రభావితం చేసి పదోన్నతులు పొందారు. దీనిపై ప్రభుత్వానికి ఫిర్యాదు చేయకుండా అప్పటి వర్సిటీ పెద్దలు, కీలక అధికారులు బెదిరింపులకు పాల్పడ్డారు. ఫిర్యాదు చేసిన వారిని మారుమూల ప్రాంతాలకు పంపారు. ఈ చట్ట విరుద్ధమైన పదోన్నతుల ప్రభావం వర్సిటీ పరిధిలోని దాదాపు 500మంది శాస్త్రవేత్తల సీనియారిటీపై పడింది. రాష్ట్రంలో ప్రభుత్వం మారిన తర్వాత గతంలో ఇచ్చిన పదోన్నతుల ఉత్తర్వులను సమీక్షించాలని కొందరు శాస్త్రవేత్తలు వర్సిటీకి వినతిపత్రం అందజేశారు. దీంతో యూజీసీ నిబంధనలకు అనుగుణంగా పదోన్నతులు ఉన్నాయా.. లేవా? అనే అంశంపై సమీక్ష కోసం వర్సిటీ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ 2021–23 మధ్య ఇచ్చిన అన్ని పదోన్నతులపై సమీక్షించి, వర్సిటీకి నివేదిక సమర్పించింది. ఈ నివేదికను పరిశీలించిన ప్రభుత్వం.. యూజీసీ సవరించిన పే స్కేల్స్‌లో శాస్త్రవేత్తలు, ఆచార్యులకు రీసెర్చ్ అసోసియేట్(ఆర్ఏ)లో పరిగణలోకి తీసుకున్న గత సర్వీసను, కెరీర్ అడ్వాన్స్‌మెంట్ స్కీం (సీఏఎస్) ద్వారా పదోన్నతుల్లోని వ్యత్యాసాలను ప్రస్తావిస్తూ, 28మంది శాస్త్రవేత్తలకు చట్టవిరుద్ధంగా ఇచ్చిన పదోన్నతులను వెంటనే ఉపసంహరించాలని ఆదేశించింది. ఈ ఉత్తర్వులు జారీ చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని పేర్కొంది. ఈ మొత్తం వ్యవహారంపై విజిలెన్స్ విచారణకు ఆదేశిస్తూ, వర్సిటీకి మెమో జారీ చేసింది. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా 28మంది శాస్త్రవేత్తల పదోన్నతులను ఉపసంహరిస్తూ, యూనివర్సిటీ ఉత్తర్వులు ఇచ్చింది. అక్రమంగా పదోన్నతులు పొందిన శాస్త్రవేత్తలు, ఆచార్యులు ఇప్పటికే రూ. 8కోట్ల మేర లబ్ధి పొందారని ప్రభుత్వం గుర్తించింది.

**పదోన్నతి కోసం నకిలీ సర్టిఫికెట్!** మరోవైపు గతంలో వైసీపీ నేతలతో అంటకాగిన ఒక ఆచార్యుడు పదోన్నతుల కోసం సమర్పించిన సర్టిఫికెట్ నకిలీదని వర్సిటీ పరిశీలనలో తేలింది. పదోన్నతి కోసం వర్సిటీని తప్పుదారి పట్టించిన అతనికి షోకాజ్ నోటీసు జారీ చేసింది. ఆ వ్యక్తికి అర్హత లేకున్నా.. గత ప్రభుత్వ పెద్దల వద్ద ఉన్న పలుకుబడితో కీలక పదవి పొందారు. పైగా రెండు వర్సిటీలకు బోర్డు సభ్యుడిగా కూడా వ్యవహరించారు. ప్రభుత్వం మారిన తర్వాత తిరిగి వర్సిటీకి రిపోర్టు చేసి, ఓ వ్యవసాయ కళాశాలలో పోస్టింగ్ పొందారు.

# ఢిల్లీ పర్యటనపై చంద్రబాబు బ్రీఫింగ్..

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్రమంత్రులతో కీలక సమావేశాల అనంతరం మీడియాకు వివరాలు తెలిపారు. రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు పూర్తయిన నేపథ్యంలో, అమరావతిని రాజధానిగా పునర్విభజన చట్టంలో చేర్చి నోటిఫై చేయాలని కేంద్రాన్ని కోరినట్లు వెల్లడించారు. ఏపీ సమగ్రాభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు.

**గత ప్రభుత్వ తీరుపై ఆరోపణలు, పునర్నిర్మాణ యత్నాలు**

2019 నుంచి 2024 మధ్య కాలంలో ఆంధ్రప్రదేశ్‌లో తీవ్ర విధ్వంసం జరిగిందని చంద్రబాబు ఆరోపించారు. వైకాపా హయాంలో జరిగిన నష్టం నుంచి రాష్ట్రాన్ని తిరిగి గాడిన పెట్టడానికి కనీసం పదేళ్ల సమయం పడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల్లో ప్రజలకు హామీ ఇచ్చామని, ఆ దిశగా అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు. గత ప్రభుత్వం సుమారు రూ. 1.20 లక్షల కోట్ల బిల్లులు చెల్లించకుండా బకాయిలు పెట్టిందని చంద్రబాబు పేర్కొన్నారు. ఈ ఏడాది రాష్ట్రానికి అత్యధికంగా పెట్టుబడులు ఆకర్షించగలిగామని ఆయన వెల్లడించారు.

**ఇంధన రంగంలో కీలక ప్రతిపాదనలు** రాష్ట్రంలో ఇంధన రంగానికి సంబంధించి పలు ప్రతిపాదనలను కేంద్రం ముందు ఉంచినట్లు సీఎం తెలిపారు. 'పీఎం సూర్యఘర్' పథకం కింద రాష్ట్రంలోని 35 లక్షల కుటుంబాలకు సౌర విద్యుత్ అందించాలనేది తమ ఆకాంక్ష అని, ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గంలో 10 వేల కుటుంబాలకు విద్యుత్ సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు. సూర్యఘర్ పథకం అమలుకు కేంద్రం పూర్తి మద్దతు ఇవ్వాలని కోరినట్లు చెప్పారు. తమ ప్రభుత్వం 'ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ'ని తీసుకొచ్చిందని, ఈ విధానం ద్వారా 72 గిగావాట్ల హరిత ఇంధనాన్ని ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని అన్నారు. ఇందుకు అవసరమైన రూ. 28,346 కోట్ల విలువైన గ్రీన్ ఎనర్జీ కారిడార్‌ను మంజూరు చేయాలని కేంద్ర ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషీని అభ్యర్థించగా, ఆయన సానుకూలంగా స్పందించారని చంద్రబాబు తెలిపారు. కుసుమ్ పథకం కింద 2 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి కేంద్రం ఇప్పటికే అనుమతి ఇచ్చిందని, ఏపీ త్వరలో గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారబోతోందని ధీమా వ్యక్తం చేశారు. గ్రీన్ ఎనర్జీ ద్వారా రాష్ట్రంలో 24 గంటలూ నిరంతర విద్యుత్ సరఫరా సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు.

**రక్షణ రంగంలో ఏపీని బలోపేతం చేసే దిశగా అడుగులు**

కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో భేటీ ఫలప్రదంగా జరిగిందని చంద్రబాబు తెలిపారు. "ఆపరేషన్ సిందూర్"ను విజయవంతంగా పూర్తి చేసినందుకు రాజ్‌నాథ్ సింగ్‌కు అభినందనలు తెలియజేశానన్నారు. రాష్ట్రంలో రక్షణ రంగ ఉత్పత్తులను ప్రోత్సహించేందుకు పలు క్లస్టర్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు సమర్పించినట్లు వివరించారు. జగ్గయ్యపేట–దోలకొండ క్లస్టర్‌లో అందుబాటులో ఉన్న 6వేల ఎకరాల్లో మిసైల్ అండ్ అమ్యూనేషన్ ప్రొటెక్షన్ కేంద్రాన్ని, లేపాక్షి–మడకశిర క్లస్టర్‌లో మిలిటరీ, సివిల్ ఎయిర్ క్రాఫ్ట్, ఎలక్ట్రానిక్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని కోరినట్లు చెప్పారు. అలాగే, విశాఖ– అనకాపల్లి క్లస్టర్‌లో నేవల్ ఎక్స్‌పరిమెంట్ కేంద్రాలు, కర్నూలు– ఓర్వకల్లు క్లస్టర్‌లో మిలిటరీ డ్రోన్లు, రోబోటిక్స్, అడ్వాన్స్ డిఫెన్స్ కాంపోనెంట్స్ తయారీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశామన్నారు. తిరుపతి ఐఐటీలో డీఆర్‌డీవో ఆధ్వర్యంలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేయాలని కోరగా, ఈ ప్రతిపాదనలన్నింటికీ కేంద్రమంత్రి రాజ్‌నాథ్ సింగ్ సానుకూలంగా స్పందించారని తెలిపారు. రాష్ట్రంలో సైనిక కంటోన్మెంట్ ఏర్పాటు చేయాలన్న అభ్యర్థనను పరిశీలిస్తామని ఆయన హామీ ఇచ్చారని చంద్రబాబు వెల్లడించారు.

**పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు, నిధుల సమీకరణ**

పోలవరం–బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణానికి సుమారు రూ. 80వేల కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసినట్లు చంద్రబాబు తెలిపారు

ఈ ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీల నీటిని రాయలసీమకు తరలించవచ్చని, సముద్రంలో వృథాగా కలిసిపోతున్న నీటిని ఈ ప్రాజెక్టు ద్వారా సద్వినియోగం చేసుకోవచ్చని వివరించారు. ఈ ప్రాజెక్టు వల్ల ఇతర రాష్ట్రాలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని స్పష్టం చేశారు. కేంద్రం నుంచి అనుమతి రాగానే ఈ ప్రాజెక్టు పనులు ప్రారంభిస్తామని, అవసరమైన నిధులు మంజూరు చేయాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరినట్లు చంద్రబాబు వెల్లడించారు.

# ఆస్ట్రేలియాలో వరద బీభత్సం





ఆస్ట్రేలియా ఆగ్నేయ ప్రాంతాన్ని భారీ వర్షాలు, వరదలు ముంచెత్తుతున్నాయి. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలకు జనజీవనం స్తంభించింది. శుక్రవారం నాడు వరద నీటిలో చిక్కుకున్న ఓ కారులో ఒక వ్యక్తి మృతదేహాన్ని అధికారులు గుర్తించారు. దీంతో ఈ ప్రకృతి వైపరీత్యంలో మరణించిన వారి సంఖ్య నాలుగుకు చేరింది. ఈ వారం ఆరంభం నుంచి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గల్లంతైన మరో వ్యక్తి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం, సిడ్నీకి సుమారు 550 కిలోమీటర్ల దూరంలోని కాఫ్స్ హార్బర్ సమీపంలో ఈ మృతదేహం లభ్యమైంది. వరదల కారణంగా దాదాపు 50,000 మంది ప్రజలు బాహ్య ప్రపంచంతో సంబంధాలు కోల్పోయి, జలదిగ్బంధంలో చిక్కుకున్నారని అత్యవసర సేవల సిబ్బంది తెలిపారు. వరద తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో ఇళ్లకు తిరిగి వెళ్తున్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. "వరద నీటిలో అనేక కాలుష్య కారకాలు ఉంటాయి. ఎలుకలు, పాములు వంటి విష పురుగులు కూడా చేరే అవకాశం ఉంది. కాబట్టి ప్రజలు ఈ ప్రమాదాలను అంచనా వేసుకోవాలి. విద్యుత్ సరఫరా కూడా ప్రమాదకరంగా మారవచ్చు" అని రాష్ట్ర అత్యవసర సేవల ఉప కమిషనర్ డేమియన్ జాన్‌స్టన్ మీడియా సమావేశంలో వివరించారు. ఆస్ట్రేలియాలోని అత్యధిక జనాభా కలిగిన న్యూసౌత్‌వేల్స్ రాష్ట్రంలోని హంటర్, మిడ్ నార్త్ కోస్ట్ ప్రాంతాల్లో నదులు ఉప్పొంగి ప్రవహించడంతో అనేక కూడళ్లు, రహదారి సూచికలు నీట మునిగాయి. కార్లు విండ్‌షీల్డ్ ల వరకు నీటిలో మునిగిపోయిన దృశ్యాలు టెలివిజన్లలో ప్రసారమయ్యాయి. చెత్తాచెదారం, చనిపోయిన పశువులు వరదతో పాటు తీర ప్రాంతాలకు కొట్టుకువస్తున్నాయి. వరద తీవ్రత అధికంగా ఉన్న టారీ పట్టణంలో తాను చేపట్టాల్సిన పర్యటనను రద్దు చేసుకోవాల్సి వచ్చిందని ఆస్ట్రేలియా ప్రధాని ఆంథోనీ అల్బనీస్ తెలిపారు. హంటర్ ప్రాంతంలోని మైట్‌లాండ్ పట్టణం నుంచి ఆయన విలేకరులతో మాట్లాడుతూ, "ఈ పరిస్థితి నివారించడానికి మేము ప్రయత్నించాం... కానీ పరిస్థితులు అనుకూలించకపోవడం వల్ల అది సాధ్యపడలేదు. ఈ విషయాన్ని ప్రజలు అర్థం చేసుకుంటారని భావిస్తున్నాను. ప్రస్తుతం బాహ్య ప్రపంచంతో సంబంధాలు తెగిపోయిన కమ్యూనిటీల గురించే మా ఆలోచన. మీరు ఒంటరి కారని మేం స్పష్టంగా చెప్పాలనుకుంటున్నాం" అని అన్నారు.





# కరోనా అలెర్ట్

ఇందులో భాగంగానే కొత్త వైరస్ లక్షణాలను వైద్యులు వివరిస్తున్నారు. ఈ వైరస్ సోకిన వారిలో దగ్గు, గొంతునొప్పి, కడుపునొప్పి, వాంతులు, విరేచనాలు, నీరసం, కండ్ల కలక ఉంటాయని చెబుతున్నారు. ఈ లక్షణాలు కనిపించినవారు వైద్యులను సంప్రదించి మందులు వాడటంతో పాటు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

**ఆక్సిజన్ ప్లాంట్లు వినియోగంలోకి వచ్చేనా?** జీజీహెచ్‌లో కేంద్రప్రభుత్వం గతంలోనే రూ. 3 కోట్లతో ఆక్సిజన్ ప్లాంటును ఏర్పాటు చేసింది. అయితే ఇప్పటి వరకు ఈ ప్లాంట్ వినియోగంలోకి రాలేదు. అలాగే, జీజీహెచ్‌కు అనుబంధంగా ఉన్న సిద్ధార్థ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్లాంటును కూడా గత సూపరింటెండెంట్‌తో పాటు ప్రస్తుత సూపరింటెండెంట్ కూడా పట్టించుకోలేదనే ఆరోపణలు వస్తున్నాయి.

## ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం... ఆరుగురి దుర్మరణం

ఏపీలోని ప్రకాశం జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. వేగంగా వచ్చిన ఒక లారీ, కారును బలంగా ఢీకొన్న ఘటనలో ఆరుగురు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ దురెటనలో మరో ఇద్దరు గాయపడగా, వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. జిల్లాలోని కొమరోలు మండలం తాటిచెర్లమోటు సమీపంలో ఈ విషాదకర సంఘటన జరిగింది. బాధితులంతా నంద్యాల జిల్లాలోని మహానంది క్షేత్రాన్ని దర్శించుకుని తిరిగి తమ స్వస్థలానికి వెళుతుండగా ఈ ప్రమాదం బారిన పడ్డారు.బాపట్ల జిల్లా స్టువర్టుపురం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు మహానంది దర్శనం కోసం కారులో వెళ్లారు. దైవదర్శనం ముగించుకుని తిరిగి వస్తున్న సమయంలో, ప్రకాశం జిల్లా కొమరోలు మండలం తాటిచెర్లమోటు వద్దకు రాగానే, ఎదురుగా వేగంగా వస్తున్న లారీ వీరి కారును బలంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు కారు నుజ్జునుజ్జు అయింది. ప్రమాదంలో గజ్జల అంకాలు (50), గజ్జల జనార్ధన్, గజ్జల భవాని (20), గజ్జల నరసింహ (20), సన్నీ అక్కడికక్కడే మృతి చెందారు. మరణించిన వారిలో మరొకరి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. గాయపడిన వారిని జీతన్, శిరీషగా గుర్తించారు. వీరిలో ఒకరి పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.

# బదిలీల జాతర

**పాయింట్ల లెక్క** సర్వీసు, స్టేషన్, స్పెషల్ పాయింట్లు, ప్రాధాన్యతావర్గం, పనితీరును బట్టి ఉపాధ్యాయులకు కొన్ని పాయింట్లు కేటాయించారు. ఈ బదిలీలకు ఉపాధ్యాయులకు ఐదేసి పాయింట్లు ఇచ్చారు. అయితే వినికిడిలోపం ఉన్న ఉపాధ్యాయులకు 5 పాయింట్లు, అంగవైకల్యం ఉన్న టీచర్లకు 5 పాయింట్లు ఇచ్చారు. 40 ఏళ్లు పైబడిన అవివాహిత మహిళలకు కూడా 7 పాయింట్లు ఇచ్చారు. కాగా, 69 శాతం వైకల్యం ఉన్న ఉద్యోగులకు 7 పాయింట్లు ఇచ్చారు. గుర్తింపు పొందిన ఉపాధ్యాయ సంఘాల నాయకులకు 5 పాయింట్లు ఇచ్చారు. రెండేళ్లుగా స్కౌట్ అండ్ గైడ్స్ నడుపుతున్న టీచర్లకు 2 పాయింట్లు ఇచ్చారు. ఇలా బదిలీల కోసం దరఖాస్తు చేసుకుంటున్న ఉపాధ్యాయులు.. తమ పేర్లలో తప్పులు దొర్లితే సరిచేసుకునేందుకు డీఈవో కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు. అనారోగ్యంతో బాధపడే టీచర్లు తమ దరఖాస్తుతో పాటు ఆసుపత్రిలోని నివేదికలను జత చేస్తున్నారు. వాటిని మెడికల్ గ్రౌండ్స్‌కు విచారణకు పంపుతామని డీఈవో రామారావు తెలిపారు. కాగా టీచర్లు దరఖాస్తు చేసుకుంటున్నప్పటికీ వారు కోరుకునే స్కూల్ ఆప్షన్లు ఇంకా ఇచ్చేందుకు ప్రభుత్వం తేదీని ఖరారు చేయలేదు.

**27లోగా ఎస్‌జీటీలకు అవకాశం** సెకండరీ గ్రేడ్ టీచర్లు ఈ నెల 27 వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉంది. ప్రధానోపాధ్యాయుల ప్రొవిజనల్ సీనియారిటీ జాబితాలను 24న ప్రకటిస్తారు. 27న స్కూల్ అసిస్టెంట్ల ప్రొవిజనల్ సీనియారిటీ లిస్టు, 31న సెకండరీ గ్రేడ్ టీచర్ల సీనియారిటీ లిస్టు ప్రకటిస్తారు. 28న ప్రధానోపాధ్యాయులు వారు కోరుకునే పాఠశాలలకు వెబ్ ఆప్షన్ ఇచ్చుకోవాలి. స్కూల్ అసిస్టెంట్లు జూన్ 1, 2 తేదీల్లో వెబ్ ఆప్షన్ ఇచ్చుకోవాలి. సెకండరీ గ్రేడ్ టీచర్లు జూన్ 7 నుంచి 10వ తేదీలోగా వారు కోరుకునే పాఠశాల వెబ్ ఆప్షన్లు ఇస్తారు. పదోన్నతుల అనంతరం ఏర్పడే ఖాళీలకు అనుగుణంగా ఈ బదిలీలు ఉంటాయి.

# మూడేళ్ల చిన్నారిని చిదిమేశాడు..

తల్లిదండ్రులతో కలిసి పెళ్లికి వచ్చిన మూడేళ్ల చిన్నారిపై ఓ యువకుడు దారుణానికి ఒడిగట్టాడు. అందరూ పెళ్లి హడావుడిలో ఉండగా.. ఆ పసిపాపను ఆడిస్తున్నట్టు నటిస్తూ చర్చి వెనక్కు తీసుకెళ్లి అత్యాచారం చేసి చంపేశాడు. ఈ దారుణ ఘటన వైఎస్సార్ కడప జిల్లా మైలవరం మండలం ఎ.కంబాలదిన్నెలో శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసులు, బంధువులు తెలిపిన వివరాల మేరకు.. ఎ.కంబాలదిన్నె గ్రామానికి చెందిన యువకుడికి జమ్మలమడుగు మండలం మోరగుడి గ్రామానికి చెందిన యువతికి శుక్రవారం వరుడి గ్రామంలోని చర్చిలో వివాహం జరిగింది. ఈ పెళ్లికి ప్రొద్దుటూరు మండలం అమృతనగర్ గ్రామానికి చెందిన తల్లిదండ్రులు తమ మూడేళ్ల కుమార్తెను తీసుకుని గురువారమే వచ్చారు. కాగా.. మోరగుడి నుంచి దూదేకుల రహమతుల్లా (26) కూడా ఈ వివాహానికి హాజరయ్యాడు. రహమతుల్లా గురువారం రాత్రి చర్చివద్ద చిన్నారితో ఆడుకుంటూ కనిపించాడు. శుక్రవారం మధ్యాహ్నం వివాహమైన తర్వాత చిన్నారి కనపడడం లేదనే విషయాన్ని గుర్తించారు. బాలిక తల్లిదండ్రులతోపాటు అందరూ చుట్టుపక్కల వెదకడం ప్రారంభించారు. కాగా, అంతకుముందే అందరూ పెళ్లి హడావుడిలో ఉండగా.. రహమతుల్లా చిన్నారిని మాయమాటలు చెప్పి చర్చి వెనక్కు తీసుకెళ్లాడు. ఆమె నోట్లో అరటిపండు కుక్కి అత్యాచారం చేశాడు. అనంతరం బాలికను దారుణంగా కొట్టి చంపి.. మృతదేహాన్ని ముళ్లపొదల్లో పడేశాడు. ఆపై ఏమీ ఎరగనట్టు చర్చిలోకి వచ్చాడు. అయితే బాలిక కోసం వెదుకుతున్న కొందరు రహమతుల్లా చొక్కాపై రక్తపు మరకలు గమనించి అతన్ని నిలదీశారు. బాలిక తల్లిదండ్రులు కూడా తమ కుమార్తె ఎక్కడని ప్రశ్నించగా.. అక్కడి నుంచి పారిపోయేందుకు ప్రయత్నించాడు. దీంతో అతన్ని పట్టుకుని దేహశుద్ధి చేశారు. ఇంతలో కొందరు చర్చి వెనుక ముళ్లపొదల్లో పడిఉన్న చిన్నారి మృతదేహాన్ని గుర్తించారు. సమాచారం అందుకున్న తలమంచిపట్నం పోలీసులు అక్కడకు చేరుకుని నిందితుడిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బాధిత కుటుంబసభ్యులు, బంధువులు పోలీసస్టేషన్ వద్ద ఆందోళన చేశారు. రహమతుల్లాను తమకు అప్పగించాలని డిమాండ్ చేశారు. నిందితుడు తప్పతాగి ఈ దారుణానికి పాల్పడ్డాడని చిన్నారి తండ్రి ఆవేదన వ్యక్తం చేశాడు. ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులతో మాట్లాడారు. పదోతరగతి వరకు చదివిన రహమతుల్లా జులాయిగా తిరుగుతూ మద్యానికి బానిసయ్యాడు. అతని తల్లి కువైట్‌లో ఉన్నారు. తండ్రి కూలి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు.

# కేసీఆర్ దేవుడైతే.. దెయ్యం ఎవరు?



కేసీఆర్ దేవుడు అయితే దెయ్యం ఎవరంటూ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. తన లేఖను ఎవరో బయటకు లీక్ చేశారంటూ విమానాశ్రయంలో కవిత చేసిన వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఆమెకు 11 ప్రశ్నలు సంధిస్తూ.. శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. 'కవిత గారు.. మీ లేఖను లీక్ చేసిందెవరు.. కేసీఆర్ దేవుడైతే దెయ్యం ఎవరు.. కేసీఆర్ పక్కనున్న కోవర్టులెవరు.. బీఆర్ఎసలో మీపైన కుట్ర చేస్తున్నదెవరు.. సొంత తండ్రిని కలిసి మాట్లాడకుండా లేఖ ఎందుకు రాయాల్సి వచ్చింది.. మీకు ఫాంహౌసలోకి ప్రవేశం లేదా..? ఎవరు మిమ్మల్ని అడ్డుకుంటున్నారు.. లేఖ లీక్ కావడంపైవివరణ ఇవ్వాలని కేసీఆర్‌ని అడుగుతారా.. మీ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గురించి ఎందుకు మాట్లాడట్లేదు..? ఇంత జరుగుతుంటే మీ కుటుంబం ఎందుకు అండగా నిలబడటం లేదు.. ఎయిర్‌పోర్టులో మీకు స్వాగతం పలకడానికి బీఆర్ఎస్ నేతలు ఎందుకు రాలేదు.. మీ లేఖ నకిలీదని మీ సొంత పత్రిక నమస్తే తెలంగాణలో రాయించిందెవరు..?' అంటూ అడిగారు.

# భారతదేశ చరిత్రలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికి అరుదైన అవకాశం

## బ్రెజిల్ లో జరిగే బ్రిక్స్ సమావేశాలకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరికీ ఆహ్వానం

నంద్యాల ప్రతినిధి. మే 23 . (పల్లె వెలుగు ):భారతదేశ చరిత్రలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీ డి పి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరికి అరుదైన అవకాశం లభించింది, బ్రెజిల్ దేశం లో జరిగే 11 వ బ్రిక్స్ సమావేశాల్లో పాల్గొనేందుకు శుక్రవారం ఆహ్వానం అందింది. 2024 లో నంద్యాల పార్లమెంట్ నుండి భారీ మెజారిటీతో విజయం సాధించిన తరువాత కేవలం మొదటి ఏడాదిలోనే గడిచిన ఆగష్టులో ఆస్ట్రేలియా విక్టోరియా పార్లమెంట్ లో భారతదేశం తరుపున ప్రాతినిధ్యం వహించడం, అక్టోబర్ నెలలో యునైటెడ్ నేషన్స్ యు ఎన్ కానారేన్స్కు కు పాల్గొనడం, ఈరోజు జూన్ 3 నుంచి 5వ తారీఖు వరకు బ్రెజిల్ దేశంలో జరిగే బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సుకు బ్రిక్స్ పార్లమెంటరీ ఫోరం భారతదేశ తరుపున లోక్సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిర్లా నాయకత్వంలో, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివాన్ష్ తోనేకూడిన బృందంలో నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ బైరెడ్డి శబరికి భారతదేశం తరపున ప్రాతినిధ్యం వహించడం గర్వకారణం. అలాగే జూలై 4 నుండి 6 వరకు జరిగే బ్రిక్స్ అగ్ర సదస్సుకు భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వం వహించడం గర్వకారణం. ఈ బ్రిక్స్ చర్చల సమావేశాల్లో పాల్గొనే అవకాశాన్ని కల్పించిన భారతప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా, లోక్ సభ స్పీకర్ ఓం ప్రకాష్ బిల్లా, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



# వ్యభిచార కేంద్రాలుగా పుణ్యక్షేత్రాలు

## -స్టేరూముల పేరుతో ఇళ్లపై గదులలో వ్యభిచార నిర్వహణ

### మంత్రాలయంలో అడుగడుగునా స్టేరూములు

మంత్రాలయం మే22 (పల్లె వెలుగు ప్రతినిధి) మహిమాన్విత మంత్రాలయం వ్యభిచారం పెరుగుతుడటంతో పలువురు స్థానికులు తమ ఇళ్ళపై రూములు ఏర్పాటు వాటిని వ్యభిచార జంటలకు ఇవ్వడంతో ఈ పుణ్యక్షేత్రం మరో కోటప్ప కొండను మించిపోనుంది. స్థానిక పోలీసు వ్యవస్థలో స్పందన మాత్రం కానరావటం లేదు. అదే విధంగా మద్యం అమ్మకాలు కూడా రహస్యంగా కొనసాగుతున్నట్లు తెలుస్తోంది. ఇకపోతే మహిమాన్విత మంత్రాలయంలో ఈమద్య కాలంలో భక్తులరాక విపరీతంగా పెరిగింది. శ్రీమఠానికి కాలిబాటన వెళ్ళడానికి కూడా ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. భక్తులు ప్రతిరోజు అధిక సంఖ్యలో రాకపోకలవల్ల పాదాచారులు రద్ధీ కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. రాఘవేంద్ర సర్కిల్లో ఒకరిద్ధరు పోలీసులు ఉన్నా వారు అధిక రద్ధీని అరికట్టలేక పోతున్నారు. దీనిపై స్థానిక సీఐ, ఎస్సై స్పందించిన దాఖలాలు లేవనే చెప్పవచ్చు. అయితే వీవిఐపీల రాకలతో స్థానిక పోలీసు అధికారులు వారి సేవలకు పరిమితమౌతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇక భక్తుల వాహనాల పార్కింగు లేక వాహనాలను రోడ్లపైనే పార్కు చేయటం వల్ల పాదాచారులకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయి. ఇక పోతే మంత్రాలయం నూతన సర్కిల్ ఇన్స్పెక్టరు కనీసం స్టేషన్ మెట్లు దిగి రాఘవేంద్ర సర్కిల్ వరకు కూడా రావటం లేదని స్థానికులు ఆరోపించడం గమనార్హం.

# నిజాయితీకి పట్టం కట్టిన మంత్రి ఆనం

## మండల అధ్యక్షుడిగా బాణా శ్రీనివాసులు రెడ్డి



సంగం మే 23 పల్లె వెలుగు సంగం మండల నూతన అధ్యక్షులు గా బాణా శ్రీనివాసులు రెడ్డిని నియమించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. గత 30 సంవత్సరముల నుండి తెలుగుదేశం పార్టీనే నమ్ముకుని పార్టీ అభివ ృద్ధికి ఎంతో క ృషి చేస్తూ కష్టపడి పనిచేస్తున్న వ్యక్తి బాణా శ్రీనివాసులు రెడ్డి. జరిగిన ఎన్నికల్లో ఆనం గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి గెలిచే అంతవరకు నిద్రపోని వ్యక్తి మన బాణా. ఇటువంటి నిజాయితీ గల వ్యక్తికి సంగం మండల అధ్యక్షుడిగా నియమించడం చాలా సంతోషకరమని సంఘం గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సంఘం గ్రామ ప్రజలు మంత్రి ఆనం క ృతజ్ఞతలు తెలియజేశారు.

# నిత్యవసర సరుకుల పంపిణీ రేషన్ డీలర్లకు ఇవ్వడంతో హర్ష వ్యక్తం చేసిన మండల రేషన్ డీలర్లు.



## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎమ్మెల్యే చరిత రెడ్డికి పాలాభిషేకం.

పల్లె వెలుగు గడివేముల నంద్యాల జిల్లా పాణ్యం

నియోజకవర్గంలోని గడివేముల మండలం లో ఉన్న డీలర్లు ఇంటింటి రేషన్ వాహనాలను రద్దు చేసి, మళ్లీ (రేషన్)చౌకధరల దుకాణాల ద్వారా సరుకులు పంపిణీ చేయాలన్న ప్రభుత్వ నిర?యంపై గడివేముల మండల రేషన్ డీలర్ల తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత రెడ్డి వారి ఫోటోలకు పాలాభిషేకం చేశారు అనంతరం తహసిల్దార్ కార్యాలయ సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టారు. స్వీట్లు ఒకరికి ఒకరు తినిపించుకొని రేషన్ డీలర్లు సంబరాలు చేసుకున్నారు. ఈ సందఠరేగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం డోర్ డెలివరీ పేరుతో అనాలోచితంగా తెచ్చిన రేషన్ వాహనాల వల్ల ఆర్థిక భారంతోపాటు అనేక సమస్యలు ఉత్పన్నమయ్యాయి అన్నారు. ఇప్పుడు వాటిని రద్దు చేసి తిరిగి రేషన్ షాపుల ద్వారా ప్రజలకు సరుకుల పంపిణీ చేయాలనే నిర?యంతో. డీలర్ల వ్యవస్థపై సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, రాష్ట్ర పౌర శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ వారు నమ్మకం ఉంచారంటూ వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వ నియమ, నిబంధనల ప్రకారం ప్రజా పంపిణీ సక్రమంగా డీలర్లు అందరూ కలిసికట్టుగా పనిచెసి ప్రభుత్వానికి మంచి పేరు వచ్చె విధంగా క ృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడివేముల మండల డీలర్లు.గడివేముల శ్రీనివాసులు, కరిమద్దెల శ్రీనివాసులు, దేవేందర్ రెడ్డి, బిలకలగూడూరు షపివుళ్ళ, కోరటమద్ది సుబ్బయ్య,ఆర్లగడ్డ దేవదానము, గడిగరేవుల సుబ్బమ్మ, ప్రకాష్ లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# అద్భుత జల సంపన్నుడు మహానంధీశ్వరుడు

## మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి





మహానంది. మే 23 . (పల్లె వెలుగు ):ప్రక ృతి ప్రసాధించిన వరం, అద్భుత జల సంపన్నుడు మహానంధీశ్వర స్వామి అని, 365 రోజులు ఇంచు తగ్గకుండా మహానంది పుణ్య క్షేత్రం లోని కోనేరుల్లో నీటి ప్రవాహం ఉటూ సుమారు రెండు వేల ఎకరాకు సాగునీరు రైతులకు అందుతూ ఉండడం అదుతేం అని మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి అన్నారు.శుక్రవారం ప్రముఖ శైవ క్షేత్రం మహానందికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖరరెడ్డి కీ ఆలయ అధికారులు సాధర స్వాగతం పలికారు. శ్రీ కామేశ్వరీదేవి సహిత మహానంధీశ్వర స్వామి వార్లను మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్ రెడ్డి దర్శించుకున్నారు. వేద పండితులు ఆలయ మర్యాదలతో బైరెడ్డి రాజశేఖరరెడ్డిని సన్మానం చేసి తీర్థ ప్రసాదం అందించి ఆశీర్వవచన చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ నరహరి విశ్వనాథ్ రెడ్డి, బి ఎస్ ఎన్ ఎల్ సలహా కమిటీ సభ్యులు కురువ రమేష్, శ్రీనివాస నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని షాదిఖాన పక్కన ఉన్న నూతన భవనంలోకి మార్చాలి

డోన్. మే 23 .పల్లె వెలుగు ):డోన్ సబ్ రిజిస్టర్ ఆఫీసును ప్రజలకు సౌకర్యవంతంగా ఉండే విధంగా షాది ఖానా పక్కన ఉన్న నూతన భవనము లొకి మార్చాలని సిపిఐ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా రిజిస్టర్ అధికారి బాబుకి వినతి పత్రం సమర్పిస్తూ, చర్చించడం జరిగిందని ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్. రంగ నాయుడు, సహాయ కార్యదర్శి ఎస్. బాబా ఫక ృద్దీన్, సిపిఐ డోన్ పట్టణ కార్యదర్శి మోట. రాముడు అధ్యక్ష కార్యదర్శులు భూమిని, శ్రీనివాసులు, బి.శ్రీనివాసులు. సిపిఐ నాయకుడు కరీం. పాల్గొనడం జరిగింది.ఈ సందఠరేగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు మాట్లాడుతూ పట్టణంలో సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని ప్రజలకు సౌకర్యంగా ఉన్న ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ రిజిస్టర్ కార్యాలయం (షాది ఖానా పక్కన) దాదాపు ఒక కోటి రూపాయలు పైగా ప్రభుత్వ నిధులతో భవనం నిర్మించారని స్థానిక రాజకీయాల విభేదాల వల్ల అలాంటి భవనం కాదని డోన్ పట్టణ శివారు ప్రాంతంలో ఉన్న భవనానికి మార్చాలని కొంతమంది అధికార పార్టీ నాయకులు ప్రయత్నించడం బాధాకరమని అన్నారు.డోన్ సబ్ రిజిస్టర్ కార్యాలయానికి ఇండ్ల స్థలాలు భూములు రిజిస్ట్రేషన్ లకు రావాలంటే డబ్బులతో కూడిన పని అని బ్యాంకులో చలానా కట్టాలన్న ఇతర ప్రభుత్వ సంబంధించిన పనులు చేపించుకోవాలన్నా డోన్ పట్టణ మధ్యలో అన్ని ఎమ్మార్వో. బ్యాంకులు. పోలీస్ స్టేషన్ . ఇతర ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న చోటనే సబ్ రిజిస్టర్ కార్యాలయం ఉంటే బాగుంటుందని రాజకీయాల లబ్ధి కోసము ప్రజలకు ఇబ్బంది కలిగించే పద్ధతి మానుకోవాలని తెలియజేస్తూ ఈ విషయంపై నంద్యాల జిల్లా రిజిస్టర్ అధికారి పివిఎన్ బాబుకి సంబంధించిన విషయాలన్నీ తెలియజేయడం జరిగిందని ఆయన సానుకూలంగా మాట్లాడుతూ పై అధికారులతో మాట్లాడి చర్చించి అందరికీ అనుగుణంగా ఉన్నచోటనే ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని పై నాయకులు తెలిపారు.



# వన్ స్టాప్ సెంటర్ ద్వారా మెరుగైన సేవలు అందజేయండి

## -జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



నంద్యాల ప్రతినిధి. మే 23 . (పల్లె వెలుగు ):వన్ స్టాప్ సెంటర్ ద్వారా హింసకు గురైన మహిళలకు సహాయ సహకారాలు అందించడంలో మెరుగైన సేవలు అందజేయాలని వన్ స్టాప్ సెంటర్ సిబ్బందిని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలులో మిషన్ శక్తి సమీక ృత మహిళా సాధికారత కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో ఇంచార్జి ఐసిడిఎస్ పిడి తేజేశ్వరి, డిఈఓ జనార్ధన్ రెడ్డి, ఐటిడిఎ పిఓ వెంకట శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందఠరేగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న వన్ స్టాప్ సెంటర్ ద్వారా అవసరం ఉన్న మహిళలకు సహాయ సహకారాలు అందజేయాలన్నారు. వన్ స్టాప్ సెంటర్ ను 2024వ సంవత్సరం ఆగస్టు 1వ తేది జిల్లాలో ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు 32 కేసులు నమోదు చేయడం జరిగిందన్నారు. కేసుల వివరాలను పూర్తి స్థాయిలో డాక్యుమెంటేషన్ చేయాలన్నారు. అదే విధంగా వన్ స్టాప్ సెంటర్ లో ఆశ్రయం పొందిన మహిళలు కౌన్సిలింగ్ పొందిన అనంతరం సంబందిత స్వస్థలాల్లో వారు ఏ పరిస్థితిలో ఉన్నారన్న విషయాన్ని ఎప్పటికపుడు విచారిస్తూ ఉండాలని వన్ స్టాప్ సెంటర్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ లో కూడా మహిళలు అత్యవసర సమయాల్లో సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లతో పాటు వన్ స్టాప్ సెంటర్ చిరునామా, సిసిఏ నెంబర్లు కూడా ఏర్పాటు చేసేలా చూడాలని వన్ స్టాప్ సెంటర్ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా పిల్లల్లో విద్యార్థి దశ నుండే పోక్సో కేసులపై అవగాహన కల్పించడం ద్వారా కొంత మేరకు కేసుల తగ్గే అవకాశం ఉంటుందన్నారు. బాల్య వివాహాలను నియంత్రించడానికి పెళ్లిల సమయంలో వివాహ వేదిక బుక్ చేసుకునే సమయంలో వధువు, వరుడి పుట్టిన తేదీలను పరిశీలించాలన్నారు. అదే విధంగా వన్ స్టాప్ సెంటర్ లో సైకో సోషల్ కౌన్సిలర్ పోస్టును భర్తీ చేసేలా ఫైల్ ప్రాసెస్ చేయాలన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో స్వీయ రక్షణ కోర్సులను జూన్ లో ప్రారంభించి సెప్టెంబరు నాటికి పూర్తి చేయాలన్నారు. విద్యార్థినిలు, మహిళలు కూడా అందరీ చరవాణిలో తప్పనిసరిగా శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా వన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, శక్తి టీమ్ ద్వారా అన్ని పాఠశాలలు, కళాశాల లోని విద్యార్థినలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కమిటీ సమావేశంలో యువజన సంక్షేమ శాఖ అధికారి వేణుగోపాల్, చైల్డ్ వెలోరే కమిటీ ఛైర్మన్ జుబేదాబేగం, జిల్లా ఖజానా శాఖ అధికారి లక్ష్మీదేవి, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, మైనార్టీ సంక్షేమ అధికారి సభిహా పర్వీన్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# కోవెలకుంట్ల పట్టణంలో మంత్రి బిసి జనార్ధన్ రెడ్డి సుడిగాలి పర్యటన







## -డ్రైనేజీ వ్యవస్థను పరిశీలించిన మంత్రి

## -రూ. 2 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని మంత్రి ఆదేశం

బనగానపల్లె. మే 23 . (పల్లె వెలుగు ):గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు కనీస మౌలిక సదుపాయాల కల్పనపై అధికారులు ప్రత్యేకంగా ద ృష్టిచారించాలని రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆదేశించారు..నేడు బనగానపల్లె నియోజకవర్గం కోవెలకుంట్ల పట్టణంలో స్థానిక ఎంపీడీవో, ఇతర అధికారులతో కలిసి మంత్రి విస్త ృతంగా పర్యటించారు.. గ్రామీణ నీటి సరఫరా, గ్రామీణ అభివ ృద్ధి, గ్రామ పంచాయతీ, సచివాలయం సిబ్బందిని వెంటబెట్టుకుని కోవెలకుంట్ల పట్టణం వ్యాప్తంగా పలు వీధుల్లో మంత్రి కలియతిరిగారు.. ఈ పర్యటనలో తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు, కూటమి నేతలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.ముఖ్యంగా కోవెలకుంట్ల పట్టణంలోని అధ్వానంగా ఉన్న డ్రైనేజి కాలువలను నేడు మంత్రి పరిశీలించారు.మురుగునీటి నిల్వకు ఆస్కారం లేకుండా సక్రమంగా డ్రైనేజీ సరఫరాకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.సాయినగర్, ముదిగేడు రోడ్ నుండి వెటర్నరీ హాస్పిటల్, ఎస్ బి ఐ కాలనీ నుండి సంతపేట, మరియు అమ్మవారిశాల వరకు సుమారుగా రూ. 2 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.. వారం రోజుల లోపు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభించి, 3 నెలల లోపు పూర్తిచేసే విధంగా కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని మంత్రి సూచించారు.సంతపేటలోని మినరల్ ప్లాంట్ నిర్వహణపై ఆగ్రహం వ్యక్తం చేసిన మంత్రిలి

సంతపేటలోని ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉండటంపై మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.. వాటర్ ప్లాంట్ నిర్వహణ సక్రమంగా లేకపోవడం, ప్లాంట్ లోపల భాగాలు తుప్పు పట్టడం, వాటర్ ప్లాంట్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం చూసి మంత్రి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. అనంతరం వాటర్ ప్లాంట్ లో నీటిని స్వయంగా త్రాగి.. మంచి నీటి స్వఛతేను పరిశీలించడం జరిగింది.. ఇలాంటి నీరు ప్రజలు ఎలా త్రాగుతారని అధికారులపై మండిపడ్డారు. గ్రామ పంచాయతీ నిధులతో నిర్వహిస్తున్న సదరు వాటర్ ప్లాంట్ అపరిశుభ్రంగా ఉండటంపై సంబంధిత అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.. ఈరోజు సాయంత్రం లోపు వాటర్ ప్లాంట్ రూమ్ ను శుభ్రం చేసి తనకు ఫోటోలు పంపాలని అధికారులను మంత్రి ఆదేశించారు.. ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ నిర్వహణను మెరుగుపరుచుకుని.. ప్రజలకు సురక్షితమైన మంచినీటిని అందజేయాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఈ సందఠరేగా మంత్రి గుర్తు చేశారు..

# కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు ఎన్హెచ్యమ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమీక్ష సమావేశం

## ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,

కర్నూలు పల్లె వెలుగు.....కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల %చీనవీ% నేషనల్ హెల్త్ మిషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆదేశాల మేరకు టెలిమేడిసన్ ద్వారా ఆసుపత్రులలో ఉన్న ఎస్ ఎన్ సి యు (%చాచీజఖ), (ఐజు×జూ%) లో పని చేస్తున్న వైద్యులు మరియు వైద్య సిబ్బంది సంబంధించిన జీతాలకు సంబంధించి పీడియాట్రిక్స్ %నూణ% మరియు %జూ=మీూ% పరిశీలించి వారి సేవలను ధ ృవీకరించిన తర్వాతనే డిఎంహెచ్ఓ కి బిల్ ప్రాసెస్ చేయాలి అని అన్నారు.ఆసుపత్రిలోని పీడియాట్రిక్ విభాగంలోని సేవలను మరింతగా మెరుగుపరుచుకోవాలని పీడియాట్రిక్ హెచ్ ఓ డి కి తెలియజేశారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యులకు ఆదేశించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి %జూ=మీూ%, డా.వెంకటేశ్వరరావు, పీడియాట్రిక్ హెచ్ ఓ డి డా. విజయ్ ఆనంద్ బాబు, పీడియాట్రిక్ వైద్యులు, డా.రవీంద్రనాథ్ రెడ్డి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.కిరణ్ కుమార్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆసుపత్రిలో కోవిడ్ వైరస్ పై వైద్య సిబ్బంది అప్రమత్తంగాఉండాలి

## ఆసుపత్రి సూపరింటెండెంట్, డా.కె.వెంకటేశ్వర్లు,

**కర్నూలు పల్లె వెలుగు..** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో కోవిడ్ వైరస్‌ను ఎదుర్కోవడానికి అనుసరించాల్సిన ప్రోటోకాల్ లను ఈ రోజు వైద్యులు మరియు వైద్య సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించినట్లు తెలిపారు.కోవిడ్ కేసుల ద ృష్ట్యా ఆస్పత్రిలోని ఎదుర్కోవడానికి ముందుజాగ్రత్త చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో కోవిడ్ వైరస్ పై వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని వైద్య సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.పల్మోనాలజీ, అనస్థీషియా, జనరల్ మెడిసిన్, పీడియాట్రిక్, ఎమర్జెన్సీ మెడిసిన్ మరియు మైక్రోబయాలజీ ఫ్యాకల్టీతో కూడిన రాపిడ్ రెస్పాన్స్ టీమ్‌లు, రెడీ చేసుకోవాలని సంబంధించి హెచ్ ఓ డి లను ఆదేశించినట్లు తెలిపారు. %బూజు% కిట్‌లకు సంబంధించి తగినంత స్టాక్ అందుబాటులో ఉన్నట్టు తెలియజేశారు. మాస్క్ పిపిఈ కిట్స్ మరియు అయాంటీ వైరల్ డ్రగ్స్, అత్యవసర ఔషధాలు అందుబాటు లో ఉండేలా సర్జికల్ అండ్ మెడికల్ స్టోర్ లకు ఆదేశాలు జారీ చేశారు. ఆక్సిజన్ పోర్ట్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అనస్తీసియా వైద్యులకు ఆదేశించారు. ఆసుపత్రిలో ఇప్పటివరకు ఎలాంటి కోవిడ్ కేసులు నమోదు కాలేదని అన్నారు. ఈ కార్యక్రమానికి ఆసుపత్రి %జూ=మీా%, డా.వెంకటేశ్వరరావు, జనరల్ మెడిసిన్ హెచ్ ఓ డి, డా.ఇక్బాల్ హుస్సేన్, అనస్తీసియా హెచ్ ఓ డి, డా.విశాల, మైక్రో బయాలజీ ప్రొఫెసర్, డా.నాగలక్ష్మి, మైక్రో బయాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.విజయలక్ష్మి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్స్, డా.శివబాల నగాంజన్, డా.కిరణ్ కుమార్, ఎమర్జెన్సీ డిపార్ట్మెంట్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డా.సుబ్రహ్మణ్యం, డ్రగ్స్ స్టోర్ మెడికల్ ఆఫీసర్, డా.శారద, మరియు ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ప్రపంచ రక్త పోటు దినోత్సవం

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.శాంతికళ



శుక్రవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన ఆరోగ్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.శాంతికళ ప్రారంభించినారు.అనంతరం మాట్లాడుతూ శారీరక వ్యాయామం లేకుండా ఒకే చోట కూర్చొని పనిచేస్తే ఆరోగ్యం పాడవుతుందని ,జీవన ఆహారశైలిలో వచ్చిన మార్పులతో ఎక్కువ మంది అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. రక్తపోటు,షుగర్,క్యాన్సర్ తో పాటు ఇతర వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స తీసుకుంటే ఆరోగ్యంగా జీవిన్నవచ్చునని తెలిపారు.పూర్వికులు ఆహార పద్ధతి,శ్రమాధారిత జీవనశైలితోనే వారు పూర్తిగా ఆరోగ్యంగా ఉండేవారని తెలిపారు.ఆహారనియమాలు పాటిస్తూ క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలనీ,ఆహారంలో ఉప్పు తగ్గించుకోవాలి,పచ్చళ్ళు,నిల్వ ఉంచిన ఆహారపదార్థాలను తినకూడదని తెలిపారు. కార్యాలయ సిబ్బంది ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకుండా ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 18 సంవత్సరములు పై బడిన వారందరూ రక్తపోటు,మధుమేహం వంటి పరిక్షలు చేయిన్చుకోవలన్నారు. ఈకార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్,శైలేష్ కుమార్,సంచార చికిత్స కార్యక్రమ నోడల్ అధికారి,డాక్టర్,రఘు,కార్యాలయ పరిపాలన అధికారి అరుణ .డెమో శ్రీనివాసులు ,సిబ్బంది ఫైనాన్సు కన్సల్టెంట్ అరుణ, కన్సల్టెంట్ మల్లికార్జున, సత్యనారాయణ గారు,ఆరోగ్య కార్యకర్తలు మాధవి,లక్ష్మి,శివమ్మ, హేమ సాయి,ఆశా రసూల్ బీ మరియు మాస్ మీడియా సెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

# బతికే అవకాశం లేకున్నా... బతికించారు

## 14 ఏళ్ల బాలికకు బహుళ అవయవాల వైఫల్యం జ్వరం, దగ్గు, కడుపునొప్పితో ప్రారంభం

**కర్నూలు పల్లె వెలుగు....**గుంతకల్లు ప్రాంతానికి చెందిన 14 ఏళ్ల బాలికకు బహుళ అవయవాలు విఫలమై, తీవ్ర ప్రాణాపాయంలోకి వెళ్లిపోయింది. ఆమె బతికే అవకాశాలు కేవలం 15 శాతం మాత్రమే మిగిలాయి. అయినా కూడా కర్నూలు కిమ్స్ కడల్స్ కి చెందిన సీనియర్ కన్సల్టెంట్ పీడియాట్రీషియన్, పీడియాట్రిక్ ఇంటెన్సివిస్ట్ డాక్టర్ నవీన్ రెడ్డి బ ృందం అత్యంత నైపుణ్యంతో వైద్యం చేసి, ఆమెను కాపాడింది. ఈ వివరాలను డాక్టర్. నవీన్ రెడ్డి మీడియాకు తెలిపారు. “8వ తరగతి చదువుతున్న ఆ బాలికకు ముందుగా జ్వరం, దగ్గు, కడుపునొప్పి మొదలయ్యాయి. రెండోరోజే ఆమె పరిస్థితి విషమించింది. పిలిచినా పలకట్లేదు. స్థానికంగా ఒక ఆస్పత్రికి తీసుకెళ్లగా బీపీ పూర్తిగా పడిపోయిందని గుర్తించి వెంటనే కిమ్స్ కడల్స్ ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. సాధారణంగా ఆ వయసు వారికి 110/70 ఉండాల్సిన బీపీ కాస్తా ఆమెకు కేవలం 60/30 మాత్రమే ఉంది. గుండె పనితీరు కూడా పడిపోయింది. సాధారణంగా గుండె పనితీరు కనీసం 65% ఉండాల్సినది కేవలం 15% ఉంది. కాలేయం తీవ్రంగా విఫలమైంది, లివర్ పని చేయకపోవడం వల్ల 70కంటే తక్కువ ఉండాల్సిన అమ్మోనియా ఏకంగా 813 ఉంది, ఎస్‌జీఓటీ 40లోపు ఉండాల్సినది 12వేలు ఉంది.



దీనితో పాటు కిడ్నీలు కూడా దెబ్బతిన్నాయి, అందువలన 0.9 లోపు ఉండాల్సిన క్రియాటినైన్ ఏకంగా 7కు చేరింది, 20 లోపు ఉండాల్సిన యూరియా 211 ఉంది. వీటన్నిటి వలన ఆమెకు ఊపిరి ఆడట్లేదు. ఆమెకు మల్టీ ఆర్గాన్ డిస్‌ఫంక్షన్ సింద్రోమ్(ఎంఓడిఎస్) అనే సమస్య వచ్చిందని గుర్తించాం. దాంతో ఆమె బతికే అవకాశాలు చాలా తక్కువ ఉన్నాయి. ఇనాక్షన్ వల్ల ఇలాంటి సమస్యలు వస్తుంటాయి. తీవ్రత వల్ల అవయవాలు పనిచేయకుండా విషమ పరిస్థితి తలెత్తింది దాంతో వెంటనే చికిత్స ప్రారంభించాం. ముందుగా వెంటిలేటర్ మీద పెట్టి, బీపీ పెంచేందుకు తగిన మందులు ఇచ్చాం. ఆమె కిడ్నీ, కాలేయం పనితీరు బాగోకపోవడంతో వెంటనే డయాలసిస్ చేయాల్సి వచ్చింది. కుటుంబ సభ్యులతో చర్చించిన తర్వాత.. బాలికకు కంటిన్యువస్ కిడ్నీ రీప్లేస్‌మెంట్ థెరపీ (సీకేఆర్‌టీ) ప్రారంభించాం. ఇది చాలా అత్యాధునికమైన డయాలసిస్ విధానం. ఇలా 72 గంటలు చేశాక పరిస్థితి కొంత మెరుగుపడింది. తర్వాత సాధారణ డయాలసిస్ చేయించాం. ఐసీయూలో ఒక వారం పాటు చికిత్సతో కోలుకున్న తర్వాత వెంటిలేటర్ తీసేశాం. తర్వాత పది రోజుల్లో శారీరకంగా, మానసికంగా కోలుకునేందుకు అవసరమైన రీహాబిలిటేషన్ చేశాం. కుటుంబసభ్యుల మద్దతుకు తోడు.. నర్సులు కూడా పూర్తిస్థాయిలో సంరక్షించడంతో ఆమె కొత్త జీవితాన్ని ప్రారంభించడానికి సిద్ధమైంది.

**ఎంఓడీఎస్.. అత్యంత ప్రమాదకరం** మల్టీ ఆర్గాన్ డిస్‌ఫంక్షన్ సింద్రోమ్ (%మీాణూ%) చిన్న పిల్లల్లో వస్తే పలు రకాల ఇనాక్షన్లు వస్తాయి, పోషకాహార లోపం, రక్తపోటు తగ్గిపోవడం, క్రమంగా అన్ని అవయవాలు విఫలం కావడం లాంటివి ఉంటాయి. కిమ్స్ కడల్స్ ఆస్పత్రిలో ఉన్న అత్యాధునిక సదుపాయాలకు తోడు నిపుణులైన వైద్యబ ృందం ఉండడంతో ఈ సమస్యలను అధిగమించడానికి వీలుపడింది. ఇలాంటి కేసుల్లో తక్షణ స్పందన మరియు పిఐసియు స్పెషలిస్ట్ చాలా అవసరం అని డా నవీన్ రెడ్డి ఐసియు ప్రాముఖ్యత గురించి వెల్లడించారు.

# ఉచిత కుట్టు మిషన్ సెంటర్ ను తనిఖీ

## మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి ఎన్ ఎస్ రెడ్డి

**కల్లూరు పల్లె వెలుగు.....**శుక్రవారం మండల పరిషత్ అభివ ృద్ధి అధికారి జి ఎన్ ఎస్ రెడ్డి కలెక్టర్ ఆదేశముల మేరకు కల్లూరు నందు బిసి కార్పొరేషన్ వారిచే నిర్వహించబడుచున్న ఉచిత కుట్టు మిషన్ సెంటర్ ను ఇన్స్పెక్షన్ చేయటం జరిగినది అక్కడ భవనం యొక్క పరిస్థితి, కుట్టు మిషన్ లు , అక్కడి సిబ్బంది మరియు టైలరింగ్ శిక్షణ సభ్యులతో సమావేశం నిర్వహించడం జరిగినది సెంటర్ యొక్క పరిసరాలు మరియు ఇతర సదుపాయాలు పరిశీలించటం జరిగింది.



# యోగా వలన కలిగే ప్రయోజనాలపై అవగాహన

**నంద్యాల ప్రతినిధి. మే 23 . పల్లె వెలుగు. ):** నంద్యాల జిల్లా పోలీస్ కార్యాలయంలో మైదానం నందు 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మే 21 నుండి జూన్ 21 వరకు నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లా సాయుధ బలగాల అడిషనల్ ఎస్పీ చంద్రబాబు ఆధ్వర్యంలో ఈ యోగా కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ చంద్రబాబు మాట్లాడుతూ క్రమం తప్పకుండా తీసుకునే ఆహారం లాగానే యోగాను కూడా మన దినచర్యలో భాగంగా చేసుకోవాలి. మనిషి క్రమం తప్పకుండా యోగా చేయడం వల్ల చాలా ఉపయోగాలు ఉంటాయి. ప్రతి మనిషి రోజువారి ప్రణాళికలో యోగాను చేర్చుకోవడం వల్ల ఆరోగ్య సమస్యలు రావని, చేసే పనులు చురుగ్గా చేయగలరు. ప్రతి ఒక్కరూ యోగాను జీవన విధానంగా అలవర్చుకోవాలి.ప్రతి మనిషి జీవనశైలిలో ఒత్తిడి లు వంటివి ఉండవనన్నారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ తో పాటు తాలూకా ఇన్స్పెక్టర్ ఈశ్వరయ్య ,రిజర్వు ఇన్స్పెక్టర్లు మంజునాథ్ ,మరియు స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.





# ఆయిల్ పామ్ యాక్ట్ మాదిరిగా కోకో పంటకు మద్దత్తు ధరకు కొత్త చట్టాన్ని తీసుకువస్తాం



## రైతుల ఇబ్బందులు, సమస్యలపై వెంటనే స్పందిస్తాం

ప్రస్తుతం రైతుల వద్ద ఉన్న కోకో పంటను మొత్తాన్ని వెంటనే కంపెనీలు కొనుగోలు చేసేలా చర్యలు తీసుకున్నాం- రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు ఏలూరుచీఫ్ బ్యూరో, మే, 23నంది పత్రిక రాష్ట్రంలోని కోకో పంటకు కనీస మద్దత్తు ధర నిర?యించే విధంగా త్వరలో చట్టాన్ని తీసుకువస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు చెప్పారు. స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలులో శుక్రవారం కోకో రైతుల సమస్యలపై రైతులు, అధికారులు, ట్రేడర్లు, కంపెనీల ప్రతినిధులతో రాష్ట్ర గ ృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, శాసనసభ్యులతో కలిసి మంత్రి అచ్చెన్నాయుడు సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ దేశానికి రైతు వెన్నుముక అని, రైతుల ఇబ్బందులు, సమస్యలను వెంటనే పరిష్కరించేందుకు కూటమి ప్రభుత్వం ఎప్పుడూ ముందు ఉంటుందన్నారు. గత సంవత్సరం వరకు కోకో పంటకు రైతులకు లాభదాయకమైన ధరను సదరు ట్రేడర్లు, కంపెనీలు అందించాయని, కానీ ప్రస్తుత సంవత్సరం రైతులను ఇబ్బంది పెట్టే విధంగా కోకో ట్రేడర్లు, కంపెనీలు కోకో ధరను తగ్గించి కొంటున్నాయని రైతులు తమ సమస్యలను ప్రభుత్వం ద ృష్టికి తీసుకువచ్చారన్నారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు రైతుల వద్దకు వెళ్లి సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరించాలని ఆదేశించారన్నారు. కోకో రైతులకు భవిష్యత్తులో ఇటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా కోకో పంటకు అంతర్జాతీయ మార్కెట్ లో రేటునకు అనుగుణంగా కనీస మద్దత్తు అందించేందుకు ఆయిల్ పామ్, మిర్చి వంటి వాణిజ్య పంటలకు వర్తించేవిధంగా కొత్త చట్టాన్ని తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. రైతులకు, ట్రేడర్లకు నష్టం కలగని రీతిలో చట్టం రూపకల్పనకు రైతులు, రైతు సంఘాల నాయకుల అభిప్రాయాలను పరిగణనలోనికి తీసుకుని వారి అభిప్రాయాలను కూడా చట్టంలో పొందుపరుస్తామన్నారు. అదే సమయంలో రైతులు నాణ్యమైన ఉత్పత్తులు సాధనకు క ృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం రైతులు వద్ద వెయ్యి నుండి 1500 టన్నుల వరకు ఉన్న కోకో పంటను కేజీకి 500 రూపాయలు చొప్పున అందించేలా, దానిలో 450 రూపాయలు కోకో కొనుగోలు చేసే కంపెనీలు, మిగిలిన 50 రూపాయలు కంపెనీలతో చర్చించి ప్రభుత్వం అందించేలా కోకో రైతులు, ట్రేడర్లతో, కంపెనీల యజమానులతో మంత్రి మాట్లాడి సమస్యను పరిష్కరించారు. రాష్ట్ర గ ృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కోకో పంటకు సరైన ధర అందించడంలో ట్రేడర్లు, కంపెనీలు విఫలమవుతున్న సమయంలో దళారీ వ్యవస్థ లేకుండా కంపెనీలకు కోకో పంటను నేరుగా రైతులే అందించేలా చర్యలు తీసుకునేందుకు ప్రయత్నించాలన్నారు. కోకో పంటకు గత సంవత్సరం, ప్రస్తుత ధరకు చాలా వ్యత్యాసం ఉండడంతో కోకో ధర నిర?యించేందుకు ఆయా కంపెనీలు నిర్దిష్టమైన విధానాన్ని అనుసరించాలని కోరారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కోకో రైతులు సమస్య తెలియజేసిన వెంటనే స్పందించి రైతులు, ట్రేడర్లు, కంపెనీల వారితో సమావేశం ఏర్పాటుచేయడం శుభపరిణామమన్నారు. సమస్య



పరిష్కారానికి క ృషిచేసిన మంత్రులకు చింతమనేని ప్రభాకర్ క ృతజ్ఞతలు తెలియజేసారు. రైతు ఏ .బి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కోకో దేశీయ వినియోగం 1. 20 లక్షల టన్నులు కాగా, సుమారు 20 శాతం మేర 30 వేల మెట్రిక్ టన్నులు దేశంలో ఉత్పత్తి అవుతుందన్నారు. మిగిలిన 80 శాతం విదేశాల నుండి దిగుమతి చేసుకుంటున్నారన్నారు. అంతర్జాతీయ మార్కెట్లో కోకో పంట విలువ డాలరు మారకం విలువ, డిమాండ్, సప్లై వంటి పలు అంశాలపై ఆధారపడి ఉంటుందన్నారు. గత సంవత్సరం కిలో కోకో 900 రూపాయలకు పైగా పలికిన ధర , ప్రస్తుతం 300 నుండి 400 రూపాయలు పడిపోయిందని, కంపెనీల వారు కోకో కొనుగోలు చేసేందుకు రైతులకు ఎన్నో షరతులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని, తేమ శాతం, ఫంగస్ పేరుతో తక్కువ ధరకు కొంటున్నారన్నారు. ఎంతో విస్తరణ అవకాశం ఉన్న కోకో పంటను రాష్ట్రంలో విస్తరించనివ్వకుండా కంపెనీలు దురరే పరిస్థితిని కల్పిస్తున్నాయని ఆరోపించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ బి. రాజశేఖర్, ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్, ఎమ్మెల్యేలు బడేటి రాధాక ృష?య్య , డా. కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, సొంగా రోషన్ కుమార్, ఉద్యాన శాఖ డిడి ఎస్ రామ్మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా,రైతు సంఘాల నాయకులూ కె. శ్రీనివాస్, వివిధ రైతు సంఘాల నాయకులూ, రైతులు ప్రభ ృతులు పాల్గొన్నారు.

# జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు కు స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య..

**ఏలూరుచీఫ్ బ్యూరో,మే 23 పల్లె వెలుగు.:** ఏలూరు జిల్లాకు విచ్చేసిన రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాక ృష?య్య(చంటి) పూలమొక్కలు అందజేసి స్వాగతం పలికారు. శుక్రవారం ఏలూరు విచ్చేసిన రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ని పలువురు స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు, పుష్పగుచ్ఛాలు అందించి స్వాగతం పలికారు. అనంతరం జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాల అభివ ృద్ధిపై రాష్ట్ర గ ృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తో కలిసి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు జిల్లా కలెక్టర్ కె.వెట్రీసెల్వి, ఎమ్మెల్యేలు బడేటి చంటి, చింతమనేని ప్రబాకర్ ,సొంగ రోషన్ కుమార్ లతో కొద్ది సేపు ముచ్చటించారు.





# ఈ నెల 31 లోగా అన్నదాత సుఖీభవ కొరకు దరఖాస్తు చేసుకోండి.

## పచ్చిరొట్ట ఎరువులతో భూసారం పెంపు.. ఏఓ పవన్ కుమార్.

**పల్లె వెలుగు. వెలుగోడు:** మండలం స్థానిక వ్యవసాయ అధికారి కార్యాలయం నందు రైతు సేవ కేంద్రం సిబ్బందికి మండల వ్యవసాయ అధికారి పవన్ కుమార్ సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ... అన్నదాత సుఖీభవ కొరకు ఈనెల 31 లోగా రైతు సేవ కేంద్రం నందు రైతులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. రైతు సేవ కేంద్రం సిబ్బంది లాగిన్ లో ఉన్న ఖాతాలను పరిశీలించాక మాత్రమే అన్నదాత సుఖీభవ పథకం అర్హులని తెలిపారు. భూసార పరీక్షలు తప్పనిసరిగా చేయించుకుని నేలలోని పోషకాలు పోషక లోపం ఆమ్ల శారస్తుతే ఇతర సమస్యలు తెలుసుకోవచ్చని, భూసార పరీక్షలతో నేల భౌతిక రసాయనిక లక్షణాలు తెలుసుకునే అవకాశం కలుగుతుందని ఏఓ తెలిపారు. పచ్చిరొట్ట ఎరువులైన జీలుగా జనుము పిల్లిపెసర కొరకు సంబంధిత రైతు సేవ కేంద్రం నందు రిజిస్ట్రేషన్ చేసుకుని 50% సబ్సిడీతో విత్తనాలను ఎకరాకి 10 నుండి 20 కేజీల వరకు చల్లుకోవాలని రైతులను కోరారు. పంట పొలాలు కాలుకు తీసుకున్న రైతులు వెంటనే కౌలు గుర్తింపు కార్డు కొరకు సంబంధిత విఆర్వో వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఓతో పాటు వ్యవసాయ విస్తరణ సిబ్బంది అంజిత్ కుమార్ రెడ్డి రామక ృష? నాగమణి పలువురు పాల్గొన్నారు.



# కోకో గింజలు కొనుగోలు ధరపై రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన ద్వైపాక్షిక చర్చలు విఫలం..






**కోకో రైతుల సంఘం ఆధ్వర్యంలో ఏలూరు కలెక్టరేట్ ముందు కోకో రైతులు ధర్నా..**

**అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుసంధానంగా ఫార్ములా రూపొందించి కోకో గింజలకు ధర ప్రకటించాలి..**

**కంపెనీలు సిండికేట్ గా మారి కోకో గింజలు ధర తగ్గించేస్తూ కుట్రకు తెర లేపారు..**

**- రిటైర్డ్ డిజిపి ఎ.బి.వెంకటేశ్వరరావు విమర్శ..**

**మోండలీజ్ కంపెనీ దుర్మార్గ వైఖరిని ఖండిస్తున్నాం..**

**అంతర్జాతీయ మార్కెట్ ధర ఇవ్వాల్సిందే..**

**- ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్**

**రాష్ట్ర ప్రభుత్వ చర్చల ద్వారా కోకో రైతులకు న్యాయం జరగలేదు..**

**ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర సీనియర్ నాయకులు వై. కేశవరావు..**

**ఏలూరుచీఫ్ బ్యూరో మే 23పల్లె వెలుగు:** కోకో గింజలు కొనుగోలు ధరపై రాష్ట్ర ప్రభుత్వం ఏలూరు కలెక్టరేట్ లో నిర్వహించిన ద్వైపాక్షిక చర్చలు పూర్తిగా విఫలమైనట్లు ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర నాయకులు ప్రకటించారు. కోకో గింజలకు అంతర్జాతీయ మార్కెట్ ధర ఇవ్వకుండా మోసగిస్తున్న మోండలీజ్ కంపెనీ, ఇతర బహుళ జాతి కంపెనీల మోసాలకు నిరసనగా, రాష్ట్ర ప్రభుత్వ పరిష్కారాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తూ ఏలూరు కలెక్టరేట్ ముందు కోకో రైతులు ధర్నా నిర్వహించారు. కోకో రైతులకు న్యాయం చేయాలని, అంతర్జాతీయ మార్కెట్ ధర ఇవ్వాలని, కార్పొరేట్ కంపెనీల మోసాలను అరికట్టాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ ధర్నానుద్దేశించి ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రిటైర్డ్ డిజిపి ఏ.బీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గత మూడు నెలలుగా కోకో రైతులు పెద్ద ఎత్తున పోరాటం చేస్తున్నారని, గత వారం రోజులుగా పోరాటాన్ని ఉధృతం చేశారని చెప్పారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, ఎమ్మెల్యేలు, రాష్ట్ర ఉన్నతాధికారులు సమక్షంలో పెద్ద సంఖ్యలో వచ్చిన కోకో రైతులతో జరిపిన చర్చలకు భౌతికంగా రాకుండా మోండలీజ్ కంపెనీ ప్రతినిధులు వీడియో కానారేన్స్ లో మాట్లాడాన్ని తీవ్రంగా ఖండించారు. ఇది కంపెనీల లెక్కలేనితనమని విమర్శించారు. రైతులకు బిక్షం వేస్తున్నట్లుగా అంతర్జాతీయ మార్కెట్ లో కిలో కోకో గింజలకు రూ.880/- ఉంటే మోండలీజ్ కంపెనీ రూ.450/- కు మించి ధర ఇవ్వలేమని చెప్పడం దుర్మార్గమని, ఇది బహుళ జాతి కంపెనీల కుట్రలో భాగమని విమర్శించారు. రాష్ట్ర మంత్రులు ఎన్నిసార్లు ప్రశ్నించినా మోండలీజ్ కంపెనీ ప్రతినిధుల మొండితనంతో కూడిన సమాధానం హేతుబద్ధంగా లేదన్నారు. గత సంవత్సరం వరకు ఇంటర్నేషనల్ మార్కెట్ ప్రకారం ధర ఇచ్చిన కంపెనీలు ఇప్పుడు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కస్టమ్స్, ఇతర గణాంకాలను పరిశీలిస్తే గత నెల 25న కిలో కోకో గింజలను ఇవే కంపెనీలు రూ.1074/- దిగుమతి చేసుకొన్నాయని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వానికి చట్టపరమైన నియంత్రణ లేకపోవడంతో కంపెనీల ఇష్టారాజ్యంగా మారిందన్నారు. కంపెనీ కిలో కోకో గింజలను రూ.450/- లకు కొనుగోలు చేస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.50 కంపెనీకి ఇచ్చి రూ.500లకు కొనుగోలు చేస్తామని రాష్ట్ర మంత్రులు ప్రకటించిన నిర?యాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ఈ పరిష్కారాన్ని తిరస్కరిస్తున్నామన్నారు. బహుళ జాతి కంపెనీల మోసాలను అంతర్జాతీయ మీడియా ద్వారా ఎండగడతామని హెచ్చరించారు. ఆంధ్రప్రదేశ్ కోకో రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. శ్రీనివాస్, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వై. కేశవరావు, ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాగంటి హరిబాబు మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలను బుజ్జగించే విధంగా, వారిని బ్రతిమలాడే విధంగా చర్చలు సాగడం బాధాకరమన్నారు. అంతర్జాతీయ మార్కెట్ ధరకు అనుసంధానిస్తూ ఫార్ములా రూపొందించి ధర ప్రకటించి ఈ సీజన్లో అమ్మిన కోకో గింజలన్నింటికీ ఫార్ములా ధర వర్తింపజేసి కోకో రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సీజన్లో వందల కోట్ల రూపాయలు కోకో రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. కౌలు రైతుల పరిస్థితి దయనీయంగా తయారైందని ఆందోళన వ్యక్తం చేశారు. కోకో రైతులకు న్యాయం జరిగే వరకూ పోరాటాన్ని కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కోకో రైతుల సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు ఎస్.గోపాలకృష?, రాష్ట్ర అధ్యక్షులు బొల్లు రామకృష?, రాష్ట్ర ఉపాధ్యక్షులు బోళ్ళ వెంకట సుబ్బారావు, ఉప్పుగంటి భాస్కరరావు,పానుగంటి అచ్యుతరామయ్య, రాష్ట్ర సహాయ కార్యదర్శి గుదిబండి వీరారెడ్డి, ఉప్పల కాశీ, కొప్పిశెట్టి ఆనంద వెంకటప్రసాద్, రాష్ట్ర నాయకులు కోనేరు సతీష్ బాబు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు చింతకాయల బాబురావు, ఏలూరు జిల్లాతో పాటు తూర్పుగోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ జిల్లాల నుండి వచ్చిన కోకో రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 26 నుంచి 28 వరకు శ్రీ గోపాల కృష్ణ స్వామి గుడి ప్రతిష్ట..



**పల్లె వెలుగు వెలుగోడు:** నంద్యాల జిల్లా వెలుగోడు మండలం గుంతకందాల గ్రామమునందు చాంద్రమానేన విశ్వావసు నామ సంవత్సరం , ఉత్తరాయణము , వసంత రుతువు, జేష్ట శుద్ధ విదియ బుధవారం మృగశిరా నక్షత్ర యుక్త వృషభ లగ్న శుభ పుష్కరాంశమునందు 28వ తేదీ ఉదయం 6.48 గంటలకు యంత్ర ప్రతిష్ట , విగ్రహ ప్రతిష్ట , ధ్వజ ప్రతిష్ట కార్యక్రమము అంగరంగ వైభవంగా తిగ మొక్త ప్రకారంగా వేద పండితుల వారి ఆధ్వర్యంలో జరుగునని గ్రామ కమిటీ సభ్యులు తెలిపారు. 26వ తేదీ గణపతి పూజ , యాగశాల ప్రవేశము, గోపూజ , దీక్షా వస్త్రాధారణ , నవగ్రహ కలశ స్థాపనము , మండల దేవతా ఆరాధన , మంగళహారతి ప్రసాద వితరణ జరుగును. సాయంత్రం జాలాదివాసం , మృత్స గ్రహణము , అంకురా త్పణము , దీక్ష హెూమం మంగళహారతి కార్యక్రమాలు జరుగును. 27 వ తేది ప్రభాత పూజాదులు , మూలమంత్ర , యంత్ర జపములు , హెూమములు ,గ్రామోత్సవ%శీ% నిర్వహించబడును. 28వ తేదీ శ్రీ వినాయక , సరస్వతీ దేవి , గరుత్మ%శీ%తుడు , ఆంజనేయ స్వామి తోపాటు శ్రీ గోపాలకృష? స్వామి మరియు ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమములు జరుగును. మధ్యాహ్నము అన్నదాన కార్యక్రమము జరుగును. ఈ కార్యక్రమమునకు స్థానిక ప్రజాప్రతినిధులు హాజరగుదురు. ఈ కార్యక్రమమునకు వెలుగోడు మండలంలోని ప్రజలంతా హాజరై జయప్రదం చేయాలని గ్రామ కమిటీ సభ్యులు గాండ్ల శివన్న, వెంకటరమణ, పాపన్న శ్రీనివాసులు, నారాయణ , సుబ్బరాయుడు తెలిపారు.

## యోగాలో ఈనెల 21 నుండి 27 వరకు పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోండి ఆరోగ్య వంతులుగా ఉండండి



**దొర్నిపాడు మే 23 పల్లె వెలుగు** ఐక్యరాజ్యసమితి ధ్రువీకరించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం యోగా కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యం ఇచ్చినందున ప్రతి ఒక్కరూ ఆరోగ్యవంతుడిగా ఉండేందుకు యోగాలో మీ పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఎంపీడీవో సావిత్రి అన్నారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ రాజకుమారిఆదేశాల మేరకు ఈనెల 21 నుండి 27 వరకు యోగాలో పేర్లు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని అన్నారు ప్రభుత్వం నిర్దేశిత కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారని తెలిపారు, మానవ దైనందిన జీవితంలో యోగాకు అత్యధిక ప్రాధాన్యత ఉన్నట్లు ఐక్య రాజ్యసమితి ధ్రువీకరించిన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం యోగా కార్యక్రమానికి అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు ,జూన్ 27 తేదీన వైజాగ్ లో జరిగే అంతర్జాతీయ యోగా కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ,రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు పాల్గొంటారు అన్నారు, అదేవిధంగా ఈనెల 21వ తేదీ నుండి ఒక నెల రోజుల పాటు యోగాంధ్ర మహెూత్సవాలకు శ్రీకారం చుట్టి నిర్వహించడం జరుగుతుందన్నారు మండలంలోని ప్రతి ఒక్కరూ యోగ కార్యక్రమంలో వారి పేర్లు రిజిస్ట్రేషన్చేయించుకోవాలని ఆమె కోరారు

# కోకో రైతులను ఆదుకుంటాం..

**కిలో కు రూ.500 ధరకు కోకో గింజలు కొనుగోలు..**

**పది నెలల్లోనే రూ. 140 కోట్ల స్థిరీకరణ నిధి పెట్టి ఇప్పటికే రూ. 80 కోట్లు ఖర్చు చేశాం..**

**పాత్రికేయుల సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రులు కె. అచ్చెన్నాయుడు, కొలుసు పార్థసారధి..**



**ఏలూరు,చీఫ్ బ్యూరో మే,23:పల్లె వెలుగు** రైతులకు ఎటువంటి ఇబ్బంది వచ్చినా దానిని పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తున్నామని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కె. అచ్చెన్నాయుడు అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారధితో కలిసి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రికె. అచ్చెన్నాయుడు తో కలిసి పాత్రికేయుల సమావేశం లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాటలైతే గత ప్రభుత్వంలో విపరీతంగా చెప్పారు. రూ.3 వేల కోట్ల రూపాయలు ధరల స్థిరీకరణ నిధి పెట్టామన్నారు. ఎంత ఖర్చు చేశారో చూస్తే సున్నా, ఒక్క పైసా కూడా గత ప్రభుత్వం ఖర్చు చేయలేదన్నారు. అందుకు సంబంధించి ఐదేళ్ళ రికార్డు మా దగ్గర ఉందని మంత్రి చెప్పారు. గత ఐదేళ్ళ రైతుకు ఎన్ని ఇబ్బందులు వచ్చిన గత ప్రభుత్వం పట్టించుకోలేదు కదా, కనీసం రైతులు, రైతు సంఘాలను ప్రభుత్వం కలవలేదన్నారు. రైతుల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అధికారంలోకి వచ్చిన పది నెలల్లోనే రూ.140 కోట్ల స్థిరీకరణ నిధి పెట్టి ఇప్పటికే రూ. 80 కోట్లు ఖర్చు చేశామన్నారు. రాష్ట్రంలో నాలుగైదు పంటలకు ధరల్లో ఇబ్బంది వచ్చిందని, ఆయినా ప్రభుత్వం మాకు సంబంధ లేదని ఊరుకోలేదన్నారు. ఆరు మాసాల నుంచి ముఖ్యమంత్రి ప్రభుత్వం దానిపైనే దృష్టిపెట్టారన్నారు. మిర్చి పంటకి ఇబ్బందులు వస్తే మిర్చి పండించిన రైతుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్రంతో మాట్లాడి పరిష్కరించామన్నారు. మళ్లీ ఈ మద్య కాలంలో ఏలూరు జిల్లాలో కోకో రైతులకు ఇబ్బంది వచ్చిందని, అదే విధంగా ప్రకాశం జిల్లాలో (నల్లబర్లీ) పొగాకు రైతులకు ఇబ్బంది వచ్చిందని, అదే విధంగా మామిడి పండించిన రైతులకు ఇబ్బందులు వచ్చాయని, వీటిపై ముఖ్యమంత్రి గారు ప్రత్యేక దృష్టి పెట్టి కేబినెట్ సబ్ కమిటీ వేశారన్నారు. మీరు ఎప్పటికప్పుడు ఈ రాష్ట్రంలో ఏ పంటలు పండుతున్నాయి, ధరలు ఏ విధంగా ఉన్నాయి మీరు దగ్గరగా చూచి రైతుకు ఎక్కడా ఏ విధమైన ఇబ్బంది లేకుండా చూడమని ఆదేశించామన్నారు. గత రెండు మాసాల నుంచి జిల్లాలో కోకో మీదచాలా ఇబ్బందులు వచ్చాయన్నారు. మేము ఎప్పుడూ తప్పించుకోలేదన్నారు. రెండు మూడు సార్లు మీటింగు పెట్టామన్నారు. మా ప్రిన్సిపల్ సెక్రటరీగారు, కమీషనర్ గారు పెట్టారు. అయినా కూడా సమస్య పరిష్కారం కాలేదని, రైతులు ఆంధోళన చెందుతున్నారని ఈ దృష్ట్యా ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రైతుల దగ్గరకే వచ్చి సమావేశం నిర్వహించి సుమారు 3 గంటలు వారితో చర్చించామన్నారు. ఈ సంవత్సరానికి కోకో కొనుగోలుపై ఒక నిర?యం తీసుకున్నామని ఈ విషయంలో దాపరికం లేకుండా ఒక మధ్యస్థ ధర ఉండేలా కంపెనీలతో మాట్లాడటం జరిగిందన్నారు. కంపెనీల వారు రూ. 450/-కి కొనుగోలు చేస్తామని చెప్పినప్పటికీ మరో రూ.50/-లు ప్రభుత్వం భరించి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. కోకో ను కిలో రూ.500/-లు కొనుగోలు చేయాలని ప్రస్తుతం రైతుల దగ్గర ఉన్న కోకో గింజలను అన్నింటిని కొనుగోలు చేయాలని స్పష్టం చేయడం జరిగిందన్నారు. చాలా స్పష్టంగా, గట్టిగా చెప్పాం రైతులకు ఎక్కువ ధర వచ్చేలా కంపెనీలతో మాట్లాడాలని సీఎం చెప్పారన్నారు. అంతర్జాతీయ మార్కెట్ లో చాక్లెట్ల తయారీ ఉత్పత్తులు తగ్గాయని దీని మూలంగా కూడా కొంత సమస్య ఏర్పడిందన్నారు. అయితే కంపెనీలను రేపటి నుంచి కోకో కూడా ఎన్ని టన్నులు ఉంటే అంతా కంపెనీలు కొంటాయని, కంపెనీలు ఇచ్చే ధరలకు అదనంగా ప్రభుత్వం కొంత భరిస్తుందన్నారు. భవిష్యత్తులో కోకోకి కూడా ఒక చట్టం తెచ్చే యోచనలో ఉన్నామని, అంతర్జాతీయ మార్కెట్ లో ఉన్న ధర వచ్చేలా చట్టం రూపొందిస్తున్నామన్నారు. కోకో పంట నాణ్యత విషయంలో రైతులకు శిక్షణ ఇచ్చే ప్రయత్నం చేస్తామన్నారు. కోకో అంతర పంట, రైతులకు అదనపు ఆదాయం వస్తుందన్నారు. మరోపక్క నల్ల బర్లీ పొగాకులో చాలా ఇబ్బందులు ఉన్నాయని, ఎగుమతులు ఆగిపోయాయన్నారు. ప్రకాశం జిల్లాలో కూడా రైతులు, కంపెనీలు, పొగాకు బోర్డును కూర్చో బెట్టి సమస్య పరిష్కరిస్తామన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మొత్తం నల్లబర్లి పొగాకు కొనాలని సీఎం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారన్నారు. వచ్చే ఏడాది నుంచి డిమాండ్ ఆధారంగా పంట వేసే విషయాన్ని ఆలోచించాలని చెప్పారు. రైతులు ఏ పంటకు ధర వస్తే అదే పంటను ఎక్కువగా వేస్తున్నారని, ఈ సందర్భంలో ధర పతనమైతే నష్టపోతున్నారన్నారు. ధరలు రాలేదని, కౌలు పెరిగిందని రైతులు ఎవరు అధైర్యపడవద్దని, ఆత్మహత్యలకు పాల్పడవద్దని మంత్రి హితవు పలికారు. ఈ ప్రభుత్వం మీదని, రాష్ట్రంలో రైతుల ఆత్మహత్యలకు తావులేకుండా ప్రభుత్వం అన్ని ప్రయత్నాలు చేస్తున్నదన్నారు. ఇది రైతుల ప్రభుత్వమని, వారికి అండగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వ్యవసాయశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ బి. రాజశేఖర్, ఉధ్యానవన శాఖ కమీషనరు కె. శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, శాసన సభ్యులు బడేటి రాధాకృష?య్య(చంటి), సొంగా రోషన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు

## సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు కొల్లేరు నుండి పది కిలోమీటర్ల వరకు ఈ ఎస్ జెడ్ నిర్ధారించాల్సి ఉంది :

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి**



**భీమవరం చీఫ్ బ్యూరో మే 23 పల్లె వెలుగు** కొల్లేరు ఎకో జోన్ నిర్ధారణపై గ్రామసభల ద్వారా అందిన విజ్ఞాపనలను పరిశీలించి, సంబంధిత పరిధిలోని ప్రజలకు ఏకోజోన్ ఏర్పాటుపై అవగాహన కల్పించి తదుపరి చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ టి.రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు శుక్రవారం కలెక్టరేట్ వశిష్ట కానారేన్స్ హాలు నందు జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఎకో సెన్సిటివ్ జోన్ నిర్ధారణపై గ్రామ సభల ద్వారా అందిన అభిప్రాయాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాలు మేరకు కొల్లేరు నుండి పది కిలోమీటర్ల వరకు ఈ.ఎస్.జెడ్ (ఎకో సెన్సిటివ్ జోన్) నిర్ధారించాల్సి ఉందన్నారు. ఎకో సెన్సిటివ్ జోన్ పరిధిలో గల ఐదు మండలాలలోని 31 గ్రామాల ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు నిర్వహించిన గ్రామసభలలోని అర్జీలను పరిశీలించి, ఏకోజోన్ ఏర్పాటుపై వారి సందేహాలను నివృత్తి చేసి తిరిగి అభిప్రాయాలు స్వీకరించాలన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ గతంలో నిర్వహించిన గ్రామసభలు అనుసరించి వాటిలో ప్రజల నుండి వచ్చిన వినతులను బట్టి సంబంధించిన శాఖల వారి, గ్రామసభల్లో ప్రజలు ఏమైతే ప్రస్తావించారో వారికి ఇంకా విపులముగా, అర్థమయ్యేలా ప్రచారం చేసి అవగాహన కల్పించాలన్నారు. తదుపరి సమావేశమునకు గ్రౌండ్ లెవెల్ లో ఈ ఎస్ జెడ్ పై ప్రజలకు ఉన్న సందేహాలు నివృత్తి చేసి,వారి యొక్క సూచనలు, ఇబ్బందులు తెలుసుకుని రిపోర్టు రూపంగా సమర్పించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, అధికారులను ఆదేశించారు. తదుపరి సమావేశం నకు సంబంధిత శాఖల జిల్లాస్థాయి, మండలస్థాయి అధికారులతో నిర్వహించి అనంతరం తుది నిర?యం తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కె. ప్రవీణ్ కుమార్ రెడ్డి, పశ్చిమగోదావరి జిల్లా డిఎఫ్ఓ ఆశా కిరణ్, ఏలూరు వైల్డ్ లైఫ్ డి ఎఫ్ ఓ బి.విజయ, ఇంచార్జ్ డిపిఓ వై.దోసి రెడ్డి, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, జిల్లా మత్స్య శాఖ అధికారి కె.ఎస్.వి నాగలింగచార్యులు, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి కె.మురళీకృష?, జిల్లా విద్యుత్ శాఖ అధికారి ఏ.రఘునాథ్ బాబు, జిల్లా గ్రౌండ్ వాటర్ అధికారి కె.గంగాధర్ రావు, డ్రైన్స్ ఈ ఈ సి.హెచ్ సత్యనారాయణ, ఫారెస్ట్ రేంజ్ అధికారి కె.వి.రామలింగా చార్యులు, ఆకివీడు, గణపవరం కాళ్ల, ఉండి, పెంటపాడు,మండలాల తాసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం..

**సమస్యల పరిష్కారానికై ప్రత్యేక శ్రద్ధ వహిస్తా: ఎమ్మెల్యే సత్యానందరావు**



**రావులపాలెం చీఫ్ బ్యూరో మే 23 పల్లె వెలుగు** ప్రజల సమస్యలకు సరైన పరిష్కార వేదిక ప్రజాదర్బార్ అని, ప్రజా సమస్యల సత్వర పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.రావులపాలెం క్యాంపు కార్యాలయం వద్ద సత్యానందరావు ప్రజాదర్బార్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలకు నేరుగా పరిష్కారం మార్గం చూపేందుకు ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తానని తెలిపారు.నేడు నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో 163 వినతులు వచ్చినట్లు తెలిపారు.సమస్యలను బట్టి వాటి పరిష్కార సమయం ఉంటుందని అన్నారు.ప్రజలు ఇచ్చిన సమస్యల వినతులు పరిష్కారం అయ్యే వరకు వాటిపై నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని ఎమ్మెల్యే సత్యానందరావు తెలిపారు.

# పీఎం శ్రీ క్రింద చేపట్టిన నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయండి

**జూన్ 6వ తేది నాటికి పెండింగ్ పనులు పూర్తి కావాలి**

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

నంద్యాల, మే, 23 , పల్లె వెలుగు పిఎంశ్రీ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకం క్రింద జిల్లాలో 40 పాఠశాలల్లో నిర్మిస్తున్న రసాయన ప్రయోగశాల, ప్లే గ్రౌండ్స్, లైబ్రరీ, కిచెన్ గార్డెన్స్ తదితర నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకరావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పిఎంశ్రీ స్కూల్స్ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) క్రింద చేపట్టిన నిర్మాణాలపై ఎంఈఓలు, ప్రధాన ఉపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సమగ్ర శిక్ష ఎపిసి ప్రేమాంత్ కుమార్, డిఈఓ జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో పీఎం శ్రీ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) క్రింద మొదటి విడత కింద 28 పాఠశాలలు, రెండో విడత కింద 12 పాఠశాలల్లో రసాయన ప్రయోగశాల, ప్లే గ్రౌండ్స్, లైబ్రరీ, ఆర్ఓ ప్లాంట్లు, కిచెన్ గార్డెన్స్ తదితర 144 పనులు మంజూరయ్యాయన్నారు. మొదటి విడతలో 28 పాఠశాలల్లో ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణాలను తనిఖీ చేసి నాణ్యతను పరిశీలించాలన్నారు. పెండింగ్లో ఉన్న నిర్మాణ పనులు జూన్ 6వ తేది నాటికి పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. పాఠశాలలో నిర్మించిన రసాయన ప్రయోగశాల గోడల మీద రసాయనాల పేర్లతో కూడిన పెయింటింగ్స్ వేయించాలన్నారు. అదే విధంగా ప్లే గ్రౌండ్స్ నిర్మించే సమయంలో చాలా జాగ్రత్తగా నిర్మాణాలను చేపట్టాలన్నారు. కిచెన్ గార్డెన్స్ కు సంబంధించి ఫెన్సింగ్ పూర్తయిందని విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఇందుకు హార్టికల్చర్ సిబ్బందిని వినియోగించు కోవాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణ పనులపై జూన్ 6వ తేదీన పునః సమీక్షిస్తానని అప్పటిలోగా పనులన్నీ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. ర్యాంపు నిర్మాణాలకు మూడు రోజులు, వర్షపు నీటి నిల్వ కుంటలు, టాయిలెట్స్ ను వారం రోజుల్లో నిర్మించే అవకాశం ఉందని నాణ్యతలో రాజీ పడకుండా 15 రోజుల్లో పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కూడా స్కూల్ కమిటీ వారిని సమన్వయం చేసుకుంటూ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.



# ఆర్టీసీ బస్టాండ్ లలో మెరుగైన వసతులు కల్పించండి

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

నంద్యాల, మే 23, పల్లె వెలుగు– జిల్లా పరిధిలోని 7 ఆర్టీసీ బస్టాండ్ లలో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి డిపో మేనేజర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ ఛాంబర్ నుండి ఆర్టీసీ బస్సు డిపో మేనేజర్లతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బస్టాండ్లలో వసతుల కల్పనపై సమీక్షించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న ఏడు బస్టాండ్ లలో ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని డిపో మేనేజర్లను ఆదేశించారు. ప్రతిరోజూ దాదాపు 1, 20,000 వేల మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణిస్తుంటారని ...



బస్టాండ్ లలో అందుకు తగ్గ వసతులను ఏర్పాటు చేయాలని %ణూూ, ఱ×మీూ% లను కలెక్టర్ ఆదేశించారు. ప్రతీ బస్టాండ్ లో త్రాగు నీటి సౌకర్యం, పరిశుభ్రమైన టాయిలెట్స్ సౌకర్యం తదితర స మెరుగైన సదుపాయాలను కల్పించాలని కలెక్టర్ ఆదేశించారు. పెద్ద బస్టాండ్లలో వాటర్ బబుల్స్ అవసరానికి తగినట్లు అధిక ప్రదేశాలలో ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి బస్టాండ్ ఆవరణను పరిశుభ్రంగా వుంచాలని డిపో మేనేజర్లను సూచించారు. బస్టాండ్ లలో నిరుపయోగంగా ఉన్న వ్యక్తిగత మరుగుదొడ్లను మరమ్మతులు చేయించి వినియోగంలోకి తీసుకురావాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రయాణికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి అందుకు తగ్గ మౌలిక వసతులు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో నంద్యాల ఆర్టీసీ రీజనల్ మేనేజర్ రజియా సుల్తానా, డిపో అధికారి నిర్మల తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం పూర్తిగా అరికట్టేందుకు విస్తృతంగా అవగాహనా కార్యక్రమాలు చేపట్టాలి



**జూన్ ఒకటవ తేదీ నుండి 26 వ తేదీ వరకు కార్యక్రమాల నిర్వహణ**

**జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాషా**

కర్నూలు , పల్లె వెలుగు....జిల్లాలో మాదకద్రవ్యాల వినియోగం పూర్తిగా అరికట్టేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో నషా ముక్త్ భారత్ అభియాన్ అమలుపై సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వము నషా ముక్తభారత్ అభియాన్ పథకం ద్వారా ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. 13 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల పిల్లలు మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు అధ్యయనాల్లో తేలినందున, పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అలాగే గ్రామస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు జరగాలని కలెక్టర్ తెలిపారు. బస్టాండ్ లు, రైల్వే స్టేషన్ లలోనూ రాత్రి సమయాల్లో పార్కులు , ఓపెన్ ప్లేసెస్ , ఫ్లై ఓవర్ల లాంటి ప్రదేశాలలో కూడా ఉంటారని, వారిపై గట్టిగా నిఘా పెట్టి వారిని రిహాబిలిటేషన్ సెంటర్ లకు తరలించి చికిత్స అందించే విధంగ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. మత్తు పదార్థాలను వినియోగించే వారిని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో ప్రత్యేక వార్డులో ఉంచి వారికి, మంచి వైద్య సౌకర్యాలు, కౌన్సిలింగ్ చేసి వారిని తిరిగి మత్తుపదార్థాల వైపు వెళ్ళకుండా చర్యలు తీసుకోవాలని జి జి హెచ్ సూపరింటెండెంట్ ను ఆదేశించారు. మత్తు పదార్థాలు వాడుతున్న వారికి వాటి నుండి విముక్తి పొందే చర్యల్లో భాగంగా యోగా , ఫుట్ బాల్, వాలీబాల్ క్రీడలలో పోటీలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాల్సిందిగా డిఎస్ డి ఓను ఆదేశించారు. జూన్ 1 వ తేదీ 7 వ తేదీ వరకు పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని, ఇందులో ఎన్ ఎస్ ఎస్ , స్కౌట్స్ , ఎన్ సిసి , యూనివర్సిటీ, కాలేజీ విద్యార్థులు కూడా పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని, అలాగే వర్క్ షాప్ లు కూడా నిర్వహించాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 8వ తేదీ నుండి జూన్ 14 వ తేదీ వరకు వాల్ పెయింటింగ్స్, పోస్టర్లు తయారు చేయించి యూనివర్సిటీలు, కాలేజీలు, స్కూళ్లలో విస్తృతంగా ప్రచారం చేయాలని కలెక్టర్ జిల్లా విద్యా శాఖాధికారిని ఆదేశించారు. జూన్ 15 వ తేదీ నుండి జూన్ 21 వ తేదీ వరకుల%శ్రీ చర్చలు , కాంపిటీషన్స్, సెమినార్లు, వెబ్ నార్ లు నిర్వహించాలని ఆర్ఐఓ , డి వి ఈ ఓ ను ఆదేశించారు. జూన్ 22వ తేదీ నుండి జూన్ 26 తేదీ వరకు కర్నూలు మున్సిపల్ కమిషనర్ ,కమ్యూనిటీ మెంబర్స్ , స్వఛ్ఛంద సంస్థల ద్వారా అవగాహన ర్యాలీలు, సంతకాల సేకరణ, బైక్ ర్యాలీలు తదితర కార్యక్రమాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. జూన్ 26 వ తారీకున ప్రతి కార్యాలయంలో, ప్రతి స్కూల్, కాలేజీ యూనివర్సిటీలో మత్తుపదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఏడి డిజేబుల్డ్ రయీస్ ఫాతిమా, లీగల్ సెల్ అడ్వకేట్ హేమలత, మెప్మా పీడీ నాగ శివలీల ,జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ ఓ డాక్టర్ శాంతి కళ ,ఐ సి డి ఎస్ పి డి నిర్మల, డిఇఓ శామ్యూల్ పాల్, డిఎస్పి బాబు ప్రసాద్, హాస్పిటల్స్ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాసులు, డి ఆర్ డి ఎ పి డి రమణారెడ్డి ,ఏపిడి శ్రీధర్, డి వి ఈ ఓ సురేష్ బాబు, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రాజశేఖర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పీఎం శ్రీ క్రింద చేపట్టిన నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేయండి

**-జూన్ 6వ తేది నాటికి పెండింగ్ పనులు పూర్తి కావాలి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

నంద్యాల ప్రతినిధి. మే 23 . పల్లె వెలుగు ):పిఎంశ్రీ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) పథకం క్రింద జిల్లాలో 40 పాఠశాలల్లో నిర్మిస్తున్న రసాయన ప్రయోగశాల, ప్లే గ్రౌండ్స్, లైబ్రరీ, కిచెన్ గార్డెన్స్ తదితర నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకరావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పిఎంశ్రీ స్కూల్స్ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) క్రింద చేపట్టిన నిర్మాణాలపై ఎంఈఓలు, ప్రధాన ఉపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సమగ్ర శిక్ష ఎపిసి ప్రేమాంత్ కుమార్, డిఈఓ జనార్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ జిల్లాలో పీఎం శ్రీ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) క్రింద మొదటి విడత కింద 28 పాఠశాలలు, రెండో విడత కింద 12 పాఠశాలల్లో రసాయన ప్రయోగశాల, ప్లే గ్రౌండ్స్, లైబ్రరీ, ఆర్ఓ ప్లాంట్లు, కిచెన్ గార్డెన్స్ తదితర 144 పనులు మంజూరయ్యాయన్నారు. మొదటి విడతలో 28 పాఠశాలల్లో ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణాలను తనిఖీ చేసి నాణ్యతను పరిశీలించాలన్నారు. పెండింగ్లో ఉన్న నిర్మాణ పనులు జూన్ 6వ తేది నాటికి పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీర్లను ఆదేశించారు. పాఠశాలలో నిర్మించిన రసాయన ప్రయోగశాల గోడల మీద రసాయనాల పేర్లతో కూడిన పెయింటింగ్స్ వేయించాలన్నారు. అదే విధంగా ప్లే గ్రౌండ్స్ నిర్మించే సమయంలో చాలా జాగ్రత్తగా నిర్మాణాలను చేపట్టాలన్నారు. కిచెన్ గార్డెన్స్ కు సంబంధించి ఫెన్సింగ్ పూర్తయిందని విద్యా సంవత్సరం ప్రారంభమయ్యేలోగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలన్నారు. ఇందుకు హార్టికల్చర్ సిబ్బందిని వినియోగించు కోవాలని కలెక్టర్ సూచించారు. నిర్మాణ పనులపై జూన్ 6వ తేదీన పునః సమీక్షిస్తానని అప్పటిలోగా పనులన్నీ పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. ర్యాంపు నిర్మాణాలకు మూడు రోజులు, వర్షపు నీటి నిల్వ కుంటలు, టాయిలెట్స్ ను వారం రోజుల్లో నిర్మించే అవకాశం ఉందని నాణ్యతలో రాజీ పడకుండా 15 రోజుల్లో పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కూడా స్కూల్ కమిటీ వారిని సమన్వయం చేసుకుంటూ నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.



# ప్రకృతి వ్యవసాయంపై క్షేత్ర పరిశోధన

చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు మే 23 : కుప్పం నియోజకవర్గం, చీకులపల్లి గ్రామంలో ప్రక ృతి వ్యవసాయదారుడు జి క ృష?మూర్తికి చెందిన ప్రక ృతి వ్యవసాయ క్షేత్రాన్ని విప్రో కంపెనీ ప్రతినిధి అన్వర్ పరిశీలించారు. విప్రో కంపెనీ ప్రతినిధులు ప్రకృతి వ్యవసాయ పొలంలో సమీక ృత వ్యవసాయం, ఏటీఎం, ఏ గ్రేడ్ పద్ధతులలో కూరగాయల సాగు, ఎన్పీఎం షాప్ పద్ధతులు వీక్షించారు. విప్రో ప్రతినిధి అన్వర్, కుప్పం వ్యవసాయ అధికారి అమ ృతవల్లి ప్రక ృతి వ్యవసాయ దారుడైన జి క ృష?మూర్తిని అభినందించారు. కుప్పం వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ... ప్రక ృతి వ్యవసాయదారుడైన జి క ృష?మూర్తిని ఆదర్శంగా తీసుకొని ప్రక ృతి వ్యవసాయం చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో విప్రో కంపెనీ ప్రతినిధి అన్వర్, శివ కార్తీక్, వ్యవసాయ అధికారి అమ ృతవల్లి, ప్రక ృతి వ్యవసాయ సిబ్బంది, ఫార్మర్ సైంటిస్టులు రైతులు తదితరులు పాల్గొన్నారు.



## వైభవంగా శ్రీదేవి భూదేవి సమేత మద్దిలేటీ నరసింహ స్వామి కళ్యాణం.



బేతంచెర్ల మే22 (పల్లె వెలుగు ). బేతంచెర్ల మండలం ఆర్ఎస్. రంగాపురం గ్రామ శివారులో వెలసి ఉన్న శ్రీ మద్దిలేటయ్య క్షేత్రంలో వైశాఖ మాసం బహుళ ఏకాదశి పర్వదినం ను పురస్కరించుకొని శుక్రవారం నాడు శ్రీ మద్దిలేటీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ఉపకమిషనర్ రామాంజనేయులు ఆధ్వర్యంలో వేదంపండితులు జ్వాలా చక్రవర్తి,కళ్యాణ చక్రవర్తి వేద మంత్రోచ్చరణములతో శ్రీదేవి, భూదేవి సమేత మద్దిలేటీ నరసింహ స్వామి కళ్యాణం వైభవంగా నిర్వహించడం జరిగింది, అర్చక బ ృందం తోపాటు, ఆలయ కమిటి సభ్యులు, దేవాలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు. ఈ కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న వారికి స్వామి అమ్మవార్ల తీర్థ ప్రసాదములు అందజేశారు.

## కురువ సంఘం ఆధ్వర్యంలో పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు పురస్కారాలు అందజేత..



పల్లె వెలుగు దినపత్రిక గడివేముల కర్నూలు జిల్లా కురువ సంఘం ఆధ్వర్యంలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఉమ్మడి కర్నూలు జిల్లా కురువ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు అందించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీ నాగరాజు , 134 మంది విద్యార్థులకు జ్ఞాపికలను, నగదు బహుమతులను అందజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థి గడివేముల మండలం బూజునూరు గ్రామానికి చెందిన ఎం పూజిత అనే విద్యార్థి పాములపాడు ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో 600/588 మార్కులు సాధించిన విద్యార్థికి ఉమ్మడి జిల్లాల కురువ సంగం ఆధ్వర్యంలో జ్ఞాపికను పురస్కారం అందుకోవడం ఎంతో సంతోషంగాఉందని ఇంతటి మార్కులు సాధించడానికి కారణమైన స్కూలు యాజమాన్యానికి తల్లి రమణమ్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్లు శ్రీనివాసులు, రామక ృష్ణ వెంకటరాముడు , కురువ సంఘం నాయకులు, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నవధాన్యాల సాగు భూసారం బాగు



సి బెళగల్ పల్లె వెలుగు మే 23 సి.బెళగల్ మండల పరిధిలోని పోలకల్ గ్రామంలో మండల వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ ఆధ్వర్యంలో రైతు మధుసూదన్ రెడ్డి 3 ఎకరాల పొలంలో ప్రి మన్సూన్ డ్రై షోయింగ్ ( పిఎండిఎస్ ) పద్ధతిలో నవధాన్యాల సాగు చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి మల్లేష్ కుమార్ మాట్లాడుతూ నవధాన్యాల సాగు చేయడం వల్ల భూసారం పెరుగుతుందని అన్నారు. అలాగే సేంద్రియ కర్బనం, వానపాములు వ ృద్ధి చెందుతాయని, అలాగే జీవవైవిద్యం పెరుగుతుందని అన్నారు. కావున రైతులందరూ వారికున్న పొలాలలో నవధాన్యాల సాగు చేసి పచ్చి రొట్టె ఎరువులుగా కలియ దున్నుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రక ృతి వ్యవసాయ మండల ఇంచార్జ్ రవిసాగర్,యూనిట్ ఇంచార్జ్ లు శేఖర్,వెంకటేష్,విఏఏ ఊర్మిల,ఐసీఆర్పీ లు పరుశరాముడు,వీర శేఖర్, మోడల్ మేకర్ ఉరుకుందు మరియు రైతులు పాల్గొన్నారు.

## ఉత్సాహభరితంగా సాగుతున్న కళారాధన వేసవి శిక్షణ శిబిరాలు



నంద్యాల ప్రతినిధి. మే 23 .పల్లె వెలుగు ):కళారాధన సాంస్క ృతిక సంస్థ నంద్యాల ఆధ్వర్యంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స ృజనాత్మక, సాంస్క ృతిక శాఖ సహకారంతో మే 1వ తేదీ నుండి నిర్వహిస్తున్న 24 వ "కళా సాధన "లలిత కళలు, మార్షల్ ఆర్ట్స్ క్రీడల వేసవి ఉచిత శిక్షణా శిబిరం ఉత్సాహ పూరితమైన వాతావరణంలో కొనసాగుతున్నాయి.ప్రతిరోజు ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు దాదాపు 400 మంది బాల బాలికలు, యువత 30 మంది శిక్షకుల ఆధ్వర్యంలో వివిధ అంశాలలో కెఎన్ఎమ్ పురపాలక పాఠశాల ఆవరణలో శిక్షణ పొందుతున్నారు.ఆహ్లాదపరిచే శాస్త్రీయ న ృత్యాల శిక్షణ ఒకవైపు, ఉల్లాసంగా సాగుతున్న ఆధునిక న ృత్య శిక్షణ మరొకవైపు, శాస్త్రీయ సంగీతంలో మెలకువలు నేర్చుకుంటు తమ గాన కళ ను మెరుగు పరుచుకుంటున్న బాలలు, తమ కుంచెలతో రంగు రంగుల బొమ్మలు వేస్తున్న చిన్నారులు, వ్యర్థాలతో ఉపయుక్తమైన అలంకరణలు తయారు చేస్తూ తమ స ృజనాత్మక శక్తి కి మెరుగులు పెడుతున్న బాలికలు, చీరలపై పెయింటింగ్ నేర్చుకుంటున్న మహిళలు, సంస్క ృత శ్లోకాలు, తెలుగు పద్యాలు నేర్చుకుంటున్న విద్యార్థులు, చదరంగంలో మెలకువలు నేర్చుకునే క్రీడాకారులు, కరాటే, టైక్వాండో మార్షల్ క్రీడలలో ఆత్మరక్షణ నైపుణ్యాలు నేర్చుకుంటున్న బాల బాలికలతో శిక్షణ శిబిరం కళ కళ లాడుతున్నదని కళారాధన అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ మధుసూదనరావు, డాక్టర్ రవి క ృష? ,కార్యనిర్వాహక కార్యదర్శి మరియు క్యాంపు కోఆర్డినేటర్ పత్తి రంగనాథ్ తెలిపారు. కళారాధన గత పాతిక సంవత్సరాలుగా ఒక కరోనా సమయంలో తప్పించి క్రమం తప్పకుండా ప్రతి ఏట ఈ శిబిరాలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఇటీవలి కాలం లో బాలలు సెల్ ఫోన్ మరియు సోషల్ మీడియా కు ఆకర్షితులై సమయాన్ని వ ృధా చేసుకుం టున్నారని, ఈ శిక్షణా శిబిరాలు పిల్లలను ఆ దారి నుండి మళ్లించి వారిలో ఉన్న స ృజనాత్మక శక్తుల్ని ప్రోత్సహించడానికి, వెలికితీయడానికి ఈ శిబిరాలు తోడ్పడుతున్నాయని తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.నెల రోజుల శిక్షణ తర్వాత ముగింపు ఉత్సవం మున్సిపల్ టౌన్ హాల్లో నిర్వహిస్తామని, శిక్షణ పొందిన బాలబాలికల సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేస్తామని అందుకు అవసరమైన మేకప్, దుస్తులు, లైటింగ్, సెట్టింగులు అన్ని కళారాధన ఏర్పాటు చేస్తుందని, శిక్షణ పొందిన వారి నుండి ఎటువంటి రుసుము తీసుకోకుండా శిక్షణ శిబిరాలు, ముగింపు ఉత్సవం నిర్వహిస్తున్నామని తెలిపారు.పాల్గొన్న వారందరికీ ప్రశంసా పత్రా లు అందజేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంస్కృతిక శాఖ సహకారం అందిస్తున్నదని,కళారాధన తరపున రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియ జేశారు.



# ముందస్తు అరెస్టులు సరికావు

## కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శి గణపతి...

నాగల్ గిద్ద మండలం మే/23/ పల్లె వెలుగు) నాగల గిద్ద మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతున్న గణపతి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో. గురువారం పర్యటన నేపథ్యంలో పోలీసులు ముందస్తుగా సిపిఎంతో పాటు ప్రజా సంఘాల నాయకులను ముందస్తు అరెస్టు చేయడం సరికాదని జిల్లా కెవిపిఎస్ సహాయకార్యదర్శి గణపతి అన్నారు శుక్రవారం ఆయననాగలగిద్ద మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజా సమస్యల పట్ల నిరంతరం పోరాడుతున్న సిపిఎం పార్టీ నాయకులతో పాటు ప్రజాసంఘాల నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం సరికాదన్నారు వెంటనే విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు



## సైనిక్ స్కూల్లో బాలాజీ విద్యార్థుల ప్రభంజనం



మూడు జిల్లా బ్యూరో( పల్లె వెలుగు ) మే 23 : ములుగు జిల్లా కేంద్రంలోని బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్లో 8వ తరగతి చదువుతున్న ఇద్దరు విద్యార్థులు బైరి సహర్ష్ %ం/శీ% ప్రశాంత్, నల్ల క ృష? చైతన్య %బా%/0 రాజేందర్ సైనిక్ స్కూల్ లో ప్రవేశం పొందారు. అందుకుగాను బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి గారు విద్యార్థులను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలగాని రజనీకాంత్ గారు మాట్లాడుతూ నిరంతర క ృషి,పట్టుదల వల్లనే ఈ సైనిక్ స్కూల్లో బాలాజీ ప్రభంజనం జరిగిందని చెప్తూ పిల్లలను అభినందించారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు సైన్స్ టీచర్ సుక ృత,ఇంగ్లీష్ టీచర్ సురేష్, మ్యాథ్స్ టీచర్స్ రాకేష్ శర్మ, రంజిత్ రెడ్డి,సోషల్ టీచర్ రతన్ సింగ్, ఇంటెలిజెన్స్ పూరే?ందర్ గార్లను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బ ృందం,తదితరులు పాల్గొన్నారు

## నేడు జరిగే ఎం ఆర్ పి ఎస్ అనుబంధ సంఘాల సదస్సును విజయవంతం చేయాలి

### ఎం ఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షుడు మడి పెల్లి శ్యాం బాబు మాదిగ



ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు మే 24: నేడు వరంగల్ లో జరిగే ఎం ఆర్ పి ఎస్ అనుబంధ సంఘాల సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎం ఎస్ పి ములుగు జిల్లా అధ్యక్షుడు మడి పెల్లి శ్యాం బాబు మాదిగ పిలుపునిచ్చారు. శుక్రవారం ములుగు జిల్లా కేంద్రంలోని ఎస్సీ కాంప్లెక్స్ ఆవరణలో ఎంఆర్ పి ఎస్ ములుగు మండల అధ్యక్షుడు కోతి కార్తీక్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మడి పెల్లి శ్యాం బాబు మాదిగ మాట్లాడు తూ 24న హన్మకొండ లో జరిగే సమావేశంలో ఎం ఆర్ పి ఎస్ భవిష్యత్ కార్యాచరణ ను ప్రకటిస్తామని తెలిపారు. ఈ సదస్సుకు ములుగు జిల్లా నుండి పెద్ద సంఖ్యలో అన్ని మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు, ఎం ఎస్ పి, ఎం ఆర్ పి ఎస్ కార్యకర్తలు తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో ఎం ఎస్పీ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మరాఠీ రవీందర్ మాదిగ, ఎం ఆర్ పి ఎస్ ములుగు మండల అధ్యక్షుడు కోతి కార్తీక్ మాదిగ, ఎం ఎస్ పి మండల అధ్యక్షుడు దూ డపాక రాజు, వి హెచ్ పి ఎస్ ములుగు జిల్లా నాయకులు చిగురు దేవేందర్ బొచ్చు సమ్మయ్య, నక్క రాజు, అంబాల రాజు మాదిగ పాల్గొన్నారు.

## మే 26న ములుగు కేంద్రం లో జరుగు ఊరేగింపును జయప్రదం చేయండి.

### జిల్లా రైతు కూలి సంఘం పిలుపు.

ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు మే 23 ) ములుగు జిల్లా కేంద్రంలోమే 26కార్యక్రమం కోసం సమావేశం జరిగింది రైతుకూలీ సంఘం ఉమ్మడివరంగల్ జిల్లానాయకులు మండల యుగేందర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... మోడీప్రభుత్వం రైతంగాన్నీ నిర్వీర్యంచేసే విధానాలను అవలంబిస్తుంది. రైతులను కార్పొరేట్ సంస్థలకు బానిసలుగా మార్చేనల్ల చట్టలను అమలు చేయబోతుంది. పండించిన పంటలకు మద్దతు ధర ఈరోజు అందనిద్రాక్ష అయింది. గతంలో రద్దుచేసిన వ్యవసాయక నల్ల చట్టలను మరో రూపంలో తీసుకు రావడానికి అనేక కుయుక్తులు పన్నుతుంది. ముఖ్యంగా దేశసంపదల తరలింపులో మానవహననం ఆపరేషన్ కాగర్ పేర కొనసాగుతుంది. ఆపరేషన్ కాగర్ కు వ్యతిరేకంగా మే 26న ములుగు జిల్లా కేంద్రంలో , ఏ ఐ కే ఎం కె ఎస్ , రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో జరుగుర్యాలీ నీ జయప్రదం చేయాలనీ రైతుకూలీ సంఘం (%=జూ%)పిలుపునిస్తుందాన్నారు.

బీజపూర్ నారాయణపూర్ అడవిలో జరిగింది ముమ్మటికి బూటకపు ఎన్కౌంటర్ అని స్పష్టం చేస్తున్నాం సిపిఐ మావోయిస్టు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ నంబాల కేశవరావు తో పాటు 26మందిని క్రూరంగా చంపివేసిన మోడీ, అమిత్ షా ల నరహంతక చర్యలను ప్రజలు ప్రజాస్వామిక వాదులు ఖండించాలని కోరుతున్నాం అన్నారు.ఆపరేషన్ కాగర్ ను రద్దుచేయాలి. కేంద్రం తక్షణమే శాంతి చర్చలు జరుపాలి, మధ్య భారత్ లోమొహరించిన సాయుధ పోలీస్ బలగాలను వెనక్కి రప్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో%ఎష్ట్ర% నరేందర్, చంద్రిగిరి శంకర్, బుల్లెట్ వెంకన్న ముంజల బిక్షపతి,పెండ్యామ్ రాజేందర్ ఎల్. అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపి కవిత.



కేసముద్రం, మే 23(పల్లె వెలుగు): శుక్రవారం కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని, అమీనాపురం శివారులోని కేజికేఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ వేడుకలో మహబూబాబాద్ మాజీ ఎంపీ, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. కల్వల గ్రామానికి చెందిన మాందాటి వెంకటరెడ్డి-కళావతి దంపతుల కుమార్తె మనీషా రాఘవేందర్ రెడ్డిల వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ అధ్యక్షురాలు మాలోత్ కవిత వెంట బారాస నాయకులు లింగాల పిచ్చయ్య, ముత్యాల శివకుమార్, సింగంశెట్టి ఏకాంతం, చీకటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మ ృతిచెందిన ఎంఎల్ఏ పిఆర్ఓ నరేష్ మాత ృమూర్తి.

### నివాళులర్పించిన ఎంఎల్ఏ మురళీ నాయక్.



కేసముద్రం, మే 23(పల్లె వెలుగు): కేసముద్రం మండలం పీక్ల తండా గ్రామానికి చెందిన ఎమ్మెల్యే పిఆర్ఓ గుగులోతు నరేష్ తల్లి గుగులోతు బిక్కీ శుక్రవారం అనారోగ్యంతో మ ృతిచెందగా, బిక్కి పార్థివ దేహానికి మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, డిసిసి ఉపాధ్యక్షుడు అంబటి మహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వీరన్న, మాజీ పిఎసిఎస్ చైర్మన్ బండారు వెంకన్న, మాజీ ఉపసర్పంచ్ బానోత్ వెంకన్న, తరాల సుధాకర్, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.



## పలు వివాహ వేడుకల్లో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన సమ్మి గౌడ్



కేసముద్రం, మే 23( పల్లె వెలుగు ): కేసముద్రం మండల కేంద్రం లోని పలు ఫంక్షన్ హాల్, వివిధ గ్రామాలలో శుక్రవారం జరిగిన వివాహ వేడుకల్లో గోప డివిజన్ అధ్యక్షుడు, సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు, మండల కాంగ్రెస్ నాయకులు చిలువేరు సమ్మయ్య గౌడ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. బిచ్చానాయక్ తండాలో రీతిక-ఈశ్వర్, కేజికేఎస్ ఫంక్షన్ హాల్ లో మనీషా రెడ్డి - రాఘవేంద్ర రెడ్డి, హరిహర గార్డెన్ లో సాయి కిరణ్ - మౌనిక లను మండల నాయకులతో కలిసి ఆశీర్వదించి, నూతన వధూవరులను వారి దాంపత్య జీవితం నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని, ఆ దేవుడి ఆశీస్సులు వారిపై మెండుగా ఉండాలని కోరుకున్నారు. ఆయా వివాహ వేడుకల్లో బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, బండారు దయాకర్, దామరకొండ ప్రవీణ్, మోడెం రవీందర్ గౌడ్, కన్నె యాకయ్య, బట్టు శ్రీను, ఎర్రంశెట్టి అశోక్, వెంకన్న, కొండేటి కళాధర్, వాంకుడోత్ రాజా నాయక్, విహోఏలు తీగల సునీత, మేడి లక్ష్మి, లావణ్య, మాందాటి యాకూబ్ రెడ్డి, మనోజ్ కుమార్, సాయి, తదితరులు పాల్గొన్నారు.



## అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు సిరివెల్ల మేజర్ పంచాయతీ :- ఈఓ అశ్వని కుమార్



శిరివెళ్ల :- మండల కేంద్రమైన శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు శానిటేషన్ పనులు ముమ్మరంగా చేపట్టినట్లు శిరివెళ్ల మేజర్ గ్రామపంచాయతీ ఈవో అశ్విని కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శివాలయం వెనుక వెంకటేశ్వరపురం వెళ్లే వస్తా రామాలయం గుడి వద్ద సలాదిపేట సబ్ రిజిస్టర్ ఆఫీస్ వెళ్లే 3 దావల రస్తా వద్ద డ్రైనేజీ క్లీనింగ్ పనులు సర్పంచ్ లక్కాకుల సాలమ్మ చంద్ర ఆధ్వర్యంలో చేపట్టినట్లు ఈవో తెలియ జేశారు. ప్రస్తుతం కురుస్తున్నటువంటి వర్షాల కారణంగా అంటువ్యాధులు ప్రబలకుండా వరుసపు నీరు నివాస లోతట్టు ప్రాంతాల్లో నిలువకుండా ముందు జాగ్రత్త చర్యగా తగిన చర్యలు చేపట్టామని అన్నారు. పారిశుద్ధ్య కార్మికులతో సాధ్యం కాని ఏరియాలో యంత్రంతో ముళ్లపదలు పిచ్చి మొక్కలను తొలగించామని అశ్వని కుమార్ స్పష్టం చేశారు. పనులుతమకు గారు కాలుష్యంపై సమరం చేపట్టారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన స్వఛ్ ఆంధ్ర స్వఛ్ దివస్ కార్యక్రమంలో భాగంగా ఆయా వీధులలో ఉన్నటువంటి డ్రైనేజీ కాలువల్లో పేరుకుపోయిన చెత్తాచెదారం మురికినీరు తొలగించామని అన్నారు. డ్రైనేజీ కాలువలల్లో ప్రవాహానికి అడ్డంకిగా మారిన ప్లాస్టిక్ కవర్లు ఇతర వ్యర్థ పదార్థాలు చెత్తాచెదారం ప్రక్షాళన దిశగా జెసిబి సహాయంతో ట్రాక్టర్ల ద్వారా ఊరికి దూరంగా ఉన్న డంప్ యార్డు కు తరలించామన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణను ద ృష్టిలో పెట్టుకొని దోమల ఉత్పత్తిని నియంత్రించేందుకు మలేరియా పరాన్న జీవులను నిర్మూలించేందుకు పారిశుద్ధ్య నివారణ కార్యక్రమాలు చేపట్టినట్లు ఈఓ అశ్వని కుమార్ పేర్కొన్నారు. డ్రైనేజీలతోపాటు నివాసాల ముందు ఉన్నటువంటి లాలీ కాలువలలో చెత్తాచెదారం ప్లాస్టిక్ కవర్లు వేస్తే ప్రభుత్వం చట్టపరమైనటువంటి జరిమానాలు విధిస్తుందని గ్రామ ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ సందరరేగా గ్రామ పంచాయతీ సూచించిన తొట్లల్లో గాని కూడళ్లలో గాని వ్యర్థ పదార్థాల నిలువలు వేస్తే వాటిని గ్రామపంచాయతీ శానిటేషన్ సిబ్బం ది సేకరించి గ్రామానికి దూరంగా తరలిస్తున్నామని అన్నారు. డ్రైనేజీ మరియు లాలి కాలువల్లో చెత్తాచెదారం ప్లాస్టిక్ కవర్లు వేయకుండా స్వచ్ఛంధ్ర స్వచ్ఛ ధీవస్ కు సహకరించాలని కోరారు.

## గంగమ్మ పూజా కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే టిడిపి నాయకులు.



పాములపాడు మీ 23 పల్లె వెలుగు:- పాములపాడు మండలంలోని, మిట్టకందాల గ్రామంలో మాజీ సర్పంచ్ జి. హరిప్రసాద్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన గంగమ్మ పూజా కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర. శివానందరెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, టిడిపి సీనియర్ మాండ్ర.సురేంద్ర నాథ్ రెడ్డి లు పాల్గొనడంజరిగింది. అనంతరం పాములపాడు మండల టిడిపి నాయకులు జి.హరిప్రసాద్ యాదవ్, జి.మంజుల దంపతులు ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమంలో నంద్యాల పార్లమెంట్ టిడిపి ఇన్చార్జ్ మాండ్ర శివానందరెడ్డి, ఎమ్మెల్యే గిత్త.జయసూర్య, సీనియర్ నాయకులు మాండ్ర.సురేంద్రనాథ్ రెడ్డి, రాష్ట్ర యాదవ కార్పొరేషన్ డైరెక్టర్ కడియం.వెంకటేశ్వర్లు యాదవ్, కడియం.సుబ్బయ్య, కడియం.వేణుగోపాల్, కే.పుల్లన్న యాదవ్, సబ్ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్- ఎస్.షరాద్దీన్ అలి, మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబండి.అంకన్న, సోషల్ మీడియా ప్రతినిధి దక్కా.శ్రీకాంత్, తదితర నాయకులు పాల్గొని విందు భోజనం చేయడం జరిగింది. మిట్టకందాల గ్రామంలో జరిగిన గంగమ్మ, సుంకళా పరమేశ్వరి, తదితర దేవతల జాతరకు నందికొట్కూరు రూలర్ సీఐ సుబ్రహ్మణ్యం, పాములపాడు ఎస్సై- కే.సురేష్ బాబు, జూపాడుబంగ్లా ఎస్సై-లక్ష్మీనారాయణ యాదవ్, ఏఎస్ఐ-యేసయ్య, పోలీస్ కానిస్టేబుల్ లు రసూల్, ఏ.ఖాజా, పి.చెన్నయ్య, పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.

## మండల వైసీపీ సోషల్ మీడియా విభాగం అధ్యక్షులుగా సాయిక ృష్ణ



పాములపాడు మే 23 పల్లె వెలుగు-: పాములపాడు మండల వైసీపీ సోషల్ మీడియా విభాగం అధ్యక్షులుగా సాయిక ృష్ణ నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం వైఎస్సార్సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్ ఆదేశాల మేరకు పాములపాడు మండల అనుబంధ విభాగాల అధ్యక్షులను నియమించినట్లు వైసీపీ మండల అధ్యక్షులు నాగరాజు తెలిపారు.వైసీపీ అధినేత వైఎస్ జగన్, వైసీపీ యూత్ విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి , నందికొట్కూరు నియోజకవర్గ వైసీపీ ఇన్చార్జ్ ధారా సుధీర్, మండల కో ఆప్షన్ మెంబరు సయ్యద్ ముర్తుజా అలీ లు నాపై నమ్మకంతో మండల సోషల్ మీడియా విభాగం అధ్యక్షులుగా నియమించినందుకు ప్రత్యేక క ృతజ్ఞతలు తెలిపారు.వైసీపీ పార్టీ అభివ ృద్ధికి, మండలంలో సోషల్ మీడియా విభాగాన్ని మరింత బలోపేతం చేసి పార్టీ విజయానికి అన్ని విధాలుగా క ృషి చేస్తానని స్పష్టం చేశారు.అంతేకాకుండా ఎప్పటికప్పుడు సోషల్ మీడియా లో పార్టీ కార్యక్రమాలను ప్రజలకు చేరవేస్తామని వెల్లడించారు

## మద్దూరులో వివాహ కార్యక్రమానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే తొగురు ఆర్థర్



పాములపాడు మే 23 (పల్లె వెలుగు : నందికొట్కూరు నియోజ కవర్గ మాజీ శాసన సభ్యులు తొగురు ఆర్థర్ శుక్రవారం పాములపాడు మండలం మద్దూరు గ్రామంలో జరిగిన వివాహ కార్యక్రమానికి హజరయ్యారు.ఈ సందర్భంగా నూతన దంపతులను మాజీ ఎమ్మెల్యే ఆర్థర్ ఆశీర్వదించారు. మాజీ ఎమ్మెల్యే ఆర్థర్ వెంట ఆంధ్రప్రదేశ్ వడ్డెర కార్పోరేషన్ డైరెక్టర్ ఓర్సు.రామసుబ్బయ్య, కేడీసీసీ మాజీ డైరెక్టర్ అహమ్మద్ హుసేన్, వేంపెంట సర్పంచ్ మాణిక్యమ్మ, మండల కో ఆప్షన్ మెంబరు ముర్తుజా అలీ, మండల నాయకుడు ముడియాల రమణారెడ్డి, నాయకులు రామలింగారెడ్డి, పీరయ్య, రాజన్న,మా బాష, దానమయ్య,చాంద్ బాష, తిరుపతయ్య, జూపాడుబంగ్లా పర్వీన్ ,రేకంధర్ సాయిక ృష?, తదితరులు పాల్గొన్నారు.

## మెటర్నిటీ ఆసుపత్రిని ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే



బనగానపల్లె మే 23 పల్లె వెలుగు బనగానపల్లె పట్టణంలో ఓ ప్రైవేటు మెటర్నటీ హాస్పిటల్ ను మాజీ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందరరేగా అత్యవసర సమయాల్లో వచ్చే మహిళలకు సరైన సమయంలో వైద్యం అందించాలని ఆసుపత్రి యాజమాన్యానికి సూచించారు. అదేవిధంగా పట్టణ సీఐ ప్రవీణ్ కుమార్ ఆస్పత్రి ప్రారంభ కార్యక్రమానికి హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు

# ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం సక్రమంగా అమలు చేయాలి

**కేసులను త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి**
**బాధిత కుటుంబాలకు రాష్టంలోనే అత్యధికంగా రూ.4 కోట్లు పరిహారం చెల్లించాం**
**ఇంటిస్థలం, ఉద్యోగం త్వరితగతిన ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి**
**అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**



కర్నూలు, పల్లె వెలుగు ...ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం సక్రమంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కానారేన్స్ హాల్లో ఎస్సీ,ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం అమలుకు సంబంధించిన జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. సమావేశంలో జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ , జిల్లా అధికారులు, విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ 2013 నుండి 2025 వరకు పెండింగ్ లో ఉన్న ఎస్సీ, ఎస్టీ అండర్ ఇన్వెస్టేషన్ కేసులను పోలీసు అధికారులతో సమీక్షించారు..చాలా రోజుల నుంచి పెండింగ్ లో ఉన్న కేసులను కూడా త్వరితగతిన ఇన్వెస్టిగేషన్ చేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు... అదే విధంగా ఛార్జ్ షీట్ అయి నెంబరింగ్ కాని కేసుల వివరాల లిస్ట్ ఇవ్వాలని, సంబంధిత నివేదికను జడ్జి కి అందజేసి నెంబరింగ్ వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు.. కాస్ట్ సర్టిఫికెట్ కారణంగా ఏ కేసు కూడా పెండింగ్ ఉండకూడదని, రెవెన్యూ అధికారులు ఈ అంశంపై తక్షణం స్పందించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్, డిసిఆర్బి సిఐలు సమన్వయంతో ఇప్పటివరకు ఉన్న కేసులకు సంబంధించి రిజిస్టర్ నిర్వహించాలని, తద్వారా కేసు స్టేటస్ ఏ స్థాయిలో ఉంది అని తెలుస్తుందన్నారు.. ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధిత కుటుంబాలకు త్వరితగతిన రిలీఫ్, ఇతర ప్రయోజనాలను అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.. గత 6 నెలల్లో బాధిత కుటుంబాలకు మానిటరీ రిలీఫ్ కింద రూ.4 కోట్లు అందించామన్నారు.. ఇంకా పెండింగ్ లో రూ. 50 లక్షలు ఉందని, ఆ మొత్తాన్ని కూడా త్వరితగతినిచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నా మన్నారు.. రాష్ట్రంలోనే ఇంత ఎక్కువ మొత్తం లో మానిటరీ రిలీఫ్ ఇచ్చిన జిల్లా కర్నూలు జిల్లా అని, సాంఘిక సంక్షేమ శాఖ డైరెక్టర్ కి కలెక్టర్ క ృతజ్ఞతలు తెలిపారు.. హత్య కేసులకు సంబంధించి బాధితులకు ఇంటిస్థలం, ఉద్యోగం త్వరితగతిన ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్, ఆర్డీవో లను ఆదేశించారు.. అలాగే ఇప్పటివరకు 19 మందికి ఉద్యోగాలు ఇచ్చామని, మిగిలిన వారికి కూడా ఖాళీగా ఉన్న పోస్టులలో అర్హత మేరకు ఉద్యోగాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డిఆర్వోను ఆదేశించారు... వచ్చే సమావేశం నాటికి పెండింగ్ లో ఉన్న అందరికీ ఇంటి పట్టాలు, ఉద్యోగం ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ ల అభివ ృద్ధికి క ృషి చేస్తోందన్నారు..ఎస్సీ వసతి గ ృహాల మరమ్మతులకు గాను రూ.7 కోట్లు మంజూరు చేయడం జరిగిందని, అందులో దాదాపు 80 శాతం పనులు పూర్తయ్యాయని, పెండింగ్లో ఉన్న 20 శాతం పనులు కూడా త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు.. అదే విధంగా హాస్టళ్లకు వంట పాత్రలు కూడా కొత్తవి మంజూరు చేశామన్నారు...డివిఎంసి సభ్యులు ప్రస్తావించిన అంశాలపై కలెక్టర్ స్పందిస్తూ నగరంలోని 18, 19 వార్డులలో అంగన్వాడి సెంటర్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ కేసులకు సంబంధించి సోషల్ మీడియాలో రూమర్లు వ్యాపింప చేయడం వల్ల శాంతిభద్రతలకు భంగం వాటిల్లుతుందని తెలిపారు.. అలా చెయ్యకుండా సభ్యులు చొరవ తీసుకోవాలని ఎస్పీ సూచించారు.. ఏవైనా సమస్య ఉంటే సమావేశం వరకు ఆగకుండా తనకు గానీ, కలెక్టర్ ద ృష్టికి కానీ తీసుకొని వస్తే వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎస్పీ సూచించారు. సమావేశంలో ఆదోని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్,డిఆర్ఓ సి.వెంకటనారాయణమ్మ, కర్నూలు ఆర్డీవో సందీప్, పత్తికొండ ఆర్డీఓ భరత్, సాంఘిక సంక్షేమ అధికారి తులసీ దేవి, డివిఎంసి సభ్యులు రవికుమార్, సురేష్ గౌడ్, వెంకట నాగరాజు యాదవ్, మాలతి, మధు నాయక్, మద్దిలేటి, కురువ మద్దిలేటి, స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు..

## అమ్మవారికి పల్లకి సేవ



బనగానపల్లె మే 23 పల్లె వెలుగు శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానం నందు శుక్రవారం సందరరే గా అమ్మవారి పల్లకి సేవ వైభవంగా నిర్వహించారు. అమ్మవారి పల్లకి సేవ కార్యక్రమంలో భాగంగా ఆలయ సిబ్బంది, పూజారులు మరియు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సేంద్రియ ఎరువుల వాడకం పై అవగాహన



బనగానపల్లె మే 23 పల్లె వెలుగు సేంద్రీయ ఎరువుల వాడకం పై శుక్రవారం యాగంటి పల్లె క ృషి విజ్ఞాన కేంద్రం నందు రైతులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందరరేగా , వరి సాగు భూముల్లో సేంద్రీయ ఎరువుల ప్రచుర్యం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. డా. జి. ధనలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమం లో ఆమె మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువుల వినియోగాన్ని తగ్గించి సేంద్రీయ ఎరువుల వాడకం పెంచి నేల సారాన్ని పెంచుకోవాలని సూచించారు. ఎరువులపై ఖర్చు తగ్గించి నికరం ఆదాయం పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమం మహానంది వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ లిడా. వి. జయలక్ష్మి అద్వర్యం లో కళాశాలకు సంబందించిన ప్రొఫెసర్లు డా. పీ. వి. గీత శిరీష మరియు డా. వి. శివజ్యోతి నిర్వహించారు. కేవికే మ ృత్తికా విభాగ శాస్త్రవెత్త రమణయ్యవరి సాగు భూముల్లో చేపట్టాల్సిన సమగ్ర ఎరువుల యాజమాన్యం పై వివరించారు. ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి మట్టి పరీక్షలు చేయించి వాటి ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేపట్టాలన్నారు. బనగానపల్లె, మండల వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డిలి పచ్చిరొట్టె ఎరువులు, జీవన ఎరువుల ఆవశ్యకత పై వివరించారు. ఈ కార్యక్రమానికి యాగంటిపల్లె, తమడపల్లె చెందిన రైతులు పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట







**31 అభివృద్ధి పనులకు మంత్రి టీజీ భరత్ శంకుస్థాపనలు**
**19 వార్డుల్లో రూ.12.28 కోట్లతో మౌలిక వసతుల కల్పన**
**వైజాగ్ తరహా కర్నూలును తీర్చిదిద్దుతాం**
**దశాబ్దాల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి**
**యస్.ఏ.పి. క్యాంపులో బైపాస్ నిర్మాణానికి శంకుస్థాపన**

కర్నూలు పల్లె వెలుగు ... నగరంలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట వేస్తున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ టీజీ భరత్ అన్నారు. శుక్రవారం ఆయన కర్నూలు నియోజకవర్గ పరిధిలోని 19 వార్డుల్లో రూ.12.28 కోట్ల వ్యయంతో 31 అభివ ృద్ధి పనులకు మంత్రి భరత్, కమిషనర్ యస్.రవీంద్ర బాబు శంకుస్థాపనలు చేశారు. బళ్ళారి చౌరస్తా అంజనేయ స్వామి ఆలయం స్వామి వారిని దర్శించుకొని, అనంతరం గోవులకు ఆహారం తినిపించారు. 1వ వార్డులో రూ.45 లక్షలతో, 3వ వార్డు రూ.40 లక్షలతో, 6వ వార్డులో రూ.35 లక్షలతో, 10వ వార్డులో రూ.30 లక్షలతో, 14, 15వ వార్డుల్లో రూ.45 లక్షలతో, 16వ వార్డులో రూ.18.50 లక్షలతో, 8, 14 వార్డుల్లో రూ.15 లక్షలతో, 15వ వార్డులో రూ.30 లక్షలతో, 13వ వార్డులో రూ.2.22 కోట్లతో, 18వ వార్డులో రూ.15 లక్షలతో, 23, 24వ వార్డుల్లో రూ.50 లక్షలతో, 23వ వార్డులో 1.74 కోట్లతో, 43వ వార్డులో రూ.20 లక్షలతో, 44, 45వ వార్డుల్లో రూ.50 లక్షలతో 48వ వార్డులో రూ.95 లక్షలతో, 49వ వార్డులో రూ.70 లక్షలతో, 42వ వార్డులో రూ.85 లక్షలతో, 46వ వార్డులో రూ.1.30 కోట్లతో సిసి రహదారులు, డ్రైనేజీ కాలువలు, మరుగుదొడ్లు, ఫుట్పాత్లు, తదితర అభివ ృద్ధి పనులు అదేవిధంగా రూ.15 లక్షలతో రాజ్విహార్, మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం, కలెక్టర్ కార్యాలయ ప్రదేశాలలో ఎయిర్ క్వాలిటీ డిస్ప్లే బోర్డుల ఏర్పాటుకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. పొట్టిశ్రీరాములు స్మారక చిల్డ్రన్స్ పార్కు నందు నూతన 12 షాపులను ప్రారంభించారు. ఈ సందరరేగా మంత్రి మాట్లాడుతూ.. నగరంలో ప్రధానంగా రహదారులు, డ్రైనేజీలు, వీధి దీపాలు, పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని, వైజాగ్ తరహాలో కర్నూలు నగరం ఉండేలా అధికారులతో కలిసి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇటీవల కాంట్రాక్టర్లతో చర్చించి వారి సమస్యలు కూడా పరిష్కరిస్తానని హామీ ఇచ్చామని, ప్రగతిని పరుగులు పెట్టించేందుకు అందరూ కలిసి రావాలని కోరారు. శంకుస్థాపన చేసిన ప్రతి ఒక్క అభివ ృద్ధి నాణ్యత ప్రమాణాలతో, నిరీ?త గడువులోగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులు, కాంట్రాక్టర్లను ఆదేశించామన్నారు. అశోక్ నగర్ రైల్వే బ్రిడ్జి వద్ద వర్షం పడితే నీరు నిలిచే సమస్యను శాశ్వత పరిష్కారం చూపుతామన్నారు. నగరంలో అధికంగా ట్రాఫిక్ ఉండే బళ్లారి చౌరస్తాలో ట్రాఫిక్ నియంత్రణకు ఎస్ఏపి క్యాంపు మీదుగా రహదారి నిర్మాణానికి శ్రీకారం చుట్టామని, దీని ద్వారా హైదరాబాద్ నుండి వచ్చే వాహనాలు యస్.ఏ.పి. క్యాంపు మీదుగా కొత్త బస్టాండ్ చేరుకోవచ్చున్నారు. సీఎం చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రాన్ని అభివ ృద్ధి చేయడంతో పాటు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వంలో జరిగిన విధ్వంసాన్ని సరి చేసుకుంటూ చేసుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్క్ను రూ.2700 కోట్లతో అభివ ృద్ధి చేయనున్నట్లు వెల్లడించారు. ఓర్వకల్లు నుండి విజయవాడకు విమానసౌకర్యం కల్పించాలని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడును, ఇండిగో కంపెనీ ప్రతినిధిను కోరగా, వారు సానుకూలంగా స్పందించి జూన్ 2 నుండి విమానం సర్వీసులను ప్రారంభిస్తామని చెప్పడం ఉమ్మడి జిల్లా ప్రజలు సంతోషించదగ్గ విషయమన్నారు. ఓర్వకల్లు ఇండస్ట్రియల్ పార్కులో భవిష్యత్తులో ఎన్నో పరిశ్రమలు వస్తాయన్నారు. 14 వేల కోట్లతో సెమీ కండక్టర్ల కంపెనీ, ఎలక్ట్రానిక్ వాహనాలు తయారీ కంపెనీ రాబోతున్నాయన్నారు. దీనిని ద ృష్టిలో ఉంచుకొని రాజధానికి కచ్చితంగా విమాన సౌకర్యం ఉండాలన్న ఉద్దేశ్యంతో విమాన సర్వీసుల కోసం బలంగా క ృషి చేశానన్నారు. రానున్న రోజుల్లో కర్నూలు - విజయవాడకు విమాన సర్వీసు ప్రతిరోజూ నడిపేలా కృషి చేస్తామన్నారు. దీంతో పాటు రెండు పైలట్ ట్రైనింగ్ సెంటర్లు కూడా వచ్చాయన్నారు. ఇండియాలో పైలట్లు తక్కువ సంఖ్యలో ఉన్నారని, ఈ రంగంలో రాణించేందుకు యువత ముందుకు రావాలని ఆయన కోరారు. అనంతపురం నుండి కర్నూలు వరకు మెగా ఇండస్ట్రియల్ కారిడార్ చేసేందుకు సీఎం చంద్రబాబు క ృషి చేస్తున్నారన్నారు. రాయలసీమ రానున్న రోజుల్లో ఎంతో అభివ ృద్ధి చెందబోతుందన్నారు. యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెద్ద ఎత్తున వస్తాయన్నారు. కమిషనర్ మాట్లాడుతూ.. నగరాభివ ృద్ధికి నగరపాలక సాధారణ నిధులతో పాటు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిధులను సైతం విజయవంతంగా సద్వినియోగం చేసుకునేందుకు చర్యలు చేపట్టామన్నారు. మొత్తం రూ.12.28 కోట్ల వ్యయంతో 31 అభివ ృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం జరిగిందని, ఇందులో 11 పనులకు రూ.3.59 కోట్లను సాధారణ నిధుల నుండి, మరో 11 పనులకు రూ.5.84 కోట్లను యన్క్యాప్ నిధులు, ఇంకో 9 పనులను 15వ ఆర్థిక సంఘం నుండి రూ.2.82 కోట్ల నిధులను ఖర్చు చేయడం జరుగుతుందన్నారు. నగరంలో అత్యవసర పనులకు ప్రాధాన్యతనిస్తూ, నగరాన్ని అన్ని విధాలా అభివ ృద్ధి చేసేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తున్నామని కమిషనర్ పేర్కొన్నారు.కార్యక్రమంలో కార్పొరేటర్లు కురుబ పరమేష్, షాజహాన్, నిలోఫర్, పుల్లమ్మ, జకీయా ఆక్సారి, విజయలక్ష్మి, శ్రీనివాసరావు, శివమ్మ, విజయకుమారి, రమనమ్మ, మాణిక్యమ్మ, మల్లికా బేగం, ఇంచార్జీ యస్ఈ శేషసాయి, ఎంఈ సత్యనారాయణ, డిఈఈ క్రిష?లత, శ్రీనివాస్ రెడ్డి, గిరిరాజు, గంగాధర్, మనోహర్ రెడ్డి, ట్రైనీ ఏఈ మహేష్, స్వాతి, రామ్మోహన్, ఖాసిం, గోవింప్ప, తదితరులు పాల్గొన్నారు.



## అన్నా క్యాంటీన్లలో నాణ్యమైన ఆహారం అందించండి.

**కమిషనర్ ఎన్.మౌర్య**



తిరుపతి చీఫ్ బ్యూరో మే 23 పల్లె వెలుగు ప్రజలకు అన్నా క్యాంటీన్ల ద్వారా నాణ్యమైన ఆహారం అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య నిర్వాహకులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం నగరంలోని అన్నా క్యాంటీన్లను, తిమ్మినాయుడు పాలెం వద్ద అభివ ృద్ధి పనులతో పాటు పారిశుద్ధ్యం ను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందరరేగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో నాలుగు ప్రాంతాల్లో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్లలో పేద ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలని అన్నారు. క్యాంటీన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. తిమ్మినాయుడు పాళెం ప్రజలకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సీసీ రోడ్లు ఏర్పాటు చేయాలని, పెండింగ్లో ఉన్న డ్రైనేజీ కాలువ పనులు త్వరగా త్వరగా పూర్తి చేయాలని అన్నారు. వీధి దీపాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. కమిషనర్ వెంట డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, ఏసిపి మూర్తి, డి.ఈ. రమణ, శిల్పా, సర్వేయర్ కోటేశ్వర రావు, శానిటరీ సూపర్ వైజర్ సుమతి తదితరులు ఉన్నారు.



## బూత్ లెవెల్ ఏజెంట్లను త్వరగా నియమించుకోండి.

**నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, కమిషనర్ ఎన్.మౌర్య**



తిరుపతి చీఫ్ బ్యూరో మే 23 పల్లె వెలుగు తిరుపతి నియోజకవర్గ పరిధిలోని అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు బూత్ లెవెల్ ఏజెంట్లను త్వరగా నియమించుకోవాలని తిరుపతి నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి, కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ఆదేశాల మేరకు శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సందరరేగా నియోజకవర్గ ఓటరు నమోదు అధికారి మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీల తరపున బూత్ లెవెల్ ఏజెంట్లను త్వరగా నియమించుకోవాలని అన్నారు. ఇప్పటి వరకు ప్రజల నుండి వచ్చిన అన్ని దరఖాస్తులను పరిశీలించామని, వాటి వివరాలు అందుబాటులో ఉంచామని తెలిపారు. బి.ఎల్. ఓ.లు ఇంటింటి సర్వే చేసి నివాసాలు మారిన వివరాలు సేకరించి ఫారం-8 అప్లై చేశామని, ఇంకా ఏవైనా ఉంటే తమ ద ృష్టికి తీసుకు రావాలని ప్రతినిధులను కోరారు. పారదర్శకమైన ఓటర్ల జాబితా తయారు చేసేందుకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. పార్టీల ప్రతినిధులు ఇచ్చిన గడువు లోపు బూత్ లెవెల్ ఏజెంట్లను నియమించుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన మండల తహసిల్దారుగా తిరుమల బాబు



**భూ సమస్యల పరిషారానికి కృషి**

సిద్ధవటం పల్లె వెలుగు మే 23 మండలంలోని ఎలాంటి భూకబ్జాలు జరిగిన వాటిపై శాఖ పరమైన చర్యలు చేపడతామని నూతన మండల తాసిల్దారుగా బాధ్యతలు స్వీకరించిన ఆకుల తిరుమల బాబు తెలిపారు కడప ఆర్డీవో కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ గా విధులు నిర్వహిస్తూ

పదోన్నతి పై సిద్ధవటం మండల తాసిల్దార్ గా శుక్రవారం బాధ్యతలు చేపట్టారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ రెవిన్యూ ప్రభుత్వ డీకేటి పట్టా భూములు అన్యాక్రాంతాలు చేపడితే చర్యలు తప్పవని, ప్రజల అర్జీ సమస్యల పరిష్కారం కోసం క ృషిచేసి పరిష్కారం చేస్తామని,భూకబ్జాల సమస్యలు ఏమైనా ఉంటే మండలప్రజలు నా ద ృష్టికి తీసుకురావాలని మండల ప్రజలకు తెలియజేశారు

# నేర నివారణే ప్రథమ కర్తవ్యంగా బాగా పని చేయాలి



**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్**
**విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే చర్యలు.**
**పెండింగ్ కేసులు తగ్గించాలి .**
**రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి భాధ్యత.**
**సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి.**
**పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ...జిల్లా ఎస్పీ.**

**కర్నూలు పల్లె వెలుగు** ....విధులలో పోలీసులు అలసత్వం ప్రదర్శిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ తెలిపారు.ఈ సంధర్బంగా శుక్రవారం జిల్లా పోలీసు కార్యాలయంలోని వ్యాస్ ఆడిటోరియంలో జిల్లాలోని డిఎస్పీలు, సిఐలు, ఎస్సైల తో కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపియస్ నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. పోలీసు అధికారులతో మాట్లాడారు. కర్నూలు , పత్తికొండ , ఆదోని , ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లో దీరకాలంగా ఉన్న పెండింగ్ కేసుల గురించి జిల్లా ఎస్పీ సమీక్షించి ఆరా తీశారు.పోలీసుస్టేషన్ల వారీగా కేసుల పెండింగ్ కు గల కారణాలను అడిగి తెలుసుకున్నారు.

**పలు సలహాలు, సూచనలు చేశారు.** డాభాల్లో మద్యం, ఒపెన్ డ్రింకింగ్, పేకాట వంటి అసాంఘిక కార్యకలపాల పై గట్టి చర్యలు చేపట్టాలన్నారు. అసాంఘిక కార్యకలపాలను ప్రోత్సహిస్తే ఎస్పీ గారి స్పెషల్ టీమ్స్ రంగంలోకి దిగి దాడులు చేస్తాయన్నారు.

**పెండింగ్ కేసులు తగ్గించాలన్నారు.** మెజిస్ట్రేట్ లను కలిసి పెండింగ్ కేసుల పరిష్కారానికి క ృషి చేయాలన్నారు. పెండింగ్ కేసులలో ముద్దాయిల అరెస్టు గురించి ఆరా తీశారు. ముద్దాయిలకు శిక్షలు పడే విధంగా భాదితులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కేసుల దర్యాప్తుల పై డిస్పీ స్థాయి అధికారులు ప్రత్యేక ద ృష్టి సారించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు తగ్గించాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా హైవే పెట్రోలింగ్ పోలీసులు బాగా పని చేయాలన్నారు. పోలీసు అధికారులు గ్రామాల పర్యటనకు వెళ్ళినప్పుడు రోడ్డు ప్రమాదాల మలుపులు, ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి రేడియం స్టిక్కర్స్, బారికేడ్స్, బ్లింకర్స్, స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఒక్కరి ప్రాణం కాపాడినా వారి కుటుంబాన్ని కాపాడటమేనన్నారు. సైబర్ నేరాల బారిన



పడకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇన్వెస్ట్మెంట్ ఫ్రాడ్స్, ఓటిపి ఫ్రాడ్స్ పలు రకాల సైబర్ మోసాలతో ప్రతి రోజు కు రాష్ట్ర వ్యాప్తంగా కోటి రూపాయల వరకు ప్రజలు సైబర్ నేరాల బారిన పడి నష్టపోతున్నారన్నారు. డ్రంకెన్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. మిస్సింగ్ కేసులను చేధించాలన్నారు.అనంతరం గత నెలలో వివిధ కేసులలో ప్రతిభ కనబరచిన పోలీసు అధికారులు, పోలీసు సిబ్బందికి జిల్లా ఎస్పీ ప్రశంసా పత్రాలను అందజేశారు.ఈ నేర సమీక్షా సమావేశంలో డిఎస్పీలు బాబు ప్రసాద్, ఉపేంద్రబాబు , హేమలత , ఏ ఆర్ డి ఎస్ పి భాస్కర్ రావు , సిఐలు , ఎస్సైలు పాల్గొన్నారు.

# రేషన్ షాపులలో రేషన్ పంపిణీ



**సి బెళగల్ పల్లె వెలుగు . మే 23** సి బెలగల్ మండలం తాసిల్దార్ డీలర్ల సమావేశం నిర్వహించారు తాసిల్దార్ పురుష తమ్ముడు మాట్లాడుతూ జూన్ నెల నుండి ఎండియు ఆపరేటర్ లేకుండా 1వ తారీకు నుండి చౌక దుకాణం దెగ్గర రేషన్ పంపిణీ చేయవలెను ఉదయం 8.00 గంటల నుండి మధ్యాహ్నం 12.00 గంటల వరకు మరియు సాయంత్రం 4.00 గంటల నుండి రాత్రి 8.00 గంటల వరకు పంపిణీ చేయవలెను అన్నారు . ఇందులో 65 సంవత్సరాలు నిండి వున్నా వారికి ఇంటి వద్దన్నే 5 వ తారీకు లోపల పంపిణీ చేయవలసిందిగా డీలర్లకు ఆదేశించారు

# సాంస్కృతిక కార్యక్రమాలు




**23(పల్లె వెలుగు** )దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్య కళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈరోజు(23.05.2025) శ్రీ %జు.=.ఖ.ఎ%. ప్రసాదరావు మరియు వారి బ ృందం కర్నూలు వారిచే భక్తిసంగీత విభావరి కార్యక్రమం నిర్వహించబడుతోంది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం 6.గంటల నుండి ఈ భక్తి సంగీత విభావరి కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో గణపతి ప్రార్ధన, జయ శివశంకర, శివస్తోత్రం, శ్రీశైలవాస, శంకరా ఓ శంకర, కైలాసగిరి నివాసా, భో శంభో, మొదలైన పలుకీర్తనలను, అష్టకాలను, భక్తి గీతాలను రామ క ృష?, శారద, మునిస్వామి, నాగరాజు తదితరులు ఆలాపిస్తున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ న ృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర?ంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. ఈ నిత్యకళారాధన కార్యక్రమాలు

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వం లక్ష్యం





## -ఎమ్మెల్యే గిత్త జయ సూర్య

**కొత్తపల్లి- పల్లె వెలుగు** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయ సూర్య తెలిపారు. శుక్రవారం కొత్తపల్లి మండల కేంద్రంలో జల జీవన్ మిషన్ కింద మంజూరైన మంచినీటి ట్యాంకుకు భూమి పూజ చేశారు. అలాగే తహసిల్దార్ కార్యాలయం ముందు మూడవ ప్రజా సమస్యల పరిష్కార వేదిక గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశం లో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సమావేశంలో ముందుగా డిప్యూటీ తహసిల్దార్ పెద్దన్న పలు శాఖల అధికారులతో మాట్లాడించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి పదవి బాధ్యతలు చేపట్టాక ప్రతి మండల కేంద్రాల్లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఏర్పాటుచేసి సమస్యను పరిష్కరించే దిశగా సంకల్పించడం జరిగిందన్నారు. తాను ఎమ్మెల్యేగా బాధ్యత చేపట్టినప్పటి నుంచి కొత్తపల్లి మండలంలో మూడవ ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కారం చేస్తున్నామన్నారు. కొత్తపల్లి మండలానికి ఎన్నడూ లేని విధంగా ఏడాది పాలనలోనే 2.80 లక్షల నిధులతో సిసి రహదారులు నిర్మించడం జరిగిందన్నారు. వెనుకబడిన కొత్తపల్లి మండలాన్ని అభివ ృద్ధి పథంలో నడిపించడమే తన ముందున్న కర్తవ్యం అన్నారు. మండలంలోని ఎత్తిపోతల పథకాలకు మరమ్మతులు చేయించి రైతన్నలకు పుష్కలంగా నీరు అందిస్తామన్నారు. అలాగే ఎత్తిపోతల పథకాలను వరదరాజస్వామి ప్రాజెక్టుకు అనుసంధానం చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటానన్నారు. మండలంలో ఉన్న అంగన్వాడి చిన్నారులందరినీ సమీపంలో ఉన్న ప్రభుత్వ బడులకు పంపించే బాధ్యత సంబంధిత అధికారులదే అన్నారు. ఉపాధి హామీ పథకంలో అవినీతి అక్రమాలు చోటుచేసుకున్నాయని అలాంటి అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధి హామీ పనిలో పదవిలో లేని వ్యక్తులు రాజకీయం చేస్తున్నారని తాను పదవిలో ఉండి రాజకీయం చేస్తే ఎలా ఉంటుందో మీరే తెలుసుకోవాలని హితవు పలికారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన అధికారుల సమావేశంలో మాట్లాడుతూ ప్రతి అధికారి సమస్యల పట్ల నిర్లక్ష్యం వీడాలి అన్నారు. మండలంలో ప్రధానంగా లింగాపురం ప్రధాన రహదారిపై ప్రవహిస్తున్న మురుగునీటిపై సమస్యను పరిష్కారం చేయని అధికారులపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సమావేశంలో డిప్యూటీ తహసిల్దార్ అరుణ ఎంపీడీవో మేరీ ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసులు రెడ్డి ఏఈ జుబేర్ వైద్యాధికారులు జబీర్ మహమ్మద్ బేగ్ ఏపీఎం పుల్లయ్య పశు వైద్యాధికారి భువనేశ్వరి ఏపీవో విమలమ్మ పిఆర్ఏఈ మద్దిలేటి పలు శాఖల అధికారులు ప్రజా ప్రతినిధులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# ఓ శ్రామిక జీవి..!

**ఆలేరు పల్లె వెలుగు ప్రతినిధి మే 23**



ప్రక ృతి వైపరీత్యమై కాటేసినా...
రుధిరాన్ని చెమటధారలుగా మార్చి
అధైర్య పడని నడకలతో
బీడుబడిన భూముల్లో
పచ్చని పైరులను పండించిన ఓ క ృషీవల
నీకు వందనాలు ..!
అర్ధరాత్రి అపరాత్రి అనక రోగమొచ్చినా నొప్పులొచ్చినా...
చట్టమొచ్చినా పక్కమొచ్చినా...
పచ్చని పైరు గొంతెండిన ప్రతిసారి గొంతు తడుపతూ
కోత కోసే సమయానికి అనుకోని అతిథిలా వడగళ్ల.
వాన వచ్చి చేతికి వచ్చిన పంటను మింగేసి నప్పుడు కన్నీళ్ళను కను రెప్పల మాటున దాచుకొని
నివ్వురు గప్పిన నిప్పులా ఉన్న ఓ శ్రామిక జీవి నీకు వందనాలు..!
ఆరుగాలం కష్టించి
పంటను కంటికి రెప్పలా కాపాడుకొని
పంటనంతా విపణికి తరలిస్తే
అధికారుల నిర్లక్ష్యంతో
లారీల కొరత,గన్నీ సంచుల కొరత వల్ల ధాన్యం కాంట అటకెక్కి కూర్చొగా...
విశాదమంతా గుండెలో ఒంపుకుని
కన్నీళ్ళను కను రెప్పల మాటున దాచుకొని
నివ్వురు గప్పిన నిప్పులా ఉన్న ఓ శ్రామిక జీవి నీకు వందనాలు..!
పొలాల నడుమ
పురుగుబూషిల నడుమ
కాలం గడిపేస్తూ కష్టపడి తాను పస్తులు వుంటు...
మాకు అన్నం ముద్ద నోట్లోకి అందిస్తున్న
ఓ శ్రామిక జీవి నీకు వందనాలు ..!
ప్రక ృతి వైపరీత్యమై కాటేసినా
మట్టినే నమ్ముకుని...
తొలకరి జల్లుకై ఎదురుచూసే మీ ధైర్యానికి వందనాలు ఓ శ్రామిక జీవి..!
రైతే రాజుగా, రాజసంగా నిలవాలి
అలాంటి పరిస్థితులు మన కళ్ళముందే కదలాడాలి
అని కోరుకుంటు...శ్రీమతి మంజుల పత్తిపాటి.
రచన: శ్రీమతి మంజుల పత్తిపాటి (కవయిత్రి).
మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్.
యాదాద్రి భువనగిరి జిల్లా,
తెలంగాణ రాష్ట్రం.
చరవాణి 9347042218.

# కుప్పం లో ఎన్ డి ఏ ఆధ్వర్యంలో ర్యాలీ



**చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు ) మే 23 :** కుప్పం పట్టణంలోని ఎన్డీఏ ఆధ్వర్యంలో శుక్రవారం ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయినందుకు తెలుగు యువత రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం కూటమి నేతలు వందే భారత్ నినాదాలతో హెూరెత్తించారు. ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగేళ్ల చిన్నారిపై హత్యాచారం చేసిన వ్యక్తి ఇతడే

**మైలవరం పల్లె వెలుగు ప్రతినిధి మే 23** మైలవరం మండలం %ూ%. కంబాల దిన్నెలో శుక్రవారం నాలుగేళ్ల చిన్నారిని హత్యాచారం చేసి, ముళ్ల పొదల్లో వేసిన విషయం తెలిసిందే. నిందితుడి ఫొటో, వివరాలను పోలీసులు మీడియాకు వెల్లడించారు. నిందితుడు జమ్మలమడుగు మండలం మోరగుడికి చెందిన రామతుల్లా(26)గా గుర్తించారు. అభం శుభం తెలియని చిన్నారిపై ఘోరానికి పాల్పడిన నిందితుడిని తక్షణమే ఎన్ కౌంటర్ చేయాలని ప్రజలు కోరుతున్నారు.





# క్రికెట్ బెట్టింగ్ రాయుళ్లు అరెస్ట్

# 2,06000వేల నగదు 5,గురు వ్యక్తుల అరెస్ట్: డీఎస్పీ కే ప్రమోద్




**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 23 పల్లె వెలుగు** చాగలమర్రి మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం ఐపీఎల్ క్రికెట్ బెట్టింగ్ ముఠాను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 2,06,000/- నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఆళ్లగడ్డ డీఎస్పీ కొలికపూడి ప్రమోద్ తెలిపారు. ఆళ్లగడ్డ డిఎస్పి కార్యాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చాగలమర్రిలోని మల్లెవేముల రస్తాలో రాయల్ చాలెంజర్స్ బెంగళూరు వర్సెస్ సన్రైజర్స్ హైదరాబాద్ నడుమ జరుగుతున్న ఐపీఎల్ మ్యాచ్లో కొందరు యువకులు బెట్టింగ్ ఆడుతున్న సమాచారం అందడంతో దాడి చేసి పట్టుకోవడం జరిగిందన్నారు. 4 మొబైల్స్ ను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఖాజీ మహమ్మద్ రఫీ, మద్దిలేటి రెడ్డి, చాకలి హరిక ృష?, బాబా ఫక్రుద్దీన్, షేక్ షరీఫ్ అనే వ్యక్తులు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. యువత బెట్టింగ్ల జోలికి వెళితే కఠిన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ప్రమోద్ హెచ్చరించారు. యాప్స్ ద్వారా, వెబ్సైట్ల ద్వారా ఆడిన కూడా తమకు తెలుస్తుందన్నారు. మీడియా సమావేశంలో రూరల్ సీఐముం ్లీధర్ రెడ్డి, చాగలమర్రి ఎస్సై సురేష్ పాల్గొన్నారు. ఇందులో పాల్గొన్న సిఐ,ఎస్ఐ పోలీస్ సిబ్బందిని జిల్లా ఎస్పీ అది రాజ్ సింగ్ రాణా అభినందించారని డీఎస్పీ కే ప్రమోద్ తెలిపారు.



# వివాహ వేడుకలలో పాల్గొన్న మునిసిపల్ వైస్ చైర్మన్ బంగారు రెడ్డి

**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 23** ప్రొద్దుటూరు పట్టణంలోని రామేశ్వరం రోడ్డు నందు గల %చీూ% ఫంక్షన్ హాల్ నందు మార్క్ కుమారుడి వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన ప్రొద్దుటూరు మునిసిపల్ వైస్-చైర్మన్ పాతకోట బంగారు రెడ్డి . ఈ కార్యక్రమంలో వైయస్ఆర్సీపీ యువజన విభాగం అధ్యక్షులు ద్వార్షల గురునాథ్ రెడ్డి ,వైయస్ఆర్సీపీ నాయకులు సౌరి సుభాష్ రెడ్డి ,మాజీ సర్పంచ్ రమణయ్య గారు,శౌరెడ్డి ,గురివి రెడ్డి ,రాగ నరసింహ గారు,వైజయ్ కుమార్ పాల్గొనటం జరిగింది.



# యోగాతో ఆరోగ్య మహాభాగ్యం..



- రెండు కోట్ల మందికి యోగాలో ప్రవేశం లక్ష్యంగా యోగాంధ్ర
- జూన్ 21 వరకు ప్రత్యేక యోగా కార్యక్రమాలు
- కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు

విజయవాడ చీఫ్ బ్యూరో మే 23 పల్లె వెలుగు మంచి ఆరోగ్యానికి మించిన సంపద లేదని.. అందుకే ప్రతిఒక్కరూ యోగాసనాలను అభ్యసిస్తూ ఆరోగ్య మహాభాగ్యాన్ని సొంతం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు సూచించారు. యోగాంధ్ర మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం విజయవాడ బీఆర్‌టీఎస్ రోడ్డు సత్యనారాయణపురం వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో కలెక్టర్ లక్ష్మీశ, శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు తదితరులు పాల్గొని యోగాసనాలు వేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుసంపన్న, ఆరోగ్య, ఆనందమయ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర పేరుతో ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోనూ కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు యోగా విశిష్టతపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆరోగ్యం గురించి శ్రద్ధ, ఆసక్తి ఉన్న ప్రతిఒక్కరూ ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని యోగాను తమ జీవనశైలిలో భాగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్రంలో కనీసం రెండు కోట్ల మందికి యోగా నేర్పేలా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. స్వర్ణాంధ్ర, వికసిత్ భారత్ లక్ష్యాల సాధన దిశగా: ఎమ్మెల్యే ఉమామహేశ్వరరావు ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి దార్శనికతకు రూపాలైన వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధన దిశగా చేస్తున్న ప్రయాణంలో ప్రభుత్వం వినూత్న కార్యక్రమాలను అమలుచేస్తోందని, ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే మన కుటుంబాలు, మన జిల్లా, మన రాష్ట్రం, మన దేశం ఆరోగ్యంగా, సుసంపన్నంగా ఉంటుందని విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు బోండా ఉమామహేశ్వరరావు అన్నారు. ఓ మంచి ఆలోచనతో అమలుచేస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలందరూ పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలన్నారు. నిర్లక్ష్యం చేయకుండా యోగాను ప్రతిఒక్కరూ ఆచరించి.. మరో పదిమంది ఆచరించేలా చేయాలన్నారు. గౌరవ ప్రధాని చొరవ కారణంగా ఈరోజు మన చారిత్రక సంపద అయిన యోగాకు అంతర్జాతీయ గుర్తింపు లభించిందని.. దాదాపు 70 శాతం దేశాలు యోగాను అచరిస్తున్నాయని శాసనసభ్యులు ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, విజయవాడ అదనపు కమిషనర్ డా. డి.చంద్రశేఖర్, ఇన్చార్జి చీఫ్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ గోపాలకృష్ణ నాయక్, చీఫ్ సిటీ ప్లానర్ సంజయ్ రత్నకుమార్, ఎస్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్ హెచ్ ఆర్ సి. తిమ్మంపేట గ్రామ అధ్యక్షులు బోడ ప్రవీణ్ ను పరామర్శించిన రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య



ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు) మే 23 : మంగపేట మండలంలోని ఎన్ హెచ్ ఆర్ సి. తిమ్మంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు (రిపోర్టర్) బోడ ప్రవీణ్ తండ్రి సమ్మయ్య ఇటీవల మరణించగా ఈరోజు దశదినకర్మ సందర్భంగా వారి కుటుంబాన్ని జాతీయ మానవ హక్కుల కమిటీ (ఎన్ హెచ్ ఆర్ సి) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య పరామర్శించి నివాళులర్పించారు. బోడ ప్రవీణ్ ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మంగపేట మండల కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సన్నగుండ్ల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షులు గాదె శ్రీనివాసచారి, జిల్లా కమిటీ సభ్యులు మలికంటి శంకర్, గోవిందరావుపేట మండల అధ్యక్షులు కొండి రమేష్, మంగపేట మండల అధ్యక్షులు కర్రి శీను, ప్రధాన కార్యదర్శి ముంజపల్లి సంపత్, మండల నాయకులు, రాజుపేట గ్రామ కమిటీ అధ్యక్షులు కౌసర్ పాషా, రమేష్ తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ ప్రభుత్వం లొంగిపోయిన మావోయిస్టు సభ్యులకు పునరావాస నగదు మంజూరు

**లొంగిపోయిన ప్రభుత్వ నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 18 మంది సభ్యులకు 25 వేలు చొప్పున రివార్డ్ అందజేత**



ములుగు జిల్లా బ్యూరో ( పల్లె వెలుగు మే 23: గత నెల ఏప్రిల్ 11 న నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి చెందిన 18 మంది సభ్యులు ములుగు జిల్లా ఎస్పీ డా. శబరీష్.పి, ఐపీఎస్ , ఎదుట లొంగిపోవడం జరిగింది. ఈ విధంగా లొంగిపోయినటువంటి 18 మంది మావోయిస్టులకు సరెండర్ పాలసీలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం నుండి ప్రతి ఒక్కరికి 25 వేల రూపాయలు చొప్పన వారి పునరావాస నిమిత్తం నగదు రివార్డు మంజూరు అయినది. ఈ విధమైన రివార్డ్ మొత్తాన్ని మే 23 న రోజున ములుగు జిల్లా ఎస్.పి చేతుల మీదుగా వారికి అందజేయడం జరిగింది. భారత దేశంలోనే అత్యుత్తమమైన సరెండర్ పాలసీని తెలంగాణా రాష్ట్రంలో అమలుచేయడం జరుగుతున్నది. అందులో భాగంగా లొంగిపోయిన నక్సలైట్లకు, వారికి ఆర్థిక సాయం పునరావాసం కొరకు సదుపాయాలు కల్పించడం జరుగుతున్నది. ఎస్పీ శబరీష్ తెలిపారు వారి మీద ప్రకటించబడి ఉన్న రివార్డు డబ్బులను వారు లొంగిపోయిన వెంటనే బ్యాంకు డీడీ రూపంలో అందచేయడం జరుగుతున్నది. వారికి ఆరోగ్యపరంగా సమస్యలున్నట్లైతే, తగు వైద్య చికిత్స చేయించి, నయం చేయించడం జరుగుతున్నది. వారి యొక్క పునరావాసానికి తగువిధంగా ప్రభుత్వం నుండి సహాయం మరియు తోడ్పాటును అందచేసి, పునరావాసం కల్పించడం జరుగుతున్నది. వారికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ వారి పునరావాసం మరియు ఇతర బాగోగులను చూసుకుంటూ, వారికి అండగా ఉండటం జరుగుతున్నది. మావోయిస్టలను జనజీవన స్రవంతిలో కలవమంటూ విజ్ఞప్తి చేస్తూ వివిధ పద్ధతులు మరియు మాధ్యమాల ద్వారా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు సమాచారం అందించడం జరుగుతున్నది.అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు బయటికి వచ్చి, జనజీవన స్రవంతిలో కలవడానికి ముందుకు వస్తే, వారు ఏ ప్రాంతంలో ఉన్నప్పటికీ, వారు క్షేమంగా బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలవడానికి కావాల్సిన తగు ఏర్పాట్లు చేయడంతో పాటుగా, సరెండర్ పాలసీలో భాగంగా తక్షణమే వారికి పునరావాసాన్నీ కల్పిస్తామని ములుగు ఎస్పీ శబరిష్ తెలిపారు



# ఎమ్మిగనూరు కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు పాలకవర్గ ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలని, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు డిమాండ్



ఎమ్మిగనూరు, పల్లె వెలుగు మే 23 ఎమ్మిగనూరు కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు పాలకవర్గాన్ని ప్రజా ప్రాతినిధ్యంతో మళ్లీ ఏర్పాటు చేయాలన్న డిమాండ్‌తో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాష్ట్ర సహకార శాఖ ప్రత్యేక కమిషనర్, సహకార సంఘాల రిజిస్ట్రార్, కర్నూలు జిల్లా కలెక్టర్, జిల్లా సహకార అధికారి మరియు సహకార సంఘాల ఉప రిజిస్ట్రార్‌లకు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా అధికారికంగా వినతిపత్రాలను సమర్పించారు. ఈ మేరకు ఎమ్మిగనూరు పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నాయకులు ఈ అంశాలపై వివరణాత్మకంగా ప్రస్తావించారు. ఈ సమావేశంలో ఎమ్మిగనూరు టౌన్ బ్యాంకు మాజీ చైర్మన్,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శ్రీ యు.కె. రాజశేఖర్, పట్టణ అధ్యక్షుడు శ్రీ కామర్తి నాగేశప్ప, మునిసిపల్ వైస్ చైర్మన్, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు డి. నజీర్ అహమ్మద్, జిల్లా చేనేత అధ్యక్షుడు యం.కె. శివప్రసాద్, రాష్ట్ర బీసీ సెల్ సంయుక్త కార్యదర్శి విరుపాక్షి రెడ్డి, నాయకుడు పాల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సహకార సంఘాల చట్టం (%ఱఙ్ఱ చాఅస్త్రత్ఖు ఞాత్ఖుసవంష్ట్ర జశీశీజాఅవతీఖ్అజవ ఞాశీఎఱవఅవం చాఖ్%, 1964) ప్రకారం, ప్రతి సహకార బ్యాంకు పాలకవర్గాన్ని సభ్యులచే ఎన్నిక చేయడం అనేది ఆ సంస్థ ప్రజాతంత్ర పరిపాలనకు మూలసిద్ధాంతం. సదరు చట్టంలోని సెక్షన్ 31 ప్రకారం, పాలకవర్గం పదవీకాలం ఐదేళ్లకు మించరాదు. ఇదే ప్రకారం ఎన్నికలు నిర్వహించకపోవడం నిబంధనలకు విరుద్ధంగా పరిగణించబడుతుంది. ఎమ్మిగనూరు కోఆపరేటివ్ టౌన్ బ్యాంకులో చివరి ఎన్నికలు దాదాపు ముప్పై సంవత్సరాల క్రితం నిర్వహించబడ్డాయి. 2017లో ఓటర్ల జాబితా సిద్ధమై, ఓటరు కార్డులు పంపిణీ చేయబడ్డాయి. నామినేషన్ల స్వీకరణ పూర్తయిన తర్వాత ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయినప్పటికీ, అనూహ్యంగా చివరిదినాన ఎన్నికలు నిలిపివేయబడ్డాయి. తదనంతరం, 2019లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన అనంతరం మళ్లీ అధికారులతో చర్చలు జరిపి, ఎన్నికల ప్రక్రియ పునఃప్రారంభించేందుకు కృషి చేయబడింది. ఈ క్రమంలో అధిక స్థాయిలో అనేక సమావేశాలు నిర్వహించబడ్డాయి. కానీ సార్వత్రిక ఎన్నికల కారణంగా ప్రక్రియ మధ్యలోనే నిలిచిపోయింది. ప్రస్తుతం రాష్ట్రంలోని మొత్తం 39 సహకార బ్యాంకుల్లో ఎన్నికలు పూర్తయ్యాయి. కానీ ఓటింగ్ జరగని ఏకైక బ్యాంకుగా ఎమ్మిగనూరు కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు మిగిలింది. న్యాయపరమైన ఎలాంటి అడ్డంకులు లేకపోయినా, ఎన్నికలు జరగకపోవడం వల్ల సభ్యుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొంది. దీనివల్ల బ్యాంకుపై సభ్యులకు, డిపాజిటర్లకు నమ్మకం తగ్గింది. కొంతమంది తమ డిపాజిట్లను వెనక్కి తీసుకోవడం ప్రారంభించారు. ఇది బ్యాంకు ఆర్థిక స్థిరతకు తీవ్రమైన ముప్పుగా మారే ప్రమాదం ఉంది. ప్రస్తుతం వ్యవహరిస్తున్న పాలకవర్గంపై అనేక తీవ్రమైన ఆరోపణలు ఉన్నాయి. వృద్ధాప్యానికి గురైన చైర్మన్ ఉరుకుందయ్య శెట్టి వినియోగదారులతో అనుచితంగా ప్రవర్తిస్తున్నారని ఆరోపణలు వచ్చాయి. ఒక వినియోగదారుడు అవమానానికి గురైన ఘటనపై మీడియా ముందుకు రావాల్సిన పరిస్థితి ఏర్పడింది. అలాగే, ఓ డైరెక్టర్ తన భార్యను లీగల్ అడ్వైజర్‌గా నియమించుకోవడం నిబంధనలకు విరుద్ధంగా ఉంది. డైరెక్టర్ బ్యాంకు నుంచి తీసుకున్న లోన్ తిరిగి చెల్లించకపోవడం వల్ల అవి %చీూా%లుగా మారింది అలాంటి వ్యక్తులు డైరెక్టర్‌లుగా ఉండటం అనేది చట్టావిరుద్ధము. మరీ ముఖ్యంగా, బ్యాంకు పేరిట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడి జన్మదినానికి (ఏప్రిల్ 20) శుభాకాంక్షలు పత్రికల్లో ప్రచురించడం ప్రజాధన దుర్వినియోగానికి నిదర్శనంగా నిలిచింది. ఈ నేపథ్యంలో ప్రస్తుత పాలకవర్గాన్ని తక్షణమే రద్దు చేయాలని, బ్యాంకు సభ్యులచే నేరుగా ఎన్నికల ద్వారా కొత్త పాలకవర్గాన్ని ఏర్పాటు చేయాలని, బ్యాంకు నిర్వహణను పారదర్శకంగా, నిబంధనలకు అనుగుణంగా జరగేలా చర్యలు తీసుకోవాలని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున అధికారులను మనఃపూర్వకంగా కోరుతున్నామని నాయకులు తెలిపారు.

# మహానాడు' కు పటిష్ట భద్రతా ఏర్పాట్లు



**భద్రతా ఏర్పాట్లపై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేసిన జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్**

కడప చీఫ్ బ్యూరో మే 23: పల్లె వెలుగు ఈ నెల 27, 28, 29 తేదీలలో జరగనున్న 'మహానాడు' సందర్భంగా పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా ఎస్.పి ఇ.జి అశోక్ కుమార్ పోలీస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని మిని కాన్ఫరేన్స్ హాలులో పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి గారు పలు అంశాలపై పోలీస్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. 'మహానాడు' కు పలువురు వి.వి.ఐ.పి లు, వి.ఐ.పి లు, పెద్ద ఎత్తున ప్రజలు రానున్న నేపథ్యంలో ట్రాఫిక్ పరంగా ఎటువంటి అవాంతరాలు లేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై, పార్కింగ్ ఏర్పాట్లపై పలు సూచనలు చేశారు. పోలీస్ అధికారులకు కేటాయించిన విధులను అప్రమత్తంగా ఉంటూ నిర్వర్తించాలన్నారు. ఇతర శాఖల అధికారులు, సిబ్బందితో సమన్వయం చేసుకుని తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో అదనపు ఎస్.పి (అడ్మిన్) కె.ప్రకాష్ బాబు , స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పిఎన్.సుధాకర్ జిల్లాలోని డి.ఎస్.పి లు, సి.ఐ లు పాల్గొన్నారు.



# గాజాలోని ప్రతి బిడ్డా మాకు శత్రువే: ఇజ్రాయెల్ నేత మోషే ఫైగ్లిన్

గాజా మే 23 పల్లె వెలుగు ప్రతినిధి ఇటువంటి సున్నిత పరిస్థితుల్లో గాజాలోని ప్రతి బిడ్డ తమకు శత్రువన్ ఇజ్రాయిల్ నేత మోషే ఫైగ్లిన్ తన ద్వేషాన్ని వ్యక్తంచేశారు. 'మాకు శత్రువు హమాస్, దాని సాయుధ శాఖలే కాదు గాజాలోని ప్రతి బిడ్డ మాకు శత్రువే అని ఆయన వ్యాఖ్యానించారు. చిన్నారులను చంపడం అలవాటుగా మారిందా అంటూ ఐడీఎఫ్ విశ్రాంత

ఇజ్రాయిల్ నేత మోషే ఫైగ్లిన్ అక్కను అధికారి యూయిర్ గోలన్ పై ఇజ్రాయిల్ ప్రధాని నెతన్యాహు ఆగ్రహం వ్యక్తం ప్రదర్శిస్తోంది.





చేసిన నేపథ్యంలో మోషే ఫైరిన్ తాజా వ్యాఖ్యలు వివాదాస్పంగా మారాయి. గాజాలో ఒక్క బిడ్డ కూడా మిగలదని, తాము ఆ భూభాగాన్ని ఆక్రమించుంటామని, అక్కడ స్థిరపడతామని ఫైగ్లిన్ దీమాగా చైనుడు నాడు.ఆవరకటి ఉండదన్నారు. కాగా, 2093 అక్టోబరు నుంచి ఇజ్రాయిల్ దాడుల్లో 50 వేల మంది పలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. మార్చి 2 నుంచి గాజాకు మానవతా సహాయాన్ని బకాయిల్ నిలిపివేసింది. 'గిడియన్ వారియర్స్' పేరుతో ఇజ్రాయిల్ గాజాలో దాడులు చేపట్టింది. ఆ ప్రాంతం నియంత్రణలోకి తీసుకునేంత వరకు వెనక్కి తగ్గేదే లేదని నెతన్యాహు గతంలో ప్రకటించడం తెలిసిందే.

# మూర్ఖులకు అనుకోకుండా ఐశ్వర్యం కలసివస్తే కళ్ళు నెత్తికెక్కుతాయి.

మంత్రాలయం మే23 పల్లె వెలుగు (ప్రతినిధి) ఒక ఎలుక ఓరోజు ఒక వజ్రాన్ని మింగేసింది. వజ్రం యొక్క యజమాని ఎలుకలు చంపేవాన్ని పిలిపించారు. వాడు ఎలుకను చంపడానికి గదిలోకి వెళ్ళగానే అలాంటి ఎలుకలు చాలా గుంపుగా ఒకచోట కనిపించాయి ఒక ఎలుక మాత్రం వాటికి దూరంగా దర్జాగా కూర్చొని ఉంది. ఎలుకలు పట్టేవాడు ఒంటరిగా ఉన్న ఎలుకను ఒకే దెబ్బకు చంపేశాడు. అదే వజ్రాన్ని మింగిన ఎలుక అని గుర్తుపట్టేశాడు. వ్యాపారి ఆశ్చర్యపోయాడు అన్ని వందల ఎలుకల్లో సరిగ్గా అదే ఎలుక వజ్రాన్ని మింగింది అని ఎలా గుర్తు పట్టావు అని అడిగాడు. అప్పుడు వాడు చెప్పిన సమాధానం"ఏముంది మూరు?లకు అనుకోకుండా ఐశ్వర్యం వస్తే కళ్ళు నెత్తి కెక్కి ఎవరితో కలవకుండా, గొప్ప వాళ్ళమైనట్టు ఫోజులు కొడతారు. అలాఫోజులు కొట్టి ఆఎలుక తనవారితో కలవకుండా దొరికిపోయింది సార్ అన్నాడు. నడమంత్రపు సిరి ఒస్తే మూరు?లకు పొగరు తలకు ఎక్కి మా అంతటి వారు లేరని ఫీలవుతుంటారు. అందుకే డబ్బున్నప్పుడు ఒకలా, లేనప్పుడు ఒకలా కాదు ఎప్పుడు ఒకేలా ఉండడం మేలు.

# కొడాలి నానిపై లుకౌట్ నోటీసులు జారీ..

వైసీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నానిపై కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ లుకౌట్ నోటీసులు జారీ చేసింది. ఆయన దేశం విడిచి వెళ్లే అవకాశాలు ఉన్నాయన్న సమాచారంతో, అన్ని రకాల ప్రయాణ మార్గాలపై నిఘా ఉంచాలని సంబంధిత అధికారులను కేంద్రం ఆదేశించింది. భూమార్గం, వాయుమార్గం, జలమార్గం అనే తేడా లేకుండా అన్నిచోట్లా నిఘా పెట్టాలని ఈ ఆదేశాల్లో స్పష్టం చేసినట్లు తెలుస్తోంది. కొడాలి నానిపై ఆంధ్రప్రదేశ్‌లో ఇప్పటికే పలు కేసులు నమోదై ఉన్నాయి. వీటిలో కొన్ని కేసుల్లో తీవ్రమైన అభియోగాలున్నాయని, నేరం రుజువైతే గరిష'ంగా ఏడేళ్ల వరకు జైలు శిక్ష పడే అవకాశం ఉన్న సెక్షన్లు కూడా ఉన్నాయని సంబంధిత వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలో, ఆయన విచారణ ప్రక్రియనుంచి తప్పించుకునేందుకు విదేశాలకు పారిపోయే అవకాశం ఉందని కేంద్ర దర్యాప్తు సంస్థలు భావిస్తున్నట్లు తెలుస్తోంది. సాధారణంగా వివిధ కేసులలో నిందితులుగా ఉన్న వ్యక్తులు దేశం విడిచి పారిపోతారనే బలమైన అనుమానాలు ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం ఇటువంటి లుకౌట్ సర్క్యులర్‌లను జారీ చేస్తుంటుంది.

# నిత్య విద్యార్థి డాక్టర్ కర్రి రామారెడ్డి

**ఖాతాలో మరో మైలురాయి**
**డబయ్యేళ్ళ వయసులో డిగ్రీల స్కోరు 61 నాట్ అవుట్**
**తాజాగా పూర్తిచేసిన11కోర్సుల్లో ఎనిమిదింట టాపర్... మరోసారి మెగాస్టార్ విభాగంలో చేర్చనున్న ఎన్ పి టెల్**
**' తుదివరకు విద్యాప్రస్థానం సాగించడమే సరస్వతి పుత్రుని ఆకాంక్ష**
**డా రామారెడ్డి విద్వత్ గుర్తించి పద్మశ్రీ ఇవ్వాలి: డా గన్ని భాస్కరరావు**
**డా. రామారెడ్డి ప్రయత్నం యువతకు స్ఫూర్తి: ఒలేటి సత్యనారాయణ**

**మే 23 పల్లె వెలుగు ప్రతినిధి** మంత్రాగిస్, 20 నిత్యవిదార్థిగా ఇప్పటికే 50రగ్రీలు పూర్తిచేసిన ప్రముఖ మానసిక వైద్యుడు. రాష్ట్రపతీ పురస్కార గ్రహీత (చార్టర్ బీసీ రాయ్ అవార్డు) డాక్టర్ వర్రి రామారెడ్డి తాజాగా మరో 11డిగ్రీలు పూర్తిచేరు. ఈ పదకొండు కోర్సులు కూడా ఎర్లైట్ ప్లస్ సిల్వర్ (డిస్టింక్షన్ తో సమానం)ఎర్లైట్ ప్లస్ గోల్డ్ (90శాతం పైన మార్పులు తో సాధించిన కావడం విశేషం. మూడు డాక్టరేట్లు, ఐదు ఎల్ఎల్ఎంలు, ఎంబివి, ఎంసిఎ, ఎంటెక్, ఎంపి, ఎంరామ్.. ఇలా డిగ్రీలమీద డిగ్రీలు సాదిస్తూ, విభిన్న రంగాలలో వివిధ కాలిఫికేషన్స్ కలిగి ప్రపంచ రికార్డుల్లో విలిచిన వ్యక్తి డాక్టర్ రామారెడ్డి. ఈయన విద్యావస్థానం ఇప్పుడు మరింత ప్రభావవంతంగా నూరింది. 70 ఏళ్ళవయసులో (అధికారికంగా 72) కూడా నిరంతర విద్యా ప్రయాణానికి ప్రేరణగా నిలుస్తూ, మరో విశిష్ట మైలురాయి నేరుకున్నారు.

ఈనేపథ్యంలో స్థానిక మానస హాస్పిటల్ లో మంగళవారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో దా రామారెడ్డి విడాదికి రెండు మూడు డిగ్రీలు మాత్రమే పూర్తిచేస్తున్న సమయంలో ఇంకా ఎక్కువ కోర్సులు కొందరు ఎలా చేస్తున్నారని గమనించి సర్టిఫిట్ కోర్సులు కూడా నేయడం ప్రారంభించా నని తెలిపారు. గత ఏడాని ఇలాగే కొన్ని కోర్సులు చేయడంతో 50 పూర్తయ్యాయని, ఈ విదాది జనవరి-జూన్.నే సెమిస్టర్ లో 1 ఎన్ పి టెల్ కోర్సులు ఒకేసారి ప





# అన్ని హద్దులు మీరుతున్న ఈడీ

**రాష్ట ప్రభుత్వ సంస్థ ప్రాంగణంలో సోదాలెలా చేస్తారు?**
**తమిళనాడు ప్రభుత్వ టాస్మాక్పై మనీలాండరింగ్ దర్యాప్తు నిలిపివేత**
**కేంద్ర దర్యాప్తు సంస్థకు నోటీసు జారీ**

**చెన్నై మే 23 పల్లె వెలుగు ప్రతినిధి** చెన్నై (ప్యారిస్), న్యూస్టుడే: కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఈడీ)పై సర్వో న్నత న్యాయస్థానం తీవ్రస్థాయిలో మండిపడింది. రాష్ట్ర ప్రభుత్వ సంస్థపై నగదు అక్రమ చలామణీ నిరోధక చట్టం (పీఎంఎల్ఎ) కింద దాడులు ఎలా చేస్తారని నిలదీసింది. సమాఖ్య వ్యవస్థ సూర్తికే విఘాతం కలిగిస్తోందని, ఈడీ అన్ని హద్దులు దాటుతోందని ఆగ్రహం వ్యక్తం చేసింది. తమిళనాడులో మద్యం దుకాణాలకు అనుమ తులు మంజూరు చేసే రాష్ట్ర మార్కెటింగ్ కార్పొ రేషన్ (టాస్మాక్) పై ఈడీ దర్యాప్తును నిలిపి వేస్తూ ఆదేశాలిచ్చింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి. ఆర్. గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం గురువారం ఈడీకి నోటీసు జారీ చేసింది. తదుపరి విచారణను వేసవి సెల వుల అనంతరం చేపడతామని తెలిపింది. టాస్మాక్ అక్రమాల వ్యవహారమై ఈడీ దర్యాప్తు నకు సహకరించాలంటూ ఏప్రిల్ 23న మద్రాసు హైకోర్టు వెలువరించిన ఉత్తర్వులను తమిళనాడు డీఎంకే ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. ఈ పిటిషన్పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బి. ఆర్. గవాయ్ నేత ృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. తమిళనాడు ప్రభుత్వం, టాస్మాక్ తరఫున సీనియర్ న్యాయవా దులు కపిల్ సిబల్, అమిత్ ఆనంద్ తివారీ వాద నలు వినిపించారు. రాష్ట్రంలోని మద్యం దుకాణా లకు అనుమతులివ్వడంలో 2014-2021 మధ్య కాలంలో జరిగిన అక్రమాలు, వాటికి సంబంధించి వచ్చిన ఫిర్యాదులపై రాష్ట్ర ప్రభుత్వమే 41 ఎఫ్ఎ ఆర్లను నమోదు చేసిందన్నారు. ఈ వ్యవహా రంలో ఇటీవల జోక్యం చేసుకున్న ఈడీ... టాస్మాక్ ప్రధాన కార్యాలయం, ఇతర ప్రాంగణాల్లో మార్చి 6 నుంచి 8వ తేదీ వరకు 60 గంటల పాటు జరిపిన సోదాల చట్టబద్ధతను ప్రశ్నించారు. మద్యం దుకాణాల వివాదంలో చివరి ఎఫ్ఎఆర్ 2021లో దాఖలు కాగా నాలుగేళ్ల తర్వాత ఈడీ రంగంలోకి దిగడంలోని ఉద్దేశాల పై పిటిషనర్ల తరఫు న్యాయవాదులు సందేహం వ్యక్తం చేశారు. నమోదైన 41 ఎఫ్ఎఆర్లలో ఏ ఒక్కదానిలోనూ టాస్మాక్ నిందితుల జాబితాలో లేదని, పైగా కొన్ని కేసులలో ఫిర్యాదుదారుగా ఉందని తెలిపారు. టాస్మాక్పై పీఎంఎల్ కింద దర్యాప్తు చేసే అది కారం ఈడీకి లేదన్నారు. స్పందించిన సీజేఐ.. ఈడీ వ్యక్తులపై కేసు నమోదు చేయొచ్చు. కానీ ఒక కార్పొరేషన్పై క్రిమినల్ కేసు ఎందుకు' అని అడిగారు. ఈడీ అన్ని పరిమితులు దాటుతోందని ఘాటుగా వ్యాఖ్యానించారు. దేశ సమాఖ్యతత్వాన్ని దర్యాప్తు సంస్థ ఉల్లంఘిస్తోందని మండిపడ్డారు. టాస్మాక్ పిటిషన్పై ఈడీకి నోటీసులు జారీ చేయాలని ధర్మాసనం నిర?యించింది. దర్యాప్తప రంగా తాము (ఈడీ) హద్దు మీరలేదని, టాస్మాక్ స్కాంలో రూ.1000 కోట్ల అవినీతి జరిగిందని అద నపు సొలిసిటర్ జనరల్ ఎస్.వి. రాజు కోర్టుకు విన్నవించారు. లెక్కలో లేని నగదు స ృష్టించారని చెప్పారు. ఈ సమాచారాన్ని ప్రమాణపత్రంలో చేరుస్తామని చెప్పగా ధర్మాసనం అంగీకరించింది.

**డీఎంకే హర్షం** సుప్రీంకోర్టు ఉత్తర్వుల పై డీఎంకే హర్షం వ్యక్తం చేసింది. తమిళనాడు ప్రభుత్వ ప్రతిష'ను దెబ్బతీసేందుకు భాజపా చేస్తున్న కుట్రలకు ఇది చెంపపెట్టు లాంటిదని దుయ్యబట్టింది. ఈడీని అడ్డు పెట్టుకుని తమ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు ప్రయత్నిస్తోందని డీఎంకే ఒదని డీఎంకే కార్యదర్శి ఆర్.ఎస్. భారతి ఆరోపించారు.

# సంక్షేమా ప్రజా ప్రభుత్వం తోనే, అభివృద్ధి సాధ్యం





**"జహీరాబాద్ నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన"**
**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు**
**రాష్ట వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనరసింహా గారు**
**జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు కొండా. సురేఖా గారు**
**ఎంపీ. సురేష్ కుమార్ షెట్కార్ గారు**
**ఎ. సాయి చరణ్ గారు, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జహీరాబాద్**
**డా ఎ. చంద్రశేఖర్ గారు, మాజీ**
**మంత్రివర్యులు జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్**

**పల్లె వెలుగు / జహీరాబాద్:** జహీరాబాద్ నియోజకవర్గంలో పలు అభివ ృద్ధి కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభించడం జరిగింది.హుగెల్లి బైపాస్ వద్ద విశ్వ గురువు శ్రీ బసవేశ్వర విగ్రవిష్కరణ చేయడం జరిగింది, మరియు ఝూరసంగం మండలంలోని మాచనుర్ లో నిర్మించిన కేంద్రీయ విద్యాలయంలో నూతన భవనాలు ప్రారంభించడం జరిగింది.అనంతరం పట్టణంలోని పస్తాపుర్ వద్ద నిర్వహించిన భారీ భహిరంగా సభలో పాల్గొని నియోజకవర్గ ప్రజలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా ఇవ్వడం జరిగింది.

ఈ సంధర్భంగా ముఖ్యమంత్రి గారు ప్రసంగిస్తు నిమ్స్ (%చీ×ఫ్జ్%) పరిశ్రమలో భూములు కోల్పోయిన 5,612 మంది రైతులకు ఇందిరమ్మ ఇళ్ళు ఇచ్చి వారిని ఆదుకుంటాం అని హామీ ఇవ్వడం జరిగింది. షుగర్ ఫ్యాక్టీరి పునఃప్రారంభం చేసి చెరుకు రైతులకు,సరైన గిట్టుబాటు ధర కల్పిస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది. అదేవిధంగా ప్రజా ప్రభుత్వంలో ఇచ్చినా హామీలను నెరవేర్చడంలో ఎట్టి పరిస్థితులలోనూ వెన్నక్కి తగ్గేది లేదు అని స్పష్టం చేశారు.ముఖ్య%శీ%గా ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట వేసే కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ప్రారంభించడం జరిగింది. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మన ప్రభుత్వ లక్షమాని చెప్పడం జరిగింది.మరియు కష్ట కాలంలో పార్టీని విడకుండా నిజాయితీగా పార్టీ కోసం పని చేసిన నాయకులకు, కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా నిలుస్తాం అని వారికి భరోసా ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారులు వెం. నరేందర్ రెడ్డి గారు, షబ్బీర్ అలీ గారు, శాసన సభ్యులు, సంజీవ్ రెడ్డి గారు, మదన్ మోహన్ రావ్ గారు,లక్ష్మీ కాంత రావ్ గారు,ఇండస్ట్రియల్ ఛైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి గారు,మైనారిటీ ఫుడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ ఫాహీం గారు, సెట్విన్ ఛైర్మెన్ గిరిధర్ రెడ్డి గారు, మండల అధ్యక్షులు హన్మంత్ రావ్ పాటిల్ గారు, శ్రీనివాస్ రెడ్డి గారు, రామలింగారెడ్డి గారు,మాక్సూద్ అహ్మద్ గారు, నరసింహా రెడ్డి గారు, పట్టణ అధ్యక్షులు కండేం.నర్సింలు గారు మరియు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## శాస్త్రి సంస్కృతిని భద్రపరిచిన యోధుడు.

**-విజయవాడ సమీపంలోని చిన్నగ్రామం పరమేశ్వర పురం.**

**మంత్రాలయం మే 22 పల్లె వెలుగు(ప్రతినిధి)** పరమేశ్వరపురం గ్రామంలో జన్మించాడు శాస్త్రి అనే బాలుడు. చిన్నప్పటి నుంచే తెలివిగా ఉండే శాస్త్రి, చదువులో ప్రతిభావంతుడు. గ్రామం మొత్తం అతన్ని చూసి గర్వపడేది. ఉపాద్యాయులు, కుటుంబ సభ్యులు అందరూ ఒకే మాట శాస్త్రి ఓరోజు పెద్ద సాఫ్ట్వేర్ ఇంజినీర్ అవుతాడు. అయితే, శాస్త్రి మనస్సు మాత్రం భిన్నంగా ఆలోచించేది. అతను చిన్నప్పటి నుంచే తన తాతయ్యను ఒక పూజారి అయిన వ్యక్తిని చూసి ప్రేరణ పొందాడు. ఆయన బ్రహ్మ ముహూర్తంలో లేచి స్నానం చేసి, ఆలయంలో పూజలు చేసేవాడు. నిష'తో భక్తితో ఆలయ సేవ చేసేవాడు. కానీ, ఆసేవకు వచ్చిన ఆదాయం మాత్రం చాలా తక్కువ. ఒక్కోసారి సరైన భోజనం లేకుండానే ఆత్మార్పణంతో సేవ చేసేవాడు.ఇలాంటి కుటుంబం నుంచే వచ్చిన శాస్త్రి, పదో తరగతి తరువాత తండ్రిని ఆశ్చర్య పరిచాడు. నాన్న, నేను గురుకులంలో చేరాలని అనుకుంటున్నాను. పండితుడిగా జీవించాలని అనుకుం టున్నాను, అన్నాడు. తండ్రి ఆశ్చర్యంతో అన్నాడు. శాస్త్రీ, నువ్వు ఐఐటీ ర్యాంకు తీయగలవు. ఎవరూ నిన్ను ఆపలేరు. ఇంజినీర్ అవ్వగలవు. నీ భవిష్యత్తు చాలా వెలుగైన దిగా ఉంటుంది. ఎందుకు ఈమార్గం? శాస్త్రి నవ్వుతూ సమాధానం ఇచ్చాడు:నాన్నా అందరూ తమ తమ వ్యక్తిగత అభివ ృద్ధి గురించి ఆలోచిస్తారు. కానీ మన దేవాలయాల గురించి ఎవరు ఆలోచిస్తారు? మన సంప్రదాయాల్ని ఎవరు కాపాడతారు? ఎవరో ఒకరు భక్తి మార్గాన్ని ఎంచుకోవాలి కదా? ఆమాటలు నాన్న గుండెను తాకాయి. తర్వాత రోజునే శాస్త్రి స్థానిక గురుకులంలో చేరాడు. వేదాలు, ఉపనిషత్తులు, ధర్మశాస్త్రాలు నేర్చుకుంటూ, పండితునిగా మారాడు. కొన్ని సంవత్సరాల తర్వాత శాస్త్రి తిరిగి పరమేశ్వరపురానికి తిరిగివచ్చాడు. ఇప్పుడు అతను ఓనిషా?తుడు. ఆలయంలో ప్రధాన పూజారి అయ్యాడు. అతను చేసే హోమాలు, శాంతి పూజలు, వివాహ కార్యక్రమాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి డిమాండ్ పెరిగింది. కానీ ఒకసారి, ఒక వ్యక్తి అతని పూజకి డబ్బు అడిగినప్పుడు, చిరాకుగా అన్నాడు. అంతకంటే తక్కువగా చేస్తే మీరు బ్రాహ్మణుడు అంటూ డబ్బు కోరుతున్నాడని చులకన చేస్తారు. ఎంత విచిత్రం! శాస్త్రి ముసిముసిగా నవ్వి అన్నాడు: మీరు మీ ఉద్యోగానికి జీతం అడుగు తారు కదా? అలా నేనూ అడుగుతాను. నాకు కూడా కుటుంబం ఉంది, పిల్లలు ఉన్నారు. కానీ నేను చేసే పని పుణ్యంగా ఉంది కాబట్టి నేను డబ్బు అడిగితే పాపమై పోతుందా? ఆమాటలు అక్కడ ఉన్న అందరికీ నిద్రలేపాయి. పూజారుల సేవకు గౌరవం ఇవ్వాల్సిన అవసరం ఉందని గ్రహించారు. గ్రామంలోని యువతలో చాలామంది ఆచారాలను నేర్చుకోవాలనే తపనతో శాస్త్రిని ఆశ్రయించారు. ఆలయంలో 'వేద పాఠశాల' కూడా ప్రారంభమైంది. శాస్త్రి ఒక సాధారణ యువకుడు కాదు అతను సంస్కృతికి ప్రాణం పోసిన యోధుడు.

## ఎన్టీఆర్ వైద్య సేవ రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలి:

## రాష్ట గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధి


**ఏలూరు ఆశ్రమ్ ఆసుపత్రిని ఆకస్మికంగా సందర్శించి మంత్రి**



**ఏలూరుచీఫ్ బ్యూరో, మే, 23 పల్లె వెలుగు** ఎన్టీఆర్ వైద్య సేవ రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని ఆశ్రమ్ ఆసుపత్రి వైద్యాధికారులను రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖా మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. స్థానిక ఆశ్రమ్ ఆసుపత్రిని శు క్రవారం మంత్రి సందర్శించి ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా చికిత్స పొందుతున్న ప్రతీ ఒక్కరి వద్దకు వెళ్లి వారికి అందుతున్న సేవలను గురించి మంత్రి పార్థసారథి అడిగి తెలుసుకున్నారు. ఈ సందరరేగా మంత్రి పార్థసారథి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతీ పేదవాడికి ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా కార్పొరేట్ స్థాయి వైద్య సేవలందించేందుకు క ృషి చేస్తున్నదన్నారు. 25 లక్షల రూపాయల వరకు వివిధ రకాల శస్త్ర చికిత్సలు ఉచితంగా చేయబడతాయన్నారు. ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వచ్చిన వారికి వారు సంత ృప్తి చెందేలా చికిత్స అందించాలన్నారు. గుండెపోటు, రోడ్డు ప్రమాద వంటి అత్యవసర సేవల నిమిత్తం ఆసుపత్రికి వచ్చిన వెంటనే చికిత్స అందించి వారి ప్రాణాలు నిలపాలన్నారు. ఆసుపత్రిలోని అత్యవసర సేవల విభాగం, ఎముకుల చికిత్స విభాగం, ఎన్టీఆర్ వైద్య సేవ విభాగం, సాధారణ వార్డులను సందర్శించి ఆసుపత్రిలో వారికి అందుతున్న వైద్య సేవలను గురించి మంత్రి పార్థసారథి అడిగి తెలుసుకున్నారు మంత్రి వెంట ఆశ్రమ్ ఆసుపత్రి సీఈఓ డా. హనుమంతరావు, వివిధ వైద్య విభాగాల వైద్యులు, సిబంది పాల్గొన్నారు.



## రాగలరోజులలో రాఘవేంద్రు లని పేర్గాంచు పుత్రరత్న జననం



**మంత్రాలయం మే22 పల్లె వెలుగు (ప్రతినిధి)** పూవు పుట్టగానే పరిమళించును. పుట్టక మునుపే పరిమళించిన ఉదంతమిది. గోపికాంబ గఠరే దాల్చినది. గోపికాంబ, తిమ్మనభట్టుల సంతోషం నకు అవధిలేదు. వరప్రసాదుడైన పుత్రరత్నమే పుట్టి తన ప్రకాశం ఎల్లెడల ప్రసరింపజేయునని వారి ప్రగాఢనమ్మకం. వేంకటేశుని వరమెట్లు ఒమ్ము కాగలదు. దశసర్గములతో కూడిన %--%రాఘవేంద్రవిజయం నేడు సంస్క ృత కావ్యం శ్రీరాఘవేంద్రుల పూర్వాశ్రమపు అక్కగారైన వేంకటాంబా సత్పుత్రులైన నారాయనా చార్యుల కవనం. శ్రీవారి పూర్వాశ్రమపు మేనళ్ళుడు రచించిన ఈ కావ్యమందు దశలవారిగా శ్రీవారి జననం నుండి విద్యభ్యాసం, వైరాగ్యం మొదలుగా గల జీవిత ఘట్టములు హ ృదయంగముగ వరి?ంచబడినవి. అందరిని అచ్చెరవొందించిన అనన్య భక్తుని అసాధారణ లీలలే అందు వరి?తములు. ఆభక్తాగ్రణియే గురు శ్రీసుధీంద్రుల పిమ్మట పీఠమెక్కిన పరమ భాగవతోత్తముడు, ప్రతిభాశాలి శ్రీరాఘవేంద్ర గురు సార్వభౌములవారు విషు? భక్తిని, వైష?వ సంస్క ృతిని విఘు?సర్వోత్తమత్వమును చాటి చెప్పిన విస్తృత కీర్తిశాలి, వైష?వ యతిశ్రేష్టుడు ఇతడే. గోపికాంబ గఠరే నందలి శిశువు మరెవరో కాదు. రాగల రోజుల్లో రాఘవేంద్రుడు అను పేరబరుగు శంకుకరు?ణి అవతారం. భగవత్కార్య సాధనకై శంకుకరు?డు కోరి చేరుకొన్న మాత ృగఠరే. నెలతప్పిన మహిళలకు వేవిళ్ళు సహజం. వివిధ రుచుల రుచి చూడు కోర్కెలు మెండు. పులుపన్న పట్టెడానందం పడతులకు. గఠిణీ స్త్రీ గోపికాంబ కోరికలివికావు. గఠస్థ శిషువు ఎవరు. గురుపీఠమును అధిరోహించు గురుసార్వ భౌముడు, కాషాయాంబర ముల కట్టబోవు క ృపామయుడు, కనకనే గోపికాంబకు కాషాయరంగన్న కడు ప్రీతి. కడుపులో ఉన్నది కాషాయవస్త్రధారి కాగల సన్యాసి అని అప్పుడే సూచన. భగవత్కథలందు ఆమె ఆసక్తి అతని ఆర్తత్రాణ పరాయణ తత్వం. మరిమరీ వినవలెనను అభిలాష, ఎన్నోనోములు నోచనోగదా ఆసతీమణి. జగద్గురువే ఆ జనని గఠరే నందుండెనుగదా. లోక పూజ్యులకు అట్టి తల్లిదండ్రులకు అద ృష్టమే అద్రుష్టం. పాజక క్షేత్రమునందలి వేదవతి, మద్యగేహభట్టుల ఇంట పుట్టిన మధ్వాచార్యుల జననమీ సందఠమున జ్ఞప్తికి వచ్చుచున్నది. ఉన్నతోన్నత వ్యక్తులనే వారి జననీ జనకులుగా చేసుకొందురు. గోపికాంభ, తిమ్మనాభట్టులు జగత్ప్రసిద్ద జగద్గురువుని జననీ జనకులుగా ఉండబోవుట ఆ పరమాత్ముని పవిత్ర ప్రత్యేక సంకల్పం. ఏమాదంపతుల పుణ్యం. ఇది ఆదంపతుల ఎన్ని జన్మల పుణ్యభాగ్యం కదా!

## శ్రీకృష్ణుడు ద్వారకను ఏలింది నిజమే.

## -క్రీస్తుపూర్వం 3012లో మరణం

## -నిర్ధారించిన నాసా

**మంత్రాలయం మే23 పల్లె వెలుగు (ప్రతినిధి)** ద్వాపరయుగంలో ధరణీపాలుడు శ్రీకృష?డు హిందువుల విశ్వాసం. చెరసాలలో పుట్టిన గోపాలుడు గోకులంలో పెరిగి బ ృందావనం నందు రాసలీలలు ఆడారని వారి నమ్మకం. ద్వారక రాజధానిలో ఆయన అష్టభార్యలతో పరిపాలన సాగించారని పురాణాలు పేర్కొంటున్నాయి. ఇదంతా కల్పితగాథ అని నాస్థికుల వాదన. ఆస్థికులు మాత్రం ఇది నిజమేనని నమ్ముతారు. ఇదే విషయమై ఎంతో ఎంతో కాలంగా వాదప్రతివాదాలు చోటుచేసుకుంటున్నాయి. అయితే ద్వారకలోని సముద్ర గఠరేలోంచి బయట పడుతున్న అవశేషాలు మాత్రం శ్రీక ృష?డి అస్థిత్వాన్ని నిరూపిస్తున్నాయు. ద్వాపర యుగంలో ఆయన ఈభూమి మీద పరిపాలన సాగించాడు అన్నది వాస్తవమని అమెరికా అంతరిక్ష పరిశోధనాసంస్థ తాజా ప్రకటించింది. క్రీస్తు పూర్వం 3012 ఫిబ్రవరి 17వ తేదిన శ్రీక ృష?డు తనువు చాలించాడని లెక్క కట్టింది. ఆధునిక పరిజ్ఞానం ఉపయోగించి ఖగోళశాస్త్రం ఆధారంగా ఈ లెక్కలు వేసినట్లు నాసా వెళ్ళడించింది. శ్రీకృష?డు అద ృశ్యమైన రోజున నవగ్రహాలు, మేషరాశి ఒకే రేఖపై నిలిచాయని కూడా పేర్కొంది. ప్రపంచ వ్యాప్తంగా శ్రీకృష?డిపై అనేక పరిశోధనలు జరుగుతున్నాయి. అందులో భాగంగానే నాసా పరశోధన జరిపి ఈ వివరాలను వెళ్ళడించింది.

# లేఖ నాదే.. డాడీ దేవుడు:రహస్యంగా రాసిన లేఖ బయటికి 'లీక్' ఎలా అయ్యింది? కల్వకుంట్ల కవిత క్లారిటీ!

**హైదరాబాద్ న్యూస్ టుడే( పల్లె వెలుగు ) మే 23**

హమ్మయ్య.. కల్వకుంట్ల కవిత క్లారిటీ ఇచ్చారు. తన డాడీకి రాసిన లేఖ తన దస్తూరేనని ఒప్పుకున్నారు. గతంలో కూడా ఇటువంటి లేఖలు అనేకం రాశానని చెప్పారు. కానీ తాజాగా రెండు వారాల క్రితం రాసిన లేఖ ఇప్పుడెలా బయటకు వచ్చిందో తెలియాల్సిన అవసరముందన్నారు. రహస్యంగా రాసిన లేఖ బయలకు 'లీక్' ఎలా అయ్యింది? అంటూ ప్రశ్నించారు. కుమారుని గ్రాడ్యుయేషన్ కార్యక్రమంలో పాల్గొనేందుకు అమెరికా వెళ్లిన ఎమ్మెల్సీ కవిత శుక్రవారం రాత్రి తిరిగి హైదరాబాద్ చేరుకున్నారు. శంషాబాద్ ఎయిర్ పోర్టులో మీడియాతో మాట్లాడారు. తన తండ్రి దేవుడని చెప్పారు. కాకపోతే ఆ దేవుని చుట్టూ కొన్ని దయ్యాలున్నాయని సెలవిచ్చారు. డాడీ నాయకత్వంలోనే బీఆర్ఎస్ ముందుకు వెడుతుందన్నారు. డాడీకి లేఖ రాయడంలో వ్యక్తిగత ఎజెండా ఏమీ లేదని తేల్చేశారు. పార్టీ శ్రేయస్సు కోసమే ఉత్తరం రాసినట్లు చెప్పారు. మొత్తంగా తాను సీక్రెట్ గా రాసిన లేఖ ఎందుకు లీకయ్యింది? ఎలా లీకయ్యింది? తాను రాసిన లేఖ లీక్ అయితే పార్టీలో సామాన్య కార్యకర్త పరిస్థితి ఏమిటని కూడా కవిత ప్రశ్నించారు. ఆ కుట్రదారుడు ఎవరో తెలియాల్సిన అవసరముందని అభిప్రాయపడ్డారు. పార్టీలోని వ్యక్తులే లెటర్ లీక్ చేశారని, కుటుంబం, పార్టీ ఐక్యంగానే ఉన్నాయని, తమ నాయకుడు కేసీఆరేనని, ఎలాంటి ఇతర ఆలోచన లేదని కవిత కుండబద్దలు కొట్టారు. మొత్తంగా కవిత రాసిన లేఖపై ఇప్పటి వరకు ఉన్న సందేహాలన్నీ పటాపంచలయ్యాయి. ఎటువంటి లెటర్ హెడ్ లేకుండా, ఓ తెల్ల కాగితంపై రాసినట్లు గల లేఖ పేజీలపై భిన్నవాదనలు వినిపించాయి. కానీ ఆ లేఖ తానే రాసినట్లు కవిత వెల్లడించడంతో భిన్నాభిప్రాయాలకు ఫుల్ స్టాప్ పడినట్లే భావించవచ్చు. కానీ అమెరికా నుంచి తిరిగొచ్చాక శుక్రవారం రాత్రి ఎయిర్ పోర్టులో కవిత మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ ను దేవునిగా అభివరి?ంచారు. అదే సమయంలో ఆయన చుట్టూ దెయ్యాలు ఉన్నట్లు వ్యాఖ్యానించారు. దీంతో కేసీఆర్ చుట్టూ గల దెయ్యాలు ఎవరు? అనేది ఇప్పుడు గులాబీ పార్టీ కేడర్ లో జరుగుతున్న భారీ చర్చ. కవిత దయ్యాలుగా ప్రస్తావించిన వ్యక్తులెవరు? కవిత ఎవరిని ఉద్దేశించి దయ్యాలు.. అనే పదాన్ని వాడారు? కవిత తన కుటుంబ సభ్యుల్లో ఎవరినైనా ఉద్దేశించి ఆ పదాన్ని వాడారా? లేక బంధువుల గురించి ఉటంకించారా? పార్టీకి చెందిన ఎవరైనా



ఇతర నాయకులను దయ్యాలుగా పేర్కొన్నారా? అనే ప్రశ్నలపై భిన్న కోణాల్లో చర్చ సాగుతోంది. ఒకే పార్టీలో గల ఓ తండ్రికి కూతురు లేఖ రాయడమే విచిత్రమని, లేఖ లీకైన తర్వాత తన తండ్రి దేవుడని పేర్కొంటూ, ఆయన చుట్టూ దయ్యాలు ఉన్నాయనడంలో అసలు ఆంతర్యమేంటనే చర్చ బీఆర్ఎస్ వర్గాల్లోనే సాగుతుండడం విశేషం. 'దయ్యాలు' పద ప్రయోగం ద్వారా పార్టీలో ఎవరిని బలి చేస్తారనే ప్రశ్నను కూడా బీఆర్ఎస్ వర్గాలు ఆలోచించడం మొదలయ్యాయి .

# ఉచిత వేసవి శిబిరంతో చిన్నారుల్లో మేధో వికాసం





**- ఫన్ అండ్ లెర్న్ కార్యక్రమాలతో సృజనాత్మక నైపుణ్యాలు**

**- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

**ఎన్టీఆర్ జిల్లా చీఫ్ బ్యూరో మే 23 పల్లె వెలుగు** వేసవి సెలవులను సద్వినియోగం చేసుకునేలా చిన్నారుల ప్రతిభను వెలికితీసేలా పేరాల అంకినీడు గారి స్మృత్యర్థం లయన్స్ క్లబ్.. ఉచిత వేసవి శిబిరం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని.. ఇలాంటి శిబిరాలు చిన్నారుల్లో మేధో వికాసానికి తోడ్పడతాయని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. కలెక్టర్ లక్ష్మీశ శుక్రవారం విజయవాడ న్యూ ఆర్టీసీ కాలనీ, మథర్ థెరిసా మునిసిపల్ పార్కులో చిన్నారులకు ఏర్పాటుచేసిన ఉచిత వేసవి శిబిరాన్ని సందర్శించారు. ఈ శిబిరాన్ని ఏప్రిల్ 29న ప్రారంభించి.. శుక్రవారం వరకు మొత్తం 25 రోజుల పాటు నిర్వహించినట్లు నిర్వాహకులు వివరించారు. ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 8 గంటల వరకు వివిధ క్రీడలతో పాటు క్విజ్, స్టోరీ టెల్లింగ్, చిత్రలేఖనం, క్రాఫ్ట్ తదితర అంశాల్లో చిన్నారులు పాల్గొన్నట్లు తెలిపారు. సామాజిక నైపుణ్యాలను అలవరిచేలా గ్రూప్ టాస్క్‌ను కూడా ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఈ సందరరేగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ వేసవి శిబిరంలో చిన్నారుల శారీరక వికాసంతో పాటు మానసిక వికాసాన్ని పెంపొందించే కార్యక్రమాలను ఏర్పాటుచేశారని.. భావితరాలకు బంగారు భవిష్యత్తును అందించే లక్ష్యంతో ఏర్పాటు చేసిన ఇలాంటి శిబిరాలు ఆదర్శనీయమని పేర్కొన్నారు. శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించిన బృందానికి కలెక్టర్ లక్ష్మీశ అభినందనలు తెలిపారు. వివిధ పోటీల్లో ప్రతిభకనబరిచిన చిన్నారులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉచిత వేసవి శిబిరం నిర్వాహకులు సీఎంవో అధికారి డి.శ్రీనివాసన్, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ డిపార్టుమెంటు జాయింట్ ఐజీ టి.సరోజ, వాలంటీర్లు పాల్గొన్నారు.





# రాష్ట్రాన్ని గాడిన పెట్టాలంటే పదేళ్లు పడుతుంది సీఎం చంద్రబాబు నాయుడు

**ఢిల్లీ చీఫ్ బ్యూరో మే 23 పల్లె వెలుగు** : 2019-24 మధ్య ఏపీలో భారీగా విధ్వంసం జరిగింది - వైసీపీ చేసిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గాడిన పెట్టాలంటే పదేళ్లు పడుతుంది - మా ప్రభుత్వం రాగానే రాష్ట్రాన్ని పునర్నిర్మిస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చాం - రాష్ట్రాన్ని పునర్నిర్మించేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం - ఇంత వరకు ఎప్పుడూ చూడనటువంటి విధ్వంసం గత ఐదేళ్లలో జరిగింది - గత ప్రభుత్వం రూ.1.20 లక్షల కోట్ల బిల్లులు చెల్లించకుండా బకాయిలు పెట్టింది - వైసీపీ చేసిన విధ్వంసానికి ప్రజలు సరైన తీర్పు ఇచ్చారు - ఎవరూ ఊహించని విధంగా ప్రజలు మాకు విజయం కట్టబెట్టారు - ఈ ఏడాదిలో రాష్ట్రానికి అత్యధికంగా పెట్టుబడులు వచ్చాయి - ఢిల్లీకి వచ్చిన ప్రతీసారి ఏడుగురు కేంద్రమంత్రులను కలుస్తున్నా - మా ప్రభుత్వం ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీని తీసుకొచ్చింది - ఏపీ ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ ప్రకారం 72 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీని ఉత్పత్తి చేయాలి - రూ.28,346 కోట్ల విలువైన గ్రీన్ ఎనర్జీ కారిడార్ ఇవ్వాలని ప్రహ్లాద్ జోషిని కోరాం - గ్రీన్ ఎనర్జీ కారిడార్ నిర్మాణానికి ప్రహ్లాద్ జోషి సానుకూలంగా స్పందించారు - సూర్యఘర్ కింద 35 లక్షల కుటుంబాలకు విద్యుత్ ఇవ్వాలని ఆకాంక్షించాం - సూర్యఘర్ కింద ప్రతి నియోజకవర్గంలో 10 వేల కుటుంబాలకు విద్యుత్ ఇస్తాం - సూర్యఘర్ అమలుకు మద్దతు ఇవ్వాలని కేంద్రాన్ని కోరాం - కుసుమ్ కింద 2 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి కేంద్రం అనుమతి ఇచ్చింది - రాష్ట్రం గ్రీన్ ఎనర్జీ హబ్‌గా మారబోతుంది - గ్రీన్ ఎనర్జీ ద్వారా 24 గంటలూ విద్యుత్ సరఫరా చేసేందుకు వీలవుతుంది - ఆపరేషన్ సిందూర్‌ను విజయవంతం చేసిన రాజ్‌నాథ్‌సింగ్‌కు అభినందనలు తెలిపాను - జగ్గయ్యపేట-డోలకొండ క్లస్టర్‌లో 6 వేల ఎకరాలు అందుబాటులో ఉంది - జగ్గయ్యపేట-డోలకొండ క్లస్టర్‌ను మిస్సైల్ అండ్ అమ్యూనేషన్ ప్రొటెక్షన్ కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరాం - లేపాక్షి-మడకశిర క్లస్టర్‌లో మిలిటరీ అండ్ సివిల్ ఎయిర్‌క్రాఫ్ట్ , ఎలక్ట్రానిక్ తయారీ కేంద్రం ఏర్పాటు చేయాలని కోరాం - విశాఖ-అనకాపల్లి క్లస్టర్‌లో



నేవల్ ఎక్స్‌పరిమెంట్ కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరాం - కర్నూలు-ఓర్వకల్లు క్లస్టర్‌లో మిలిటరీ డ్రోన్లు, రొబోటిక్స్, అడ్వాన్స్ డిఫెన్స్ కాంపోనెట్స్ తయారీ చేయాలని కోరాం - తిరుపతి ఐఐటీలో డీఆర్డీవో సెంటర్ ఆఫ్ ఎక్స్‌లెన్స్ పెట్టాలని కోరాం - మా ప్రతిపాదనలకు కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌సింగ్ సానుకూలంగా స్పందించారు - రాష్ట్రంలో సైనిక కంటోన్మెంట్ పెట్టాలని కోరా.. సానుకూలంగా స్పందించారు - జలశక్తి మంత్రి సి.ఆర్.పాటిల్‌తో పోలవరంపై చర్చించాను - పోలవరాన్ని 2027లోపు పూర్తి చేసేలా ప్రణాళిక ఉంది - ఎంత త్వరగా వీలైతే.. అంత త్వరగా పోలవరాన్ని పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం

- పోలవరం నాణ్యతలో రాజీపడం - రూ.400 కోట్లతో నిర్మించిన డయాఫ్రమ్ వాల్‌ను గత ప్రభుత్వం దెబ్బతీసింది - గత ప్రభుత్వ నిర్వాకం వల్ల మళ్లీ రూ.980 కోట్లు పెట్టి డయాఫ్రమ్ వాల్ నిర్మిస్తున్నాం - పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు రూ.80 వేల కోట్లు ఖర్చవుతుంది - పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ద్వారా 200 టీఎంసీలను దారి మళ్లించవచ్చు - పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు వల్ల ఇతర రాష్ట్రాలకు ఎలాంటి ఇబ్బంది లేదు - సముద్రంలో కలిసే నీళ్లను పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తరలిస్తాం - కేంద్రం అనుమతి ఇవ్వగానే పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు ప్రారంభిస్తాం - శాంతిభద్రతలపై కేంద్ర హోంమంత్రి అమిత్‌షా సమీక్షించారు - శాంతిభద్రతల కోసం కేంద్రహోంమంత్రి కొన్ని సూచనలు ఇచ్చారు - అమరావతిని విభజన చట్టంలో పెట్టాలని కోరాం.. సానుకూలంగా స్పందించారు - ఆర్డీటీ అంశాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా దృష్టికి తీసుకెళ్లాం - పూర్వోదయ పథకం మరికొన్ని నిధులు ఇవ్వాలని ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కోరాను - పోలవరం-బనకచర్ల ప్రాజెక్టుకు ఆర్థికంగా సహకరించాలని నిర్మలా సీతారామన్‌ను కోరాం - మా ప్రతిపాదనలకు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ సానుకూలంగా స్పందించారు - సంక్షేమాన్ని కొనసాగిస్తూనే.. అభివృద్ధి చేస్తున్నాం - సంపద సృష్టించాలంటే ప్రభుత్వం కొత్త విధానాలు తీసుకురావాలి - కేంద్రం నుంచి ఆర్థికసాయమే కాదు.. అనుకూలమైన ప్రతిపాదనలు కావాలి సీఎం చంద్రబాబు

# శ్రీవారి పూర్వజులు

**మంత్రాలయం మే22 పల్లె వెలుగు (ప్రతినిధి)** దక్షిణ భారతదేశమునేలిన వారిలో కదంబులు, చాళుక్యులు ప్రాచీనులు. వారి వైదిక ధర్మములభిమానించి బ్రాహ్మణుల గౌరవించి, వారికున్నత పదవులిచ్చి ఆదరించిరి. ప్రఖ్యాతులగు విజయనగర సామ్రాజ్యా దీశులు కూడా బ్రాహ్మనాభి మానులే. ఆరోజులలో షాష్టిక వంశమను అరువది ప్రాచీన ప్రాచీన బ్రాహ్మణ కుటుంబం ములలో పదునాలుగు గోత్రములు ఆరోజుల్లో పేర్గాంచినవి. గౌతమ గోత్రమునకు చెందిన బీగముద్రె ఇంటివారు శ్రీరాఘవేంద్ర యతీంద్రుల పూర్వజులు. శ్రీక ృష?భట్టని సుపరిచితుడు. కళాపోషకుడు శ్రీక ృష?దేవ రాయలాతని సమకాలీన చక్రవర్తి. కళాభిమానిగాన క ృష?భట్టుని ఆస్థాన పండితుడుగా చేసుకున్నాడు. కనకాచలభట్టు ఆయన కుమారుడు. తిమ్మనభట్టు అతని మనువడు. వీణావాదన వారి కులవిద్య. సనాతన సాంప్రదాయాలు వారి సొత్తు. క్రీ. శ. 1565వ సంవత్సరం ఒక పీడా సంవత్సరం. విజయనగర సామ్రాజ్యం కూకటివేళ్ళతో పెకలింపబడిన దురద ృష్ట సంవత్సరమది. హిందుత్వము హిందూసంస్క ృతి మంటగలిపినది. ఆనాడు జరిగిన రక్కసితంగడి యుద్ధములో ముస్లిముల కరవాలముల కెర అయినాడు. శ్రీక ృష?దేవరాయల అల్లుడు అలియ రామరాయలు విజయనగర నెరజోదులు సర్వసైన్యాధిపతి. బహమనె సామ్రాజ్య చీలికలైన దక్కనునందలి ఐదు స్వతంత్ర ముస్లిం రాజ్యాలు ఏకమై హిందూసైన్యముల తరిమికొట్టి క ృషా?నది దాటి రాజధాని నగరమగు విజయనగరము (నేటిహంపి)ప్రవేశించినవి. కంటికి కనిపించిన కళాఖండములు, చేతికి దొరికినవన్నియు, ముస్లిం సైనికుల కరవాల ఘాతములకు గురైనవి. కార్చిచిచ్చు కళాఖండముల స్థానం గైకొన్నది. ఆరు నెలలు సాగిన ఈధౌష్ట్యం రాజధాని నగరమును స్మశానవాటికగా మార్చినది. విజయనగర శోభ అంతరించినది.రాజకుటుంబం వారు తినవచ్చునను మేయ వచ్చునను రీతి ప్రాణములర చేత బెట్టుకొని నేటి అనంతపురం జిల్లా యందలి పెనుగొండ దుర్గమును ఆక్రమించిరి. రాజాధరణ మ ృగ్యమైనది. గానకళనే నమ్ముకొన్నవారు, కవులు, మున్నగు రాజాశ్రితులు కూడా రక్షణలేని రాజధాని వదలి పొట్టకూటికై దూరదేశములకు పరుగులిడినారు. వీణాతిమ్మనభట్టు అట్టి కాందిశీకులలో ఒకరు. దక్షిణాన ఉన్న కుంబకోణ నగరం చేరుకొన్నారు. శ్రీరంగదేవరాయలనెడు రాజు ఆప్రాంతం రాజు కళాభిమాని, పండితపోషకుడు. కుంభకోణంలో మద్వమత మఠం ఒకటి ఉండియున్నది. శ్రీసురేంద్రతీర్థ శ్రీపాదులవారు ఆ మఠపు పీఠాధిపతి. రాజాధరణ పొందిన యతివర్యుడతడు. వీణాతిమ్మన భట్టు ఇతని ఆశ్రయం పొందెను. ధర్మపత్ని అయిన గోపికాంబతో కలిసి అతడు కుంభకోణనగరపు బ్రాహ్మణ అగ్రహారంలో సుఖముగా జీవించసాగెను. కొంతకాలమైన తర్వాత తిమ్మనభట్టు దంపతులు తిరుమల యాత్రచేసి వెంకటాంబ అను పుత్రికను, గురురాజ అను పుత్రుని సంతానముగా బడసిరి. అది తుండీర మండలం శ్రీసురేంద్రతీర్థుల అనంతరం శ్రీవిజయీంద్రులు, శ్రీసుధీంద్రులు కుంభకోణం నందలి మఠానికి మఠాధిపతులైరి. వీరి సమకాలీన రాజు చెవ్వప్ప నాయకుడు. తంజావూరు అతని రాజధాని. అతని ఆదరణ, పోషణ శ్రీవిజయీంద్ర, సుధీంద్రులకు లభించినవి. తిమ్మనాభట్టు గోపికాంబ దంపతులు మరొక సంతానము నాశించిరి. ఓ కోరిక కూడా దైవప్రేరణయే. దంపతులిరువురూ కామితార్థ ప్రదాత, కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరుని గూర్చి తీర్థయాత్ర చేసి తమ అభీష్టమును ఆసర్వజ్ఞునికి తెలియజేసినారు. వైష?వాగ్రణి, విష?భక్తడే తమకుమారుడిగా జన్మించవలెనని ఆదేవదేవుని కోరుకున్నారు.

# మహిళల మనస్సులలో మౌన గీతాలు



**మంత్రాలయం మే22 (పల్లె వెలుగు (ప్రతినిధి)** ఈథనం చదివిన తర్వాత, ప్రతిపదం వెనక దాగిన మౌన గాథలు మన నాభికుండలోని బిందువును తాకుతాయి. ఇవి మన వేదనలూ కావచ్చు, మన తల్లుల దుఃఖాలూ కావచ్చు, దశాబ్దాలుగా మలిగిపోయిన కలలూ కావచ్చు. అయితే వాటికి పరిణామం ఇచ్చినది ఒక్క అమ్మ ఆత్మవిశ్వాసం. ఒక్క మహిళ బంధించబడిన నిశ్శబ్దంలో ఉన్న విలయం. కుందుర్తి గారి కవిత్వం సగటు జీవితాన్ని గొప్ప సందేశంగా మార్చిన కళ. కేవలం ఇంటి ఇల్లాలు అనే పదాన్నితీసుకొని, దానికి అర్థాల వితానం తెరిచి, ఒక్కొక్క కవితలోనూ, ఒక్కొక్క మనిషిని పలకరించారు. ఇవి కవితలు కాదు. తలపుల చరిత్రలు,మానవత్వపు మౌన గాథలు, దాచిన గాయాల భాష్యాలు. ఒక తల్లి వంట గదిలో చేసిన ప్రతివంట, ఒక్కో కవితలా మారినప్పుడు మనసు తడవక తప్పదు. నిన్ను రాయిలా మేమెంత మార్చినా మెత్తదనాన్ని మిఠాయిలా దాచావు అంటూ తల్లి మీద రాసిన ఈపంక్తులు, కేవలం భావావేశమే కాదు, తల్లి మనిషిగా కాదు, ఒక దేవతగా ఎలా మారిందో మనకి గుర్తు చేస్తుంది. తల్లి తన కోరికలు చంపుకొని, పిల్లల కోసమే బ్రతికే జీవదానం ఇది. ఇక నువ్వు గీయలేదు గానీ, నేనెన్నో గీతలు దాటాను అనగానే ఒక్కసారిగా మన తండ్రి ముఖం కన్నీటి పొరల్లో తేలుతుంది. మన తండ్రుల ప్రేమ ఎప్పుడూ పదాల్లో ఉండదు. కానీ వారి మౌనాన్ని ఎప్పటికైనా చదివే ఒక్క పంక్తి ఉంటే, అది ఈలైన్. ఓతండ్రి ముసి ముసిగా పంచిన ప్రేమను, ఆమె పదం నిటారుగా పలికించినప్పుడు. మన గుండె లోపల కల్లిబొల్లి కబుర్లు వినిపించ గలుగు తాయి. గాజు పూలను ఏరుకున్న నేలని నేను, ముళ్ళతో మాలలు అల్లుకొని మనసులో తురుముకున్నా అనే పదాలు కవయిత్రి అంతరంగిక ఉద్వేగాలను ఎంతో సున్నితంగా, ఆవేదనతో కలిపి చెబుతున్నాయి. ఆమె కవిత్వంలో ఉన్న భావోద్వేగాల సంక్లిష్టత మనసును కదిలిస్తుంది. ఆమె భావాలు విరుద్ధతల మేళవింపు సంప్రదాయం పట్ల పూర్తి తిరస్కారం కాదు, అదే సమయంలో సమర్థన కూడా కాదు. ఈమె దృష్టికోణం జీవన పరిపక్వతతో కూడినది. కుటుంబ బంధాలకు గౌరవం ఇస్తూనే, స్త్రీ వ్యక్తిత్వం కోసం పోరాడాల్సిన అవసరాన్ని గుర్తించటం, ఆమె భావాల వైశాల్యానికి నిదర్శనం. పరువు అనే పేరుతో బంధించే వ్యవస్థపై ఆమె నిశ్శబ్ద పోరాటం సాగుతుంది. తలలూపే గంగిరెద్దుల పదం అంటూ వ్యవస్థల విలవిలల్ని తన భాషలో విరుచుకు పడుతుంది. ఆమె కవిత్వం నెమ్మదిగా తిరుగుబాటు చెబుతుంది. అది కోపంతో కాక, అర్థంతో తన రచనలు కొత్త దారుల కోసం వెతుకు తున్న సత్యాన్వేషణగా ఉంటాయి. సంఘానికి ఒక అద్దంలా నిలబడి, అందులోని వాస్తవాలను ప్రతిబింబిస్తూ, స్త్రీల పట్ల సమాజం తీసుకుంటున్న వైఖరిని ప్రశ్నిస్తాయి. కవితా శైలిలో వారికి గౌరవం ఉంటుంది, కానీ దాసోహం ఉండదు. నిష్పక్షపాత దృక్పథంతో భావాలను మలిచే ప్రయత్నం కవిత గారి కవిత్వాన్ని ప్రత్యేకంగా నిలిపేస్తుంది.ఒంటరితనం మనిషిది కాదు, జ్ఞాపకాల కత్తులది అన్న ఒకే ఒక్క వాక్యం, ఎన్నో ఖాళీలను నింపుతుంది. ఇది కేవలం ఒక ఆలోచన కాదు, మన జీవితంలో ఏదో మిగిలి పోయిన కోణాన్ని పిలుస్తుంది. ఆఒంటరితనం మనలో చాలా మందిలో ఉన్నా, అది మాటల్లోకి రావడం లేదు. ఆమె మాటల్లో అది వచ్చినప్పుడు, మనకు మనమే అర్థమవుతాము.ఈసంపుటిలోని కవిత్వం, నిస్సహాయతలో నిరాకరణ కాదు. అది ప్రతిస్పందన. జాలి కూడా పట్టని వారికి, ప్రశ్నించ గలమనే ధైర్యం ఆమె కలంలో ఉంది. అది వంటలు చేసే మహిళ ఒంటరి రాత్రుల్లో భయపడే తల్లికి, తానెవరో మరిచిపోయిన భార్యకు ఇవ్వాల్సిన గౌరవం గురించి వినిపించే నినాదం. ఒక ప్రవాసికురాలిగా దేశంకాని దేశంలో ఉండి, స్వదేశాన్ని కలగా అనుభవించిన బాధను ఆమె కవితల్లో పలకరించి నప్పుడు మనకూ మనఊరు, మన భాష గుర్తొస్తుంది. దేశం కాని దేశంలో స్వదేశంపై ఒలకబోసుకున్న ప్రేమలు అన్న పదజాలం కవిత్వానికి పుట్టిన గంగాజలంలా ఉంటుంది. అది తడవదు అది ప్రవహిస్తుంది. ఇక సమాజం గురించి ఆమె మాటల్లో వచ్చే ప్రతిబింబం ఒక బలమైన అద్దంలా ఉంటుంది. ఆకాశాన్ని తలపాపిటలా తీసుకొని దాచిన వెలుగుల్ని చూపించాలంటే, శబ్దం చేయాల్సిన అవసరం ఉండదు. ఒక్క పంక్తి చాలు. నాగరికత తెరచాటు నుండి తొంగి చూస్తున్న రూపంలోని దట్టమైన అడవుల్ని, అందులో రేగిన అలజడుల్ని ఏ కెమెరా కన్ను బంధించగలదు..?ఈ కథనంలో ఉన్న ప్రతి పదం, పుటల మీద చెక్కిన భావాలు కాదు. అవి మన జీవితం పుటలలో నిద్రిస్తున్న శబ్దాలు. వాటిని చదివిన ప్రతి మనిషి తన తల్లిని, తన భార్యను, తనలోని ఆడవాన్ని గుర్తు చేసుకోవాల్సిందే. కవిత్వం అంటే కేవలం తీయటి మాటలు, భిన్నమైన రూపాలు కాదు, అది ఒక భావ పునాది. ఈసంపుటి ఆ పునాదిని మనలో నిర్మించగలిగింది. ఈపుస్తక పరిమాణం చిన్నదైనా దాని పరిణామం మాత్రం మనలోపల దాగిన ఎన్నో మౌన గీత్రాల్ని పలకించ గలిగిన గొంతుకగా నిలుస్తుంది. ఓమహోళామణీ నీసేవలకు జోహార్.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com